జులై- 2019 రూ.15/-

THE LARGEST CIRCULATED TELUGU EDUCATIONAL MONTHLY


# ఐక్య ఉపాధ్యాయ


ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక





## ఊరు బడి - కావాలి ఉమ్మడి బడి! అండగా నిలవాలి "అమ్మఒడి"


ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న యుటియఫ్ నాయకత్వం


విద్యాశాఖామంత్రికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న యుటియఫ్ రాష్ట్ర నాయకత్వం



విద్యాశాఖామంత్రికి అభినందనలు తెలియజేస్తున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీలు


ఉపాధ్యాయుల బదిలీలపై విద్యాశాఖామంత్రికి ప్రాతినిధ్యం


ప్రిన్సిపల్ సెక్రటరీకి ప్రాతినిధ్యం చేస్తున్న ప్యాప్టో నాయకత్వం


విద్యాశాఖ కమీషనర్‌కి ప్రాతినిధ్యం చేస్తున్న యుటియఫ్ రాష్ట్ర నాయకత్వం

## ఎస్‌టిఎఫ్ఐ నేషనల్ సెమినార్



జాతీయ ఉపాధ్యక్షులు షేక్ సాబ్జీ



జాతీయ కార్యదర్శి పి.బాబురెడ్డి



కేరళ విద్యాశాఖామంత్రి ప్రొ॥ కె.సి.రవీంద్రనాథ్


కేరళ పాఠశాల సందర్శనలో విద్యార్థులతో యుటియఫ్ రాష్ట్ర నాయకత్వం

# ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

జులై - 2019

సంపుటి-45 సంచిక : 07



## సంపాదక వర్గం

టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు

ప్రధాన సంపాదకులు

పి.బాబురెడ్డి సంపాదకవర్గ సభ్యులు

షేక్ సాబ్జీ సంపాదకవర్గ సభ్యులు

కె.సంజీవరెడ్డి సంపాదకవర్గ సభ్యులు

యం.వెంకటేశ్వరరెడ్డి సంపాదకవర్గ సభ్యులు


ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం-అంతర్జాతీయం | - 04 |
| నూతన జాతీయ విద్యా విధానం.... | - 05 |
| కేరళ విద్యా విధానం | - 09 |
| ప్రతీకారమా - న్యాయమా? | - 12 |
| నియమ నిబంధనలు | - 13 |
| ప్రజల గురువు | - 14 |
| ముఖ్యమైన ప్రాతినిధ్యాలు | - 15 |
| సదస్సులు - సమావేశాలు | - 18 |
| ప్రశ్నోత్తరాలు | - 19 |
| సమస్యలపై ప్రాతినిధ్యాలు | - 29 |
| మధ్యంతర కౌన్సిల్ సమావేశాలు | - 32 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 34 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా | : | ₹ 1250-00 |
| 5 సం॥ చందా | : | ₹ 650-00 |
| సం॥ చందా | : | ₹ 150-00 |
| విడిప్రతి | : | ₹ 15-00 |

Union Bank online
A/c No.346402010025027
IFSC Code : UBIN0534641



ఐక్య ఉపాధ్యాయ

యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి

గవర్నర్‌పేట, విజయవాడ-520002

Ph.No. : 9494112533

: 0866-2973763

Website : www.aputf.org.

E-mail : ikyopadhyaya1975@gmail.com


# అమ్మఒడి ఎవరికి?

రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం పాఠశాలలకు పిల్లలను పంపే ప్రతి తల్లికి 15వేల రూపాయలు ఇస్తామని 'అమ్మఒడి' పథకాన్ని ప్రకటించింది. దీనికి తెల్లరేషన్‌కార్డును అర్హతగా నిర్ణయించారు.

ఈ పథకం ప్రకటించడంతో రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున చర్చ మొదలైంది. ఏ పాఠశాలలో చదివినా ఈ పథకం వర్తిస్తుందని ప్రకటించడంతో ప్రభుత్వ పాఠశాలల మనుగడపై ఆందోళన ప్రారంభమైంది.

మేము పాఠశాలలకు ఇవ్వడం లేదు తల్లులకు మాత్రమే ఇస్తున్నామని ప్రభుత్వం విచిత్ర వాదన చేస్తోంది. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లలు ఆర్థికంగా వెనుకబడిన వారు ఏ మాత్రం ఆర్థికంగా వెసులుబాటు వున్నా ప్రైవేట్ పాఠశాలల వైపే మొగ్గు చూపిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులలేమి, ఆకర్షణగా లేకపోవడం, పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు లేకపోవడం తదితర అంశాలు ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రులు విముఖత ప్రదర్శించడానికి కారణ మవుతున్నాయి.

రెండు సంవత్సరాలలో ప్రభుత్వ పాఠశాలలను ఆకర్షణీయంగా తయారు చేస్తామని చెబుతున్న ప్రభుత్వం అదే పని ఇప్పుడే మొదలు పెట్టి సరియైన సౌకర్యాలు కల్పించి ప్రభుత్వ పాఠశాలలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి. ఆ కోణంలో నుండి ఆలోచించ కుండా డబ్బులు యిచ్చేస్తాం మీ పిల్లలను మీ ఇష్టం వచ్చిన చోట చదివించండి అంటే ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రభుత్వ వైఖరి ప్రశ్నార్థకమవుతుంది.

అభివృద్ధి చెందిన దేశాలలో సైతం సింహభాగం విద్య ప్రభుత్వరంగంలోనే వుంది. మన దేశంలో ముఖ్యంగా మన రాష్ట్రంలోనే విద్యారంగం కార్పొరేట్ చేతుల్లో నలిగిపోతోంది.

'అమ్మఒడి' పథకాన్ని కార్పొరేట్ సంస్థలు పూర్తిగా వ్యాపారమయం చేసే ప్రయత్నాలు అప్పుడే మొదలయ్యాయి. ఫీజురీయింబర్స్‌మెంట్‌తో పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన కళాశాలలో పరిస్థితి మన కళ్ళముందే వుంది. మరలా అదే పరిస్థితి ఈ పథకంతో వస్తుందనేది ఆందోళన.

పాఠశాలల నుండి ఇంటర్ మీడియెట్ వరకు ఈ పథకం వర్తిస్తుందని ప్రభుత్వం ప్రకటించింది. ఇంటర్ విద్య కార్పొరేటీకరణ అయిన ప్రస్తుత తరుణంలో ఈ పథకం ఎవరిని ఉద్ధరిస్తుంది. తెలుపు రేషన్ కార్డులపై అనేక విమర్శలు వుండనే ఉన్నాయి.

ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించాలి. ప్రభుత్వ పాఠశాలలకే 'అమ్మఒడి'ని పరిమితం చేయాలి. బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు చదువు దూరం కాకుండా కాపాడాలి.

వ్యాపార దృక్పథంతో నడుపుతున్న కార్పొరేట్ కళాశాలలు, పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆలోచించకపోవడం ఆశ్చర్యం. అపార్ట్‌మెంట్లలో ఇరుకు గదులలో, నిబంధనలకు విరుద్ధంగా, ఇష్టానుసారంగా నడుపుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి. ర్యాంకుల, మార్కుల ఒత్తిడితో రాలిపోతున్న పసిమొగ్గల భవితవ్యంపై దృష్టి పెట్టాలి. ఇటువంటి చర్యలేవి తీసుకోకుండా, వాటికి వత్తాసుపలికే విధంగా 'అమ్మఒడి'లాంటి పథకాలను వాటికి కూడా వర్తింపజేస్తే ప్రభుత్వం ఎవరి పక్షాన ఉన్నట్లు?

ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించి, ఉపాధ్యాయ ఖాళీలన్నీ భర్తీచేసి, ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేసి ప్రభుత్వ విద్యారంగంపట్ల నమ్మకం కలిగించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.

ఉపాధ్యాయులు కూడా ఆలోచించాలి. పని విధానం మార్చుకోవాలి. ప్రభుత్వ పాఠశాలల పట్ల సమాజంలో విశ్వాసం కలిగించాలి. 'మా పాఠశాలలో సీట్లు లేవు' అనే బోర్డులు పెట్టే స్థాయికి అన్ని పాఠశాలలు చేరే విధంగా కృషి చేయాలి. ప్రభుత్వం ఎలాంటి వైఖరి అవలంబించినా, ఈ పాఠశాలలు మనవి. వాటిని కాపాడుకోవటంలో మనవంతు పాత్ర విస్మరించరాదు. సమాజానికి మన పాఠశాలలపై విశ్వాసం పెరిగిన నాడు 'అమ్మఒడి' లాంటి పథకాలు ప్రభుత్వ విద్యారంగానికి పరిమితం చేయాలని సమాజమే డిమాండ్ చేస్తుంది.

# జాతీయం అంతర్జాతీయం

**అన్ని ప్రైవేట్ స్కూళ్ళు 25% అమలు పరచాల్సిందే!**

**– మానవ వనరులశాఖ మంత్రి**

అన్ని ప్రైవేట్ స్కూళ్లలో ప్రతి తరగతిలో 25 % బడుగు బలహీన వర్గాల పిల్లల్ని చేర్చుకోవాల్సిందే అని మానవ వనరుల శాఖ మంత్రి రమేష్ పోఖ్రియల్ లోక్ సభలో చెప్పారు. విద్యాహక్కు చట్టంలో సెక్షన్ 12 అన్ని ప్రైవేట్ ఎయిడెడ్, ప్రైవేట్ అన్-ఎయిడెడ్, ప్రత్యేక తరగతి స్కూళ్లు ప్రతి తరగతిలో 25% బడుగు బలహీన వర్గాల పిల్లలకు ఇవ్వాలని చెబుతుందని తెలిపారు. ఇదే చట్టం 12(2) ప్రకారం ప్రైవేటు పాఠశాలలు ఫీజు రీయింబర్స్మెంట్ పొందే అవకాశం కూడా ఉంటుందని చెప్పారు.

ఇదిలా ఉండగా ఈ తతంగం ఇప్పటికే అమలవుతున్న కర్ణాటక రాష్ట్రంలో గత సంవత్సరం 25% పిల్లలను చేర్చుకున్న పాఠశాలల్లో సగం మాత్రమే (10 467) ప్రభుత్వం ఇచ్చే రీయింబర్స్మెంట్ అందుకున్నాయి. ప్రీప్రైమరీ విద్యార్థికి 5924 రూపాయలు, ప్రైమరీ విద్యార్థికి 11848 రూపాయలు ఫీజు రీయింబర్స్మెంట్ ప్రభుత్వం నిర్ధారించింది. రాబోయే విద్యా సంవత్సరానికి ప్రీ ప్రైమరీ విద్యార్థికి 8000, ప్రైమరీ విద్యార్థికి 16000 గా ప్రకటించింది. 2016-17 లో రీయింబర్స్మెంట్ తాలూకు ప్రభుత్వ చెల్లింపులు 241 కోట్లు ప్రైవేట్ పాఠశాలలకి చెల్లించింది. ఉత్తరప్రదేశ్లో 25 శాతం ప్రైవేట్ స్కూల్లో చదివే పిల్లలకు నెలకి 450 రూపాయలు గా ప్రకటించి అమలు పరుస్తున్నది. ఇది ఇప్పటికే 25% అమలవుతున్న రాష్ట్రాల్లో నడుస్తున్న వ్యవహారం. ఆ రాష్ట్రాల్లో మేధావులు "ఇలా ప్రైవేట్ స్కూళ్లకు చెల్లించే బదులు ఆ డబ్బుతో ప్రభుత్వ స్కూల్లో భౌతిక వసతులు అభివృద్ధి చేసి, సరిపడా టీచర్లను నియమించ వచ్చు కదా" అని చెబుతున్నా చెవికెక్కించుకోవడం లేదు. మన ప్రభుత్వం 25%అమలుపరుస్తాం అని ప్రకటించిన నేపథ్యంలో మనకు రేపో ఎల్లుండో ఇలాంటి స్థితి, గతి రానుంది.

**భూటాన్ పాఠాలు**

భూటాన్ ప్రభుత్వం ఇటీవల వేతన సవరణలో విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేసింది. లియోన్ చన్ లోటే సెరింగ్ (స్వతహాగా ఆయన డాక్టర్) నాయకత్వం లో తీసుకున్న ఈ సంచలన నిర్ణయంతో టీచర్ల, డాక్టర్ల జీతాలు సివిల్ సర్వీసు ఉద్యోగుల కంటే ఎక్కువ కానున్నాయి. 10ఏళ్ళ కంటే తక్కువ సర్వీసు ఉన్న టీచర్లకు 35% వృత్తి భత్యం, 10-20 సర్వీసు వారికి 45 శాతం, 20ఏళ్ల పైబడిన వారికి 55 శాతం ఇస్తారు. 13 వేల మంది టీచర్లు డాక్టర్లు ఈ సౌకర్యం అందుకోనున్నారు. ప్రపంచంలో పదేళ్ల అనుభవం ఉన్న టీచరు, డాక్టరుకు 29935NU(వారి కరెన్సీ) వస్తే, సివిల్ సర్వీస్ అధికారికి కేవలం 28315NU వస్తుంది. డైరెక్టర్ హోదాలో ఉన్న ఐఏఎస్ కు 44120NU వస్తే P2 గ్రేడ్ టీచర్ లేదా డాక్టర్ జీతం 46 835NUగా ఉంటుంది. ప్రపంచంలో మరే దేశం టీచర్లకు, డాక్టర్లకు ఇటువంటి స్థానం ఇవ్వలేదు.



**సిహెచ్.శ్రీహరి**
రాష్ట్ర కార్యదర్శి

భూటాన్ లో పాలసీ మేకింగ్ సంస్థ మనకు లాగా ప్రభుత్వ రంగాన్ని కబళించే, పెట్టుబడిదారులకి కొమ్ము కాచే నీతి అయోగ్ కాదు. Gross national happi - ness commission అనేది భూటాన్ పాలసీ మేకింగ్ సంస్థ. ఇప్పటికే GDPలో 7.5 శాతం విద్యకు వెచ్చిస్తోంది. (మన దేశం విద్యకు కేటాయించేది 3% మాత్రమే) భూటాన్ను ఆదర్శంగా తీసుకొని ఢిల్లీ ప్రభుత్వం తన రాష్ట్ర బడ్జెట్లో 26 శాతం కేటాయించి ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక వసతులు అద్భుతంగా పెంచింది. భూటాన్ అమలుచేస్తున్న "ఆనంద వేదిక" ప్రోగ్రాము కూడా అమలు చేసింది. మనరాష్ట్రం మాత్రం బడ్జెట్ కేటాయింపు పెంచకపోగా "అమ్మఒడి"తో స్కూళ్ళను ఒక పక్కన వదిలించుకోవాలని చూస్తూ ఆనంద వేదిక మాత్రం అమలుపరచాలి అనుకుంటోంది. భౌతిక పరిస్థితులు చక్కదిద్దకుండా ఇలా చేయడాన్ని వేమన ఏమంటారంటే "పచ్చి కుండ నీళ్లు పోసినా నిల్చునా విశ్వదాభిరామ వినురవేమ"

**రిటైర్మెంట్ వయస్సు పెంపు?**

ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సు పెంచే అవకాశం నట్లు 2018-19 ఆర్థిక సర్వే తెలిపింది. 60 ఏళ్ల పైబడిన వారి సంఖ్య నానాటికీ పెరుగుతుండడంతో అమెరికా, జర్మనీ, ఫ్రాన్స్ల లాగా రిటైర్మెంట్ వయస్సు పెంచాలని ఆర్థిక సర్వే సూచించింది. 60 %జూశ్రీబం% వారు వర్క్ ఫోర్సులో లేకుండా ఉండడం ఒకటైతే పెన్షన్ భారం తగ్గించుకోవడం మరొకటిగా రిటైర్మెంట్ వయస్సు పెంపుకు కారణాలుగా ప్రభుత్వాలు చూస్తున్నాయి.

పుట్టే వారి సంఖ్య పెరగడం, ఎక్కువ కాలం బ్రతికే ముసలి వాళ్ళ సంఖ్య పెరగడం భారతదేశంలో ఇటీవల కనిపిస్తున్న పరిణామం. 2001లో గర్భధారణ రేటు 3% గా ఉండగా, 2021 నాటికి 1.7%కి తగ్గుతోంది. 0-19 వయసు వారి సంఖ్య 2011లో 41% ఉండగా, 2041 నాటికి 25% పెరగనుంది. మరొక పరిణామం ఏమిటంటే 60ప్లస్ వారి సంఖ్య2001లో సుమారుగా 7% ఉండగా, 2021నాటికి 8.6%, 2041 నాటికి 16%గా పెరగనుంది.

ఈ నేపథ్యంలో గతంలో కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో ఉన్న 60 నుంచి 62 ఏళ్ల కు రిటైర్మెంట్ వయస్సు పెంచే యోచన ఆర్థిక సర్వే సూచన మేరకు త్వరలో ఆచరణయోగ్యం కావచ్చు.

**ప్రభుత్వ రవాణా ఎక్కువ వినియోగించేది మహిళలే!**

దేశంలో ప్రభుత్వ రవాణాని వినియోగిస్తున్న వారు ఎక్కువ శాతం మహిళలే. ముంబైలో 51%, చెన్నై లో 39%, కోల్కతాలో 38%, హైదరాబాదులో 29% మహిళలు పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ ద్వారా పని ప్రదేశాలకు వెళుతున్నారు. ఢిల్లీలో 37% మహిళలు బస్, మెట్రో రైలు వంటి ప్రభుత్వ రవాణా సాధనాల ద్వారా పని ప్రదేశాలకి పోతున్నారు. అదే మగవారైతే 28 % మాత్రమే.

విద్యారంగంలో పెద్ద మార్పుకు శ్రీకారం చుట్టిన ఢిల్లీ ప్రభుత్వం, పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ విషయంలో కూడా మహిళలకు ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించాలని యోచిస్తోంది. సామాన్య, మధ్య తరగతి మహిళల వైపు నుండి ఆలోచిస్తున్న ఆప్ ప్రభుత్వానికి అభినందనలు తెలపాలి.

# నూతన విద్యావిధానం-2019
## పాఠశాల విద్య - చర్చనీయాంశాలు

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నూతన విద్యావిధానం ముసాయిదాలో పాఠశాల విద్యకు సంబంధించి పలు అంశాలు పేర్కొనడం జరిగింది. వాటిపై చర్చించి సూచనలను జులై 31లోగా పంపించాలని పేర్కొన్నారు. ఆ ముసాయిదాలోని చర్చనీయాంశాలను పరిశీలిద్దాం.

**1. శిశుసంరక్షణ విద్య (ECCE):**

(a) 3–8 సంవత్సరాల వయస్సు పిల్లలకు చివరి రెండేళ్ళు ఒకటి, రెండు గ్రేడ్లు (తరగతులు) వుండేలా ఫౌండేషన్ విద్య. ECCEగా దీనికి నామధేయం. శిశువిద్య లేనందువల్లనే చదువులో పిల్లలు వెనకబడటం, అసమానతలు వస్తున్నాయి. ఇందులో తల్లికి, బిడ్డకు ఆరోగ్యం, పౌష్టికాహారం కూడా వుంటాయి. ఈ వయస్సులోనే 85 శాతం మెదడు అభివృద్ధి చెందుతుందిగాన ఇది కీలక వయస్సు.

(b) ఇది ఆటలు, సంగీతం, చిన్న సమస్యల పరిష్కరం, భాషా పరిచయాలతో వీలున్నంత సరళంగా, సులభంగా మార్చు కొనదగిందిగా వుంటుంది.



**వి.బాలసుబ్రహ్మణ్యం**
పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్

(c) ఇది విద్యాశాఖ పరిధి కిందకి వస్తుంది. మహిళా శిశుసంక్షేమశాఖ, ఆరోగ్యశాఖలు సహకారి పాత్ర పోషిస్తాయి.

(d) ఇది ఒకదశ. అంతే తప్ప వెంటనే 3–8 సం॥ల వయస్సు పిల్లల స్కూళ్ళు ఏర్పడవు, ప్రస్తుత అంగన్‌వాడీలు, పూర్వప్రాథమిక పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలు ఈ దశ విద్యను అందిస్తాయి. వీటిని దగ్గరకు తేవచ్చు. కలిపివేయవచ్చు ఇవి వేరుగానూ వుండొచ్చు.

(e) అంగన్‌వాడీలకు 6 నెలలు శిక్షణ ఇచ్చి దీనికి టీచర్లుగా మార్చుకోవచ్చు. National Tutors' Programeలో వారికి శిక్షణ ఇప్పించాలి, స్థానిక సేవా సంస్థల్ని కార్యకర్తల్ని ఉప యోగించుకోవాలి.

(f) భాష, గణితం ఈ దశలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. 1వ తరగతి 6 ఏళ్ళు నిండాకనే మొదలవుతుంది.

**చర్చకోసం:**

1. 3–8 వయస్సు పిల్లలకు ప్రత్యేకంగా స్కూళ్ళు వుండాలని చెప్పలేదు.
2. మూడవ ఏటనే పాఠాలు చెప్పి శిశు వికాసాన్ని దెబ్బతీసే ప్రమాదం వుందా? ఈ వయస్సు నుంచే విద్యను నిర్బంధం చెయ్యడం అవసరమా? అసలు ఈ స్థాయిలో 'పాఠశాల' 'విద్య' అనేదే సరైనదేనా?
3. మూడేళ్ళ పిల్లల సంరక్షణ, పౌష్టికాహారం, తల్లుల ఆరోగ్యం కూడా విద్యాశాఖ నిర్వహించాలా?
4. అంగన్‌వాడీ కేంద్రాలను, ఉద్యోగులను ఏంచేస్తారు?
5. 6 నెలలు శిక్షణ సరిపోతుందా?
6. స్పష్టంగా దీనికి శిక్షణ అర్హతగల ఉపాధ్యాయులను నియమించి ఒక వ్యవస్థగా నడపకుండా సామాజిక కార్యకర్తలతో ఇంత సున్నితమైన నైపుణ్యంగల వృత్తి ఎలా సాధ్యం?

**2. మిగిలిన తరగతులు, టెర్మినల్ కోర్సు:**

(a) 3,4,5 తరగతులు ప్రాథమికానంతర విద్య, 6,7,8 తరగతులు మాధ్యమిక విద్య, 9,10,11,12 తరగతులు సెకండరీ విద్య.

(b) ఇవికూడా దశలే, ఈ దశలకు వేర్వేరుగా పాఠశాలలుంటాయని ఈ రిపోర్టు చెప్పలేదు.

(c) 9,10,11,12 తరగతులలో ఆప్షన్స్ వుంటాయి, 8వ తరగతి వరకు 'టెర్మినల్ కోర్సు'.

(d) ఇక హయ్యర్ సెకండరీ, జూనియర్ కళాశాలలు అనే వ్యవస్థలు వుండవు.

(e) విద్యహక్కు 12వ తరగతిదాకా.

**చర్చకోసం:**

1. అందరు పిల్లలు తప్పని సరిగా చదవాల్సిన టెర్మినల్ కోర్సు ప్రస్తుతం 10వ తరగతిగా వుంది. ఇక 8వ తరగతి ఈ స్థానాన్ని ఆక్రమిస్తుంది. ప్రస్తుత 10వ తరగతి విద్య అందరూ తప్పనిసరిగా చదవనవసరం లేదని దీనర్థం.
2. 10వ తరగతికే చదవడం రాయడం రాని వ్యవస్థలో 8వ తరగతిని టెర్మినల్ కోర్సు చెయ్యడం సరైనదేనా?
3. నిజానికి 10వ తరగతి పాఠాలు అందరూ చదవాల్సిన అవసరం ఏమిటి? ఈ రెండూ వేర్వేరు ప్రశ్నలు.
4. మనం 9–12 తరగతులు గల స్కూళ్ళు ప్రతిపాదించ గలమా?

**3. డ్రాపవుట్లు:**

(a) మన జి.ఇ.ఆర్ 1–5 తరగతుల్లో 95శాతం, 6–8 తరగతుల్లో 90.7శాతం, 9–10 తరగతుల్లో 79.3శాతం, 11–12 తరగతుల్లో 51.3శాతం వుంది. అంటే 8వ తరగతి తర్వాత వేగంగా బడిలో పిల్లలు తగ్గుతున్నారు. 6–18వ వయస్సు పిల్లల్లో 6.2కోట్ల మంది బడికి దూరంగా వున్నారు.

(b) చదువులో వెనకపడ్డం, సామాజిక ఆర్థిక పరిస్థితులు, అనారోగ్యం, వివాహాలు, భద్రతలేమి, బడివసతులు దీనికి కారణాలు.

(c) మంచి టీచర్లను డ్రాపవుట్ల పాఠశాలలకు పంపడం, 9-12 తరగతుల స్కూళ్ళు పెంచడం, చిన్న చిన్న స్కూళ్ళు తగ్గించి రవాణా కల్గించడం, హాస్టళ్ళు, కస్తూర్బా విద్యాలయాలు అదనంగా పెట్టడం, భద్రత కల్పించడం కొన్ని పరిష్కారాలు.

(d) ఎక్కువ డ్రాపవుట్లున్న ప్రాంతాలను ప్రత్యేక విద్యాజోన్లు (SEZ)గా ఏర్పరిచి కేంద్ర రాష్ట్రాలు సగంసగం వ్యయం భరించి ప్రత్యేక వ్యవస్థ విధానం అమలు చెయ్యడం మరో మార్గం.

(e) పెద్దపిల్లలకి వయోజన విద్య, చిన్న పిల్లలకి రెమిడియల్ విద్య అందించాలి.

(f) స్థానిక సహకారం, సేవాసంస్థల సాయం తీసుకోవాలి.

**చర్చకోసం:**

1. సామాజిక ఆర్థిక సమస్యలకు పరిష్కారం చూపలేదు.
2. మండలానికొక నైవాసిక కేంద్రంలాంటిది ప్రతిపాదించి వుండొచ్చు. అదనపు వ్యవస్థా, పాఠశాలలో ప్రత్యేక దృష్టీ రెండూ దీనికుండాలి గదా?
3. మంచి టీచర్లను తరలించడం, సేవాసంస్థల సాయంలాంటి చిట్కాలు సరిపోవు.
4. (SEZ) ప్రతిపాదన కొంచెం మెరుగు, ప్రోత్సహకాలు, ప్రత్యేక వసతులు పేర్కొన లేదు.

**4. పాఠ్యప్రణాళిక, బోధనా విధానం:**

(a) కంఠస్థం నుంచి తప్పించాలి, పాఠ్యగ్రంథాలు కూడా కోర్ అంశాలకే పరిమితం చెయ్యాలి.

(b) పరిక్షల్ని కోర్ అంశాలకు, మేధస్సును ప్రదర్శించడానికి, సమస్యా సాధనకు పరిమితం చెయ్యాలి.

(c) విమర్శనాత్మకత, భావోద్వేగాలు, సృజన, హేతుతత్వం, శ్రమగౌరవం, శాస్త్రీయ దృక్పథం గల సమగ్ర అభ్యసనం కీలకం.

(d) భాషానైపుణ్యాలకు ఎక్కువ ప్రాధాన్యత.

(e) సబ్జక్టులకు ఐచ్ఛికత వుంటుంది.

(f) 40 సెమిస్టర్లుగా విడగొట్టాలి.

(g) ఏ సబ్జక్టు పరీక్ష ఎప్పుడయినా సంవత్సరం మధ్యలో రాసే వెసులబాటు.

(h) సైన్సు-ఆర్ట్స్; సహపాఠ్య- పాఠ్యేతర, వొకేషనల్- నాన్ వొకేషనల్ విభజన వుండదు.

(i) అన్ని స్థాయిల్లో స్థానిక పరిసరాలు, స్థానిక భాషా తప్పనిసరి.

(j) ప్రతిఒక్కరూ ఒకకళ నేర్చుకోవాలి, ఒక పీరియడు వారానికొ జనరల్ నాలెడ్జ్ తరగతి వుండాలి,విజ్ఞాన శాస్త్రేతర పాఠ్యాంశాల్లోనే హేతుత్వాన్ని పరిచయం చెయ్యాలి. రుజువైన అంశాలే చెప్పాలి,సంగీతానికి కూడా హేతుత్వం వుంటుంది. అలాగే అన్ని సబ్జక్టులలోనూ సైన్సును చెప్పవచ్చు.

(k) డిజిటల్ తరగతులు, విద్య తప్పనిసరి.

(l) రాజ్యాంగ విలువలు, వ్యక్తిగత స్వేచ్ఛ, సామాజిక భావోద్వేగాలు, పర్యావరణం, పుస్తక పఠనం చదువులో భాగంగావాలి.

(m) పిల్లలు స్వయంగా ఎదగడం జ్ఞానం లక్ష్యం కావాలి.

(n) NCF చాలా బావుంది. అవసరాల్ని బట్టి 2020కి దీన్ని సవరించాలి.

(o) పాఠ్యగ్రంథాలలో NCERT కోర్ అంశాలు రూపొందిస్తే, SCERT స్థానికాంశాల్ని జోడిస్తుంది. ఏదైనా సరళంగా వుండాలి. బహుళ పాఠ్యగ్రంథాలు వాడవొచ్చు.

**చర్చకోసం:**

1. డిటెన్షన్ ప్రస్తావన లేదు. మరి విద్యహక్కును సవరించాలన్న ప్రతిపాదనవుంది గదా?
2. ఇదంతా NCF-2005లో వున్నదే, అమలుకు మాత్రం నోచుకోలేదు.
3. పరీక్షలు, ర్యాంకులు, కార్పొరేట్ విద్య ప్రధానంగా మారిన ప్రపంచంలో ఇవి ఆదర్శాలకు పరిమితం కాదా?
4. దీనికి తగ్గవసతులు, టీచర్లు ఇతర వ్యవస్థల ప్రస్తావన లేదు.
5. మొత్తం మీద గొప్ప మంచి ఆదర్శమే.
6. శాస్త్రవేత్త గాబట్టి కస్తూరిరంగన్ హేతుత్వం, శాస్త్రీయ దృక్పథంలాంటివి చెప్పారు. మంచిదే కానీ దీనికి ప్రాచీన విద్యకీ పొంతనలేదు.

**5. భాషలు:**

(a) మాతృ భాష కీలకం, తప్పనిసరి ఇదిసరిగారాకనే పిల్లలు వెనకబడుతున్నారు.

(b) 5లేదా 8వ తరగతి దాకా మాతృభాషా మాధ్యమం వుండాలి.

(c) ఫౌండేషన్ విద్యలోనే మూడుభాషలు పరిచయం చెయ్యవచ్చు, దీనికి ఫిల్ములు, ఆటలు, పాటలు లాంటివి ఉపయోగించవచ్చు. 4వ తరగతి నుంచి హిందీ రాయడం, 9నుంచి ఇంకో మంచి భాష నేర్పాలి.

(d) సైన్సు, గణితం పాఠ్యగ్రంథాలు మాతృ భాషలో ప్రామాణికంగా లేవు, ఇదొక కొరత,

(e) ఆంగ్లం కులీనతకు చిహ్నం, ఈ హోదాను దీనికి తగ్గించాలి. ఇపుడిది అంతర్జాతీయ భాషకూడా కాదు. కాకుంటే సైన్సు, పరిశోధన గ్రంథాలు ఇంగ్లీషులో వున్నాయి.

(f) మన సంస్కృతం చాలా గొప్పది,దాని సాహిత్యం, భాషా నిర్మాణం ఎంతో వున్నతమైనవి.

(g) భాష నేర్పడమంటే చదవడం, చర్చించడం, ప్రశ్నించడం, రాయడం, బాగా రావడం. 8వ తరగతికి బాగా మాట్లాడ గల్గాలి.

**చర్చకోసం:**

1. మాతృభాషా మాధ్యమం మంచి ప్రతిపాదన.
2. సంస్కృతాన్ని కీర్తించి, ప్రాచీన భాషల్నినేర్పి ఏమి ప్రయోజనం.
3. ఇన్నిభాషలు అవసరమా? హిందీ మూడవ భాషగా తప్పనిసరి అవసరమా? ప్రపంచమంతా పరిసర భాష, మరో విదేశీ భాష మాత్రమే మొదటి రెండు భాషలుగా వుండగా మనకు మాత్రం ఇన్ని భాషలెందుకు?

**6. ప్రాచీన జ్ఞానం-విద్య:**

(a) భారతీయ విద్యతోనే మన తాత్విక పురోగతి జరిగింది. మనది 'స్వయం విముక్తి' విద్య.

(b) మన విజ్ఞానం వైవిధ్యభరితం, చరకుడు, చాణక్యుడు, గాంధీ, అరవిందుడులాంటి వారు ఈ విద్య వల్లనే సాధ్యం.

(c) సేవ, అహింస, స్వచ్ఛత, సత్యం, నిష్కామం, సహనం, నిజాయితీ, శ్రమ మన విలువలు.

(d) భాషా సాహిత్యాల్లోనే గాదు గణితం, విజ్ఞాన శాస్త్రంలాంటివీ మనకు ఘనంగా వున్నాయ్.

(e) మన గిరిజన విజ్ఞానం కూడా చాలాగొప్పది.

**చర్చకోసం:**

1. ఒకవైపు నిష్కామం, మరోవైపు శాస్త్రీయ దృక్పథం అలానే ఒకవైపు భారతీయ వేదాంతం మరోవైపు హేతుత్వం ఒకదానికొకటి పొసగనివి.
2. 'స్వయం విముక్తి' అంటే మోక్షమా? అజ్ఞానం నుంచి పీడన నుంచి విముక్తా?
3. మన శాస్త్రాలకు ఒక పరిమితివుంది. ఒక చోట అవి ఆగిపోయాయి, వాటికి ప్రస్తుతమున్న విలువ ఏమిటి?
4. భారతీయ ధర్మం కులం ప్రాతిపదికన ఏర్పడ్డ సాయాజిక ధర్మం. దీన్నిస్తుతించి ఫలితం ఏమిటి?
5. మరి అశోకుడు, అక్బర్ పేర్లు లేవేమి? ఇది ఉద్దేశపూర్వకం గాదా?

**7. ఉపాధ్యాయులు:**

(a) వృత్తిపట్ల అపార ప్రేమ, నిబద్ధత, ఉన్నత అర్హతలు, శిక్షణ, సామర్థ్యంగల వారే టీచర్లు.

(b) పిల్లల నేపథ్యం తెలిసిన వాడే మంచి టీచరు.

(c) టీచర్లకి సామాజిక మద్దతు వుండాలి, బోధన వారికి భారం కారాదు. అనవసర పనులు పెట్టరాదు.

(d) స్వేచ్ఛా, సొంత ప్రయత్నం అవసరం మంచి జీతం, ప్రమోషన్లూ కూడా వుండాలి.

(e) నాలుగేళ్ళ బి.యిడి ఇక ఉపాద్యాయుడి అర్హత. ఇది విశ్వవిద్యాయాల్లోనూ, అటానమస్ కాలేజీల్లోనూ మాత్రమే వుంటుంది. శిక్షణా కళాశాలలు వేరుగా వుండవు, ఈ కోర్సుకు మెరిట్ స్కాలర్‌షిప్పు ఇవ్వాలి, 2030కి ఇది పూర్తిగా అమలు కావాలి.

(f) టెట్ తప్పనిసరి, ప్రైవేటు ఉపాధ్యాయులకూ ఇక తప్పనిసరి.

(g) స్థానికులను, స్థానిక భాష తెలిసిన వారిని, నమూనా బోధన చేశాక మాత్రమే నియమించాలి. గ్రామాల్లో పనిచేసే వారికి ప్రోత్సాహకాలుండాలి.

(h) విద్యావలెంటీర్లు వుండరాదు.

(i) నిరంతరం నేర్చెకొనేందుకు ఆన్‌లైన్ కోర్సులు వుండాలి.

(j) మెరిట్ ఆధారిత ప్రమోషన్లుండాలి, అలాగే మెరిట్ ప్రాతిపదికన ఒక నిచ్చెన వ్యవస్థ వుండాలి. దీనిప్రకారం (1) పర్మినెంటుకాని ఉపాధ్యాయుడు, (2) రెగ్యులరైజ్ అయిన టీచరు, (3) Proficient Teacher, (4) Expert Teacher, (5) Master Teacher అనే నిచ్చెన వుండాలి. దీనికి తగ్గ వేతన విధానం వుండాలి.

(k) 2022 నాటికి ప్రస్తుత ఉపాధ్యాయులు నాలుగేళ్ళ విద్యార్హత పొంది వుండాలి.

(l) టీచర్లకు పర్యవేక్షణా నిర్వహణాధికార్లుగా కూడా ప్రమోషన్లు వుండాలి.

(m) ప్రైవేటు ప్రభుత్వ టీచర్లకు కూడా ఇవే అర్హతలు.

**చర్చకోసం:**

1. టీచర్లను ఒకే క్యాడర్‌లో ఇన్ని గ్రేడ్లుగా విభజించడం సరైనదేనా?
2. విద్యారంగంలో ఉపాధ్యాయుడి పాత్ర ఎంత? అంతా అతని బాధ్యతేనా?
3. నాలుగేళ్ళ కోర్సు అదీ విశ్వవిద్యాలయాల్లో మాత్రమే వుండటం ఆచరణ సాధ్యమేనా?

**8. బడుగుల విద్య:** (Under Represented Group)

(a) వీరి ఏరియాలను ప్రత్యేక విద్యా జోన్లుగా ప్రకటించి, కేంద్రం-రాష్ట్రం చెరిసగం వ్యయంభరించి ప్రత్యేక ప్యాకేజి /విధానం చేపట్టాలి.

(b) ఇక్కడి టీచర్లకు ప్రత్యేక శిక్షణ వుండాలి, ఇలాంటి వారికి బోధించడంపై ఒక 'కోర్సు' వీరికుండాలి, 1:25 విద్యార్థి నిష్పత్తి వుండాలి.

(c) పిల్లలకు అనుకూల వాతావరణం బోధన, భద్రత, పిల్లల్ని ప్రోత్సహించే విధానం, వాచకాల్లో పిల్లల పట్ల సానుకూలత అవసరం.

(d) ఈ పిల్లల డేటా ప్రత్యేకంగా సేకరించాలి,వీరికి స్కాలర్ షిప్పులు ఇవ్వాలి, అల్పాహారం అందించాలి.

(e) మహిళాటీచర్లు, వారి నాయకత్వం అవసరం.

(f) స్వంతభాషలో చదువు, ప్రత్యేక బోధనా సామాగ్రివుండాలి.

(g) మైనారిటీల స్వీయ వ్యవస్థల్ని (మదర్సాలు) పరిపుష్టం చేసి సైన్సు గణితం, ఆంగ్లం, హిందీ జోడించాలి.

(h) అన్నిటికంటె ఎవ్వరూ పట్టించుకోనిది పట్టణ నిరుపేదల వర్గం.

(i) ఓపెన్ స్కూళ్ళు, ఇంటి విద్య, సామాజిక కార్యకర్తలు ఒక పరిష్కారం.

(j) హిజ్రాలు, మానసిక వికలాంగులు మరీ ప్రత్యేకంగా చూడాల్సినవాళ్ళు.

**చర్చకోసం:**

1. వీరికోసం స్పష్టమైన వ్యవస్థల్ని వదిలేసి ఓపెన్ స్కూళ్ళు, ఇంటి విద్య ముందుకు తేవడం న్యాయమా?
2. స్వచ్ఛంద, సామాజిక సంస్థలు ఏపాత్ర పోషించాలి? వ్యవస్థను వదిలేసి వీరితో ఇలాంటి సమస్య పరిష్కారం అయ్యేనా?
3. దీర్ఘకాలిక వ్యూహం, ప్రణాళిక, వ్యవస్థలపై చెప్పలేదు.

**9. పాఠశాల కాంప్లెక్సులు:**

(a) 5-10 మైళ్ళ ప్రాంతాన్ని, ఒక హైస్కూలు కేంద్రంగా గుర్తించాలి. ఇది అన్నిహంగులుగల 12వ తరగతి వరకు గల పాఠశాల దీనికి కేద్రంగా వుండాలి.

(b) చిన్న స్కూళ్ళ సమస్యలకు, వనరుల సద్వినియోగానికి ఇదే పరిష్కారం. వీటిని కన్సాలిడేట్ చెయ్యాలి. కానీ కొన్ని జాగ్రత్తలు పాటించాలి. వీటికి ఒంటరితనం వుండరాదు.

(c) పాలన సులభమవుతుంది, ప్రణాళిక దీని పరిధిలోనే రూపొందించాలి.
(d) కాంప్లెక్సు ప్రిన్సిపాల్ దీనికి నాయకుడు.
(e) అంగన్‌వాడీ కూడా దీనిపరిధిలోకి రావాలి దీనికి నేరుగా ఐ.టి.ఐ పాలిటెక్నిక్‌లతో అనుసంధానం.
(f) రిజర్వు టీచర్లను, సామాజిక కార్యకర్తలను, స్థానిక టీచర్లను ఉపయోగించు కోవాలి.
(g) 'స్కూలు కాంప్లెక్స్ మేనేజింగు కమిటీ' SCMC ప్రిన్సిపల్, టీచర్లు, దాతలతో ఏర్పడాలి, ఇది స్వతంత్ర వ్యవస్థ పర్యవేక్షణ, పాలన, ప్రణాళికలు అన్నీ దేనివే. దీనిపై జిల్లా వ్యవస్థ మాత్రమే వుంటుంది.
(h) 2023కి ఈ వ్యవస్థ రావాలి.

**చర్చకోసం:**

1. కొఠారీ నివేదిక మొదటి నుంచి చెపుతున్నదే.
2. రెవెన్యూ, పంచాయితీ పాలనల కోసం మండలం, పాఠశాలకు ప్రత్యేక వ్యవస్థ సాధ్యమా? MEO వ్యవస్థను తొలిగిస్తారా?
3. కాంప్లెక్సు చిన్నస్కూళ్ళ సమస్యను ఏ మేరకు పరిష్కరిస్తుంది.

**10. వివిధ వ్యవస్థలు:**

(a) ఈ నివేదిక కాంప్లెక్సు నుంచి, జాతీయస్థాయిదాకా అనేక కొత్త సంస్థల్ని, వ్యవస్థల్ని ప్రతిపాదించింది.
(b) కాంప్లెక్సు స్థాయిలో స్కూలు కాంప్లెక్సు మేనేజ్‌మెంట్ కమిటీ ఒక అర్ధ స్వతంత్ర వ్యవస్థ. పాలనా పర్యవేక్షణలు అన్నీ దీనికే. ఇది తల్లిదండ్రులు, దాతలు, సంస్థలు, ప్రిన్సిపాల్, టీచర్లతో ఏర్పడుతుంది. అలాగే జిల్లాలో జిల్లా ఎడ్యుకేషన్ కమిటీ (DEC) వుంటుంది, కలెక్టరు ఛైర్మెన్‌గా, డియివో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా వుంటారు. ఇందులోనూ తల్లి దండ్రులు, దాతలు తదితరులు 15-20 మంది వుంటారు. పాఠశాల స్థాయిలో ఎలాగూ SMC వుంటుంది. దీనికి టీచర్లపై పర్యవేక్షణాధికారాలుంటాయి.
(c) ఇక రాష్ట్రస్థాయిలో 4వ్యవస్థలుంటాయి, ఒక్కొక్కటి ఒక్కో బాధ్యత చూస్తాయి, 1) రాజ్య శిక్షా ఆయోగ్ (RSA) పాలసీల్ని నిర్ణయిస్తుంది, 2) పాఠశాల విద్యాశాఖ (కమీషనరేట్) నిర్వాహణ పాలనా బాధ్యతలు చూస్తుంది, 3) రాష్ట్ర పాఠశాల రెగ్యులేటరీ అథారిటీ(SRSA) నియంత్రణ తదితరాలు చూస్తుంది, 4) SCERT అకడిమిక్ వ్యవహారాలు చూచేది.
(d) జాతీయ స్థాయిలో ప్రధానమంత్రి అధ్యక్షతన కమిటీ వుంటుంది. దీంతోపాటు అక్రెడిషన్, పరీక్షలు ఉపాధ్యాయ వృత్యంతర విద్య తదితరాలకు చాలా వ్యవస్థలను పేర్కొంది.

**చర్చకోసం:**

1. ఎక్కువ వ్యవస్థలు, ఎక్కువ సమస్యలు తేవచ్చు.
2. ఇదంతా కేంద్రం చేతిలో అధికారాల్ని పెట్టేదిశగా వుంది.

**11. ప్రైవేటు విద్యాసంస్థలు:**

(a) వ్యాపార స్కూళ్ళు వద్దు, చదువు మార్కెట్ గూడ్సుకాదు, పబ్లిక్ అనేపేరు వాడరాదు.
(b) ప్రభుత్వ స్కూళ్ళు, ప్రైవేటు స్కూళ్ళు ఒకే విధానాలు పాటించాలి.
(c) లాభాపేక్షలేని సంస్థలు మాత్రమే ప్రైవేటు స్కూళ్ళు నిర్వహించాలి.
(d) ఇవి తమ సమాచారాన్ని మొత్తాన్ని ప్రజలకి అందుబాటులో వుంచాలి. వీటికి అటానమి కూడా వుండాలి.
(e) ఫీజులపై నియంత్రణ వుండాలి.
(f) ప్రభుత్వస్కూళ్ళ నమూనాని ప్రైవేటు స్కూళ్ళు పాటించాలి.

**చర్చకోసం:**

1. కామన్ స్కూలు ప్రతిపాదన లేదు.
2. ఇప్పుడున్న ప్రైవేటు వ్యవస్థను ఏంచేస్తారో చెప్పలేదు, వీటి ముందు ఈ నివేదికలు, నీతులు ఏపాటివి?
3. అసలు సమస్య విద్య వ్యాపారమే, దీన్ని సీరియస్‌గా చర్చించలేదు. అంతా ఉదారపు పైపై వ్యవహారం, వాస్తవాన్ని మరచిన విన్యాసం.
4. మేధావులు, దాతలు, సేవాసంస్థలు ఎన్ని స్కూళ్ళు పెట్టి ప్రస్తుత కార్పొరేట్లకు పోటీగా నిలపగలరు.
5. మతసంస్థలు ఈ ముసుగులో విద్యను కబళిస్తాయా?

**12. కొన్ని ప్రధానాంశాలు:**

**విద్యారంగంలోని ప్రధాన సమస్యలు ఇవి:**

- ఇప్పటికీ అందరికీ విద్యలేదు.
- మన విద్య చాలా నాసిరకమైంది.
- విద్యవ్యాపార పరమైంది.
- తీవ్రమైన అసమానతలు.
- ప్రభుత్వ విద్య నానాటికి కుదేలవుతోంది.
- కాషాయీ కరణ కేంద్రీకరణ కొత్తగా తీసుకొస్తున్నాయి.
- బడ్జెట్ కెటాయింపులు లేకపోవడం.
- వీటికి ఈ నివేదిక చెప్పిన పరిష్కారం నామ మాత్రం.
- ఎక్కువ నీతి సూత్రాలు వల్లించడం.
- పెద్దపెద్ద అకడమిక్ చర్చలు చెయ్యడం.
- మాటిమాటికీ స్వచ్ఛంద సంస్థల్ని ముందుకు తేవడం.
- ప్రాచీన విద్యను, విజ్ఞానాన్ని కీర్తించడం.
- సుదీర్ఘ గ్రంథంగా మారి సూటిదనాన్ని కోల్పోవడం.
- ప్రాంతీయ భాషల్లో లభించక పోవడం.
- చర్చకు గడువు చాలా తక్కువగావడం.

కిందిస్థాయికి చర్చను తీసుకెళ్ళ లేక పోవడం, దీని బలహీనతలు

**13. సానుకూలాంశాలు:**

- మాతృభాషలో విద్య, పూర్వ ప్రాథమిక విద్య శాస్త్రీయ దృక్పథం, సమగ్ర అభ్యసనం, ప్రత్యేక విద్యాజోన్లు, స్కూలు కాంప్లెక్సులు లాంటివి సానుకూలాంశాలు.

పై అంశాలపై ఉపాధ్యాయులు చర్చించి సూచనలను యుటియఫ్ రాష్ట్ర కమిటీకి లేదా నేరుగా కేంద్ర మానవ వనరులకు పంపించాలని కోరుతున్నాము.





# ఆదర్శవంతమైన కేరళ విద్యా విధానం

సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చునని నిరూపించిన కేరళ ప్రభుత్వం. దేశంలోనే అక్షరాస్యతలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం కేరళ. సరళీకరణ ఆర్థిక విధానాల ప్రభావం అన్ని రంగాలపై పడినట్లుగానే కేరళ విద్యారంగాన్ని ప్రభావితం చేసింది. కేరళలో కూడా గత ప్రభుత్వాలు కొంతకాలంగా కార్పొరేట్ విధానాలు అమలు చేశాయి. 2016లో అధికారంలోకి వచ్చిన సిపిఎం నాయకత్వంలోని వామపక్ష ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగం బలోపేతం చేయాలని సమరశీల మార్పులకు శ్రీకారం చుట్టింది. కేరళ విద్యారంగంలో జరుగుతున్న మార్పులు, ఫలితాలు అధ్యయనం చేసేందుకు ఎస్‌టిఎఫ్ఐ ఆధ్వర్యంలో జూన్ 16వ తేదీన జాతీయ విద్యా సెమినార్, 17వ తేదీన పాఠశాలల సందర్శన జరిగింది. కెఎస్‌టిఏ (కేరళ స్టేట్ టీచర్స్ అసోసియేషన్) ఈ సెమినార్ నిర్వహణకు ఆతిథ్యం ఇచ్చింది. దేశవ్యాప్తంగా 56మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ నుండి పి.బాబురెడ్డి, షేక్‌సాబ్జీ, నక్కా వెంకటేశ్వర్లు, బి.లక్ష్మీ రాజా నలుగురు పాల్గొన్నారు.

**జాతీయ సెమినార్ :**

జూన్ 16వ తేదీ ఉదయం 10 గంటలకు ఎస్‌టిఎఫ్ఐ ఉపాధ్యక్షులు కామ్రేడ్ కె.రాజేందర్ అధ్యక్షతన జాతీయ సెమినార్ కెఎస్‌టిఏ రాష్ట్ర కార్యాలయంలో ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా పాల్గొన్న కేరళ విద్యాశాఖామంత్రి ప్రొ॥ కె.సి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం విద్యారంగంలో తెస్తున్న మార్పులను – ఫలితాలను గురించి వివరించారు.

దేశంలోని అన్ని ప్రాంతాల్లోలాగే కేరళ సమాజంలో కూడా సంస్కరణలు, సరళీకృత ఆర్థిక విధానాలు, ప్రభావం చూపుతున్నాయని, ఆ విధానాలకు వ్యతిరేకంగా మా ప్రభుత్వం ప్రజల్ని చైతన్యవంతుల్ని చేస్తోందన్నారు. గత



మూడు సంవత్సరాలుగా కేరళ ప్రభుత్వం లౌకికతత్వం, ప్రజాస్వామ్యం, సమానత్వ భావనను ప్రజల్లో వ్యాప్తి చేయడానికి కృషి చేస్తోందని కార్పొరేట్‌లు, మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా పోరాడుతున్నామని అన్నారు. నూతన తరం లౌకిక భావనలు కలిగి ఉండేలా తయారు చేయాలన్నారు.

కేరళ ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయ, మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని చెబుతూ విద్యారంగంలో డా॥ కొఠారి కమీషన్ చెప్పిన "కామన్ స్కూల్ విధానం" అమలుకు కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్ర జిడిపిలో 6%, బడ్జెట్‌లో 19% నిధులు విద్యారంగంలో ఖర్చు చేస్తునట్లు తెలిపారు.

పాఠశాలల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం వలన మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. కేరళ ఉపాధ్యాయులు పని సంస్కృతితో బోధన జరుపుతున్నారని, మా అందరి కృషి వల్ల గత మూడేళ్ళలో 5 లక్షలమంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలనుండి ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని అన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి చేయడం కోసం చేసిన కృషిని వివరించారు.

కేరళ విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం కేటాయింపులు...

- ప్రతి శాసనసభ నియోజకవర్గం పరిధిలో ఒక హయ్యర్ సెంకడరీ స్కూలుకు 5 కోట్ల వంతున
- 1000పైన విద్యార్థులు గల పాఠశాలలు ఒక్కొక్క పాఠశాలకు 3 కోట్లు వంతున
- 500–1000మంది విద్యార్థులు గల పాఠశాలలు ఒక్కొక్క పాఠశాల 1 కోటి వంతున
- పాఠశాలల మౌలిక వసతులకు ప్రత్యేకంగా ప్రభుత్వ బడ్జెట్‌లో కేటాయింపులు
- ఎయిడెడ్ పాఠశాలలకు కోటి రూపాయల వరకు మేనేజిమెంట్ ఎంత కేటాయిస్తే అంతే మొత్తం

ప్రభుత్వ గ్రాంటు మంజూరు చేస్తోంది.



- పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు మార్చి / ఏప్రిల్ నెలల్లోనే పంపిణీ చేయడం
- పాఠశాల ఆవరణలో 'గ్రీనరీ' ప్రాజెక్టు పర్యావరణం కోసం మొక్కలు పెంపకంలో విద్యార్థులను భాగస్వామ్యం చేయడం
  దీనికయ్యే ఫండ్స్ కూడ ఎంహెచ్ఆర్డి నుండి కేటాయిస్తారు.
- ప్రతి పాఠశాలలో ప్రతి తరగతికి లైబ్రరీ నిర్వహించడం తప్పనిసరి, లైబ్రరీలకు తల్లిదండ్రులనుండే ఎక్కువ పుస్తకాలు డొనేషన్‌గా ఇస్తున్నారు.
- 4752 స్కూల్సులో 45000 క్లాసు రూమ్‌లు డిజిటలైజేషన్ చేయడం జరిగింది.
  ఇక్కడ డిజిటల్ క్లాసు మన డిసిఆర్‌లా కాదు. ఆన్‌లైన్ ఆధారంగా టీచర్ స్వేచ్ఛగా బోధిస్తారు. అవసరం అయిన ప్పుడే టెక్నాలజీని ఉపయోగిస్తారు.
- 60250 ల్యాప్‌టాప్‌లు ఉపాధ్యాయులకు అందించారు.
- 203 రోజుల వర్కింగ్ డేస్ ఉంటాయి. 1000 పనిగంటలు పూర్తి చేస్తారు.
- విద్యా సంవత్సరం మధ్యలో రిటైర్ అయినవారు చివరి పనిదినం మార్చి 31 వరకు కొనసాగుతారు. (కేరళలో రిటైర్‌మెంట్ వయస్సు 56 సం॥)



- ప్రతి తరగతికి 30మంది విద్యార్థులు ఉన్నారు.
- వెనకబడిన విద్యార్థులకు పాఠశాలల్లోనే ప్రత్యేక బోధన వుంటుంది.
- మళయాలంతో పాటు, ఇంగ్లీషు, ఆ తర్వాత విద్యార్థికి ఇష్టమైన బాష నేర్పిస్తారు.
- పిటిఏలు బలంగా ఉండటం పాఠశాలలకు అండగా నిలవడం కేరళ విద్య అభివృద్ధిలో ప్రధానమైన అంశం.
- టీచర్లలో 74%మంది మహిళా టీచర్లు ఉన్నారు.
- ఏ ఒక్క పాఠశాల మూతవేయరాదు అనే లక్ష్యంతో వామపక్ష ప్రభుత్వం పనిచేస్తోంది.
- ప్రజల సహకారం పాఠశాలలకు కొండంత అండగా వుంది.
- 95%మంది ఉపాధ్యాయుల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారు.
- ఉపాధ్యాయుల పని సంస్కృతితో బోధనలో పాల్గొనడం, పిటిఏ తో కలిసి పనిచేయడం, ఏ మాత్రం ఒత్తిడి లేని బోధనా విధానాలు అమలులో ఉన్నాయి. ప్రభుత్వం ఏ క్రొత్త కార్యక్రమం తెచ్చినా అంకితభావంతో పనిచేయడం మంచి ఫలితాల నిస్తున్నాయి.

**ట్రైనింగ్స్ :**

ప్రతి ఉపాధ్యాయునికి 8 రోజులు ట్రైనింగ్ ఉంటుంది. సెలవుల్లోనే ఈ ట్రైనింగ్ పూర్తి అవుతుంది. ట్రైనింగ్ షెడ్యూలు ముందుగా ప్రకటిస్తారు. ప్రతియేటా వేసవి సెలవుల్లోనే ఖాళీలు భర్తీ చేసి, ట్రైనింగ్ కూడా ఇస్తారు. పాఠశాలల ప్రారంభం నాటికి అన్ని పాఠశాలల్లో టీచర్లు ఉంటారు. దీర్ఘకాలిక సెలవులు వున్నచోట పిటిఏ తాత్కాలిక టీచర్‌ని నియమిస్తుంది.

**మధ్యాహ్న భోజనం :**



అన్నం, సాంబారు, కూర, గ్రుడ్లు, అరటిపండు భోజనంగా అందిస్తారు. ఉదయం బ్రేక్‌ఫాస్ట్ కూడా ఉంది. భోజనానికి ఖర్చు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తే బ్రేక్‌ఫాస్ట్‌కు ఖర్చు స్థానిక సంస్థల నిధుల నుండి కేటాయిస్తున్నారు.

ప్రతి పాఠశాలలో డైనింగ్ హాల్ ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. పాఠశాల పరిధిలోని వంటచేసి మంచి పౌష్టికాహారం అందించడం ప్రత్యేకత.

విద్యార్థుల కోసం ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేసి రవాణా సౌకర్యం కల్పించబడింది. దీని నిర్వహణ పిటిఏ చూసుకుంటుంది.

విద్యా ప్రమాణాల్లో సైతం కేరళ అగ్రస్థానంలో ఉంది. కేరళ విద్యా రంగాన్ని అధ్యయనం చేయాలని ఆసక్తిగా ఉన్నవారు www.kite.kerala.gov.in అనే వెబ్‌సైట్ చూడవచ్చు.

**పాఠశాల సందర్శన :**

ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులు 4గురు తమిళనాడు ప్రతినిధులు 3గ్గురు అందరం కలిసి తిరువనంతపురం పట్టణంలోని గవర్నమెంట్ మోడల్ హైస్కూలు సందర్శించడం జరిగింది.



ఈ పాఠశాల ప్రీప్రైమరీ నుండి హయ్యర్ సెంకడరీ వరకు తరగతులు ఉన్నవి. Lower Primary School - Pre-Primary+ 4వ తరగతి వరకు, యుపిఎస్ 5,6,7,8 తరగతుల వరకు, హైస్కూల్ 9,10 తరగతులు వరకు, హయ్యర్ సెకండరీ స్కూల్ +1, +2 తరగతులు కలవు.

ప్రీప్రైమరీ పాఠశాలలు 250మంది విద్యార్థులకు 15మంది టీచర్స్ ఉన్నారు. 5 నుండి 10 తరగతుల్లో 664మంది విద్యార్థులకు 36మంది ఉపాధ్యాయులు న్నారు. +1,+2 తరగతుల్లో 960మంది విద్యార్థులతో నడుస్తోంది.

దాదాపు అన్ని క్లాసుల్లో విద్యార్థులు చురుకుగా ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకుంటున్నారు.

సెమినార్‌లో మంత్రి, ఇతర అధికారులు చెప్పినట్లుగా ఆకర్షణీయంగా పాఠశాల వాతావరణం తరగతి గదులు వున్నాయి. ప్రతి తరగతి గదిలో విద్యార్థులు నేర్చుకునేలా చిత్రాలు వేయడం జరిగింది. ఉపాధ్యాయుల్లో అంకితభావం, పని సంస్కృతి గొప్పగా ఉంది.

### పాఠశాల మాసపత్రిక "మోడల్ ఎక్స్‌ప్రెస్"

పాఠశాల స్థాయిలో మాస పత్రిక నిర్వహిస్తున్నారు. ప్రతినెలా పాఠశాలలో జరిగే ప్రత్యేక కార్యక్రమాలు ప్రయోగశాలలో జరిగే నూతన ప్రయోగాలు విద్యార్థుల ఫీల్డ్ ట్రిప్‌లు అనుభవాలు, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉపాధ్యాయులు నిర్వహించే క్రియేటివిటి ప్రయోగాలు అన్నింటిని కలిపి ప్రతినెలా మోడల్ ఎక్స్‌ప్రెస్ పేరుతో 8 పేజీలలో (జిల్లా పత్రికలా) పత్రిక ప్రచురించి విద్యార్థులకు, తల్లిదండ్రులకు అందించడం ద్వారా పాఠశాల ప్రగతిని ప్రజల్లోకి తీసుకెళ్ళడం పాఠశాలపై ప్రజల విశ్వాసాన్ని ఎంతగానోపెంచుతోంది.

### కేరళలో ఏం జరుగుతోంది

**ప్రభుత్వ పాత్ర :**

1. ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికోసం, ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తోంది.
2. అవసరమైన బడ్జెట్ ఎంతైనా ఖర్చు చేస్తోంది.
3. స్థానిక సంస్థలుగా తమ బడ్జెట్ నుండి పాఠశాలకు నిధులు కేటాయిస్తున్నాయి.


## ఐక్యఉపాధ్యాయ ప్రకటనల రేట్లు

| | | |
|---|---|---|
| 4వ కవర్ పేజీ (కలర్) | - ₹ | 30,000/- |
| 2వ కవర్ పేజీ (కలర్) | - ₹ | 20,000/- |
| 3వ కవర్ పేజీ (కలర్) | - ₹ | 20,000/- |
| లోపలి పేజి (బ్లాక్ & వైట్) ఆప్షనల్ | - ₹ | 11,000/- |

## ఐక్యఉపాధ్యాయ చందా రేట్లు

| | | |
|---|---|---|
| సంవత్సరం చందా | - ₹ | 150/- |
| అర్ధ దశాబ్ది చందా | - ₹ | 650/- |
| దశాబ్ది చందా | - ₹ | 1250/- |


## పాఠకులకు గమనిక

ఇ-మెయిల్ ikyopadhyaya1975@gmail.com లేదా లేఖల ద్వారా ప్రశ్నలు పంపేవారు వారి పేరు, గ్రామం, జిల్లా పేరు, ఫోన్ నంబరు, ఐక్య ఉపాధ్యాయ చందా నంబరు తప్పనిసరిగా వ్రాయాలి. ప్రశ్నలు సూటిగా, స్పష్టంగా ఉండాలి. జిఓ / మెమో కాపీలు కావలసిన వారు సంబంధిత జిల్లాలలో యుటియఫ్ కార్యాలయాలను లేదా బాధ్యులను సంప్రదించాలి. పత్రికా కార్యాలయం నుండి జిఓ / మెమో కాపీలు పంపుటకు వీలుకాదు.

– సంపాదకవర్గం

**ప్రజల భాగస్వామ్యం :**

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పిటిఏలు రక్షణ కవచంగా పని చేస్తున్నాయి. తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, యువజన విద్యార్థి సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, పాఠశాలల అభివృద్ధి గొప్ప సహకారం అందిస్తున్నాయి.

**ఉపాధ్యాయులు :**

కేరళ సమాజంలో జరిగిన సామాజిక ఉద్యమాలు, కులాలకు అతీతంగా జరిగిన సంస్కరణల ఉద్యమాలు ప్రజల హక్కులకోసం జరిగాయి. సామాజిక హక్కుల కోసం ప్రజలు చేసిన పోరాటాల్లో ఉపాధ్యాయులది కీలకమైన పాత్ర.

సామాజిక ఉద్యమాల నేపథ్యం ఉన్న ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయడం కనబడుతోంది. కేరళ ఉపాధ్యాయ పని సంస్కృతి ఆదర్శనీయం.

విద్యారంగం పట్ల ప్రభుత్వ లక్ష్యం, ప్రజల భాగస్వామ్యం, ఉపాధ్యాయుల పని సంస్కృతి మొత్తంగా కేరళ విద్యారంగాన్ని దేశంలో అగ్రస్థానంలో నిలబెట్టిందనడంలో అతిశయోక్తిలేదు.

కేరళ మోడల్ విద్యారంగంలో కొంతైనా మన రాష్ట్రంలో అమలు చేస్తే మన పాఠశాలలు కూడా ఎందుకు అభివృద్ధి చెందవు? కావలసిందల్లా చిత్తశుద్ధి.!!

# ప్రతీకారమా – న్యాయమా?

మనోజ నంబూరి

ఆమె ఆ సమయానికి పంతొమ్మిదేళ్ళ  అమ్మాయి. ఆమెకీ ఆనాడు వివాదాస్పద బాబ్రీ మసీదు ప్రాంతంలో పూజలు నిర్వహించి వస్తున్న 59మంది తో ఉన్న సబర్మతీ ఎక్స్ ప్రెస్ తగలబడుతూ గోద్రా స్టేషన్ కు రావటానికీ ఏ సంబంధమూ లేదు. అందరి సజీవదహనం క్షమించరాని నేరమే. మానవతకు మచ్చే. కానీ ఆ దుర్భర చర్యకు ప్రతిగా ఆనాటి గుజరాత్ ముఖ్యమంత్రి మోదీ మౌనంతో చెలరేగుతున్న ముస్లిం వ్యతిరేక మారణకాండను గురించి కూడా ఆమెకి ఎటువంటి అవగాహన లేదు. చెలరేగిన అల్లర్లకు మూలస్థంభాలెవరూ, గోద్రా ఘటన వెనుక రాజకీయ ప్రయోజనాలు ఏమిటో ఆమెకి తెలిసే అవకాశమే లేదు.ఎవరో చేసిన పాపానికి మూల్యం చెల్లింపు తన ఈ పయనం అని తెలీకుండానే “బిల్కిస్ బానో” మూడేళ్ళ కూతురితో, అయిదు నెలల గర్భంతో దాహొద్ జిల్లాలోని తల్లి దగ్గరకు వచ్చింది.

వంట చేస్తున్న బానో ముస్లింల ఇళ్ళు తగలబెడుతున్నారు పారిపోండి అన్న మేనత్త కేకలతో కాళ్లకు చెప్పులు కూడా వేసుకోకుండా బిడ్డను తీసుకుని సమీప పొలాల్లోకి పారిపోయింది. వెంట 15 మంది సభ్యులు గల తన కుటుంబం కూడా ఉంది. ప్రాణాలకోసం వారి పరుగు ప్రారంభమైంది. ఓ పాఠశాల, ఓ మసీదు, ఓ గ్రామ సర్పంచ్ ఇల్లు, ఇలా తలదాచుకుంటూ ముస్లింలు ఎక్కువగా ఉండే ప్రాంతానికి పయనంసాగించారు. దారిలోనే బానో కజిన్ షామిమ్ ప్రసవించింది. చాలా దూరం అడవి బాటనెంచుకుని సాగిన ఆ కుటుంబం తాము చేరాల్సిన ‘ పెన్నివల్ గ్రామం ‘మట్టిరోడ్డుకు చేరుకుని బిగించిన ఊపిరి వదిలేలోపే రెండు లారీల ముష్కరులు  చంపండి, నరకండి అని అరుస్తూ ఈ కుటుంబ పై విరుచుకు పడ్డారు. అంతా బిల్కిస్ బానో ఎరిగున్నవాళ్ళే! ఫ్యామిలీ డాక్టర్ కొడుకు, గాజుల కొట్టు యజమాని, ఇంటి పక్కన హొటల్ నడిపే మనిషి, గ్రామ సర్పంచ్ సభ్యురాలి భర్త. అంతా మత బేధం లేకుండా కలిసి జీవించినవాళ్ళే.. బానో అన్నా, బాబాయ్ అని వరుసలతో పిలుచుకున్నవాళ్ళే..ప్రసవించిన బిడ్డతో సహా ఎవరినీ వదలలేదు. బానో మూడేళ్ళ కూతురిని తల నేలకేసి బాది చంపేసారు. మగాళ్ళనందరిని ఊచకోత కోసారు. ఆడాళ్ళనందరినీ అత్యాచారాలు చేసారు..అన్నా అని పిలిచిన వారినే “తను గర్భిణిని  కనికరించండి అన్నా !” అని కాళ్లు పట్టుకున్నా సాటి మనిషి పట్ల చెలరేగిన క్రోధం కనికరించలేదు. తర్వాత స్త్రీలనూ మట్టుపెట్టారు. బానో స్పృహ కోల్పోవటంతో చనిపోయిందని భావించి వెళ్ళిపోయారు.

కుటుంబ శవాల మధ్యలో పడున్న బానో మెలకువ రాగానే దొరికిన బట్ట చుట్టుకుని ప్రాణభయంతో సమీప కొండపైకి పరుగుతీసింది. ఆ కాళరాత్రిని ఊపిరి ఆపుకుంటూ, నిలుపుకుంటూ గడిపి తెల్లారి సమీప ఆదివాసీ గ్రామానికెళ్ళి వారి రక్షణ తో ఓ పోలీస్ ఆఫీసర్ సహాయంతో లింఖేడ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. వారు అందుకు సమ్మతించకుండా సమీప బాధిత స్థావరానికి పంపేసి చేతులు దులుపుకున్నారు.అక్కడే ఆమె తన భర్తనూ, తనలాంటి వేలాది బాధితులనూ కలుసుకుంది. రెండ్రోజుల తర్వాత ఆమె కుటుంబంలోని కొందరి శవాలను ఫోటోగ్రాఫర్ లు చూసాక పోలీసులకు కేసు రిజిస్టర్ చేయక తప్పలేదు.

అపుడు ఏం జరిగిందని ఎప్పటికీ ప్రశ్నించని ఉన్నతుడైన భర్త తోడుగా నాటి నుండి బానో రెండవ హింసాపర్వం ప్రారంభమైంది. ఎన్నో బెదిరింపులు, ముఖాలు దాచి, అడ్రసుదాచి, ఇళ్ళు మారుతూ తిరిగారు. శవాలకు పంచనామా జరపలేదు. నమూనాలు డాక్టర్లు సేకరించలేదు. స్థానికపోలీసులు తలలులేని ఆ శవాల శరీరాలలో ఉప్పుకూరి సాక్ష్యాలు త్వరగా నశించేవిధంగా జీపుకూడా  ప్రవేశించలేని అడవిలో సామూహిక ఖననం చేసారు.పదిహేడేళ్ళు బిల్కిస్ బానో మెలకువలోనే ఆ పీడకలను మళ్లీ మళ్ళీ కంటూనే సాక్ష్యాలులేవని కొట్టేసిన కేసును మానవతావాదుల సాయంతో సి.బి.ఐ వరకూ చేర్చిఓర్పుగా తీర్పుకోసం వేచిఉంది. మానవహక్కుల కమిషన్ ఆమెకి అండగా నిలిచింది. బానోను ఇరవై రోజులు క్రాస్ ఎగ్జామిన్ చేసాకే బాంబే హై కోర్టు తీర్పును ఇచ్చింది.12 మందికి జీవిత ఖైదు వేసింది.11మందికి శిక్ష పడేందుకు ఆరేళ్ళు పట్టగా, సాక్ష్యాలను తారుమారు చేసినందుకు 5గురు పోలీసులకు, ఇద్దరు డాక్టర్లకూ శిక్ష పడేందుకు 16 ఏళ్ళు పట్టింది. ఆమె తరఫు న్యాయవాది అడిగిన కోటిరూపాయలకు....కోర్టు బానోకు ఏభై లక్షలు, కోరుకున్న చోట ఇల్లు, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని గుజరాత్ ప్రభుత్వాన్ని ఆదేశించింది.  ఇది ఆమె విజయమా?? అంత్యక్రియలు జరపటానికి శరీరం దొరకక, రోదించేందుకు సమాధికూడా లేని నా  బిడ్డ సలేహ స్మృత్యర్థం పరిహార సొమ్ము సగభాగం బాధిత మహిళల న్యాయ సహాయానికి వెచ్చిస్తానని బానో ప్రకటించింది. అంతేకాదు ప్రతీకారం కాదు.న్యాయం జరగటం ముఖ్యం.  కంటికి కన్ను పంటికి పన్ను అనేది ఆటవిక న్యాయం అంటూ తన పరిణితిని ఆదర్శప్రాయంగా నిలుపుకున్నది.

మన గాథలు చరిత్రకు రక్తసాక్ష్యాలుగా ఇవ్వనవసరం లేనంత సేఫ్ గా మనం ఉండటం, నిజంగా అదృష్టమే! కానీ...చాపకింద నీరులా మన వారసుల భవితల్లోకి చొరబడబోతున్న మత మౌఢ్యాలూ, మత విద్వేషాలూ, పరమత అసహనాలూ పట్టనట్టు నటిస్తూ, అత్యాచారం ఎక్కడోగా,,,హత్యోదంతం ఎక్కడోగా...జరిగింది అనుకుని కాఫీతాగుతూ కాలాన్ని విమర్శించి, నిట్టూర్పుతో సరిపెట్టి, ఉపాధ్యాయులుగా మనం ఎంత చేయగలమో విస్మరిస్తే...లౌకికతత్వం 3 మార్కుల జవాబుగా మాత్రమే నేర్పితే ...మనం ప్రధానోపాధ్యా యులం గనుక పాఠశాల ప్రేయర్ లో కేవలం శ్లోకాలనే వల్లె వేయిస్తే, కేవలం బైబిల్ వాక్యాలే ఉటంకిస్తే,  మన మతమే గొప్పదనీ , ఇతరులంతా శత్రువులనీ ఉద్బోదిస్తే... ‘పరమత సహనం’ అనే గొప్ప బ్యాలెన్స్ డ్ మైండ్‌కి మనం విత్తు నాటకపోతే....భావితరాలు రాజకీయ ఎత్తుగడల మతోన్మాదశక్తుల మంటలకు సమిధలో, కారకులో అయ్యే ప్రమాదం ఉంది. సమయం చేసుకుని మరీ లౌకికతత్వాన్ని, సర్వమత సారాన్ని తెలిసినంతలో పాజిటివ్ గా పిల్లలకందించే బాధ్యత మనందరిదీ...ఏ మతమైనా కలిసి జీవించమనే చెప్పింది. అన్నిమతాలను గౌరవిస్తూ, మానవత్వమే అభిమతంగా ముందుకు సాగాలని బోధించటంలో ఎంతో బాధ్యత, మరెంతో ఆనందం తథ్యం కాదా!

గోద్రా ఘటనలూ, గుజరాత్ మారణకాండలూ పునరావృతం కాని సమాజమెంత బావుంటుందో కదా!

# ఆంధ్రప్రదేశ ప్రభుత్వ జీవిత భీమా పథకం




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జీవిత భీమా పథకం ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు సాధారణ ఇన్సూరెన్స్‌కన్నా లాభదాయకంగా వుండే పథకం. ఈ పథకం గురించి తెలుసుకుందాం.

ఈ పథకం ప్రభుత్వ ఉద్యోగులకు ది.01.11.1956 నుండి అమలులో ఉంది. పంచాయితీరాజ్ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు జిఓ 212 ఆర్థిక; తేది.17.12.1997 ద్వారా 01.01.1998 నుండి అమలు చేశారు. మున్సిపల్ ఉపాధ్యాయులకు జిఓ 25 ఆర్థిక; తేది. 03.03.2011 ద్వారా 01.03.2011 నుండి మరియు విశాఖ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఉపాధ్యాయులకు జిఓ నం.137; తేది.21.10.2015 ద్వారా 2015 నవంబర్ నుండి అమలు చేయడం జరిగింది.



T.S.L.N. మల్లేశ్వరరావు
ఐక్యఉపాధ్యాయ
ప్రధానసంపాదకులు

**నిబంధనలు :**

1. రెగ్యులర్ ప్రాతిపదికపై నియమించబడి రెగ్యులర్ స్కేలు పొందుతూ ఉండాలి.
2. ప్రభుత్వ, పంచాయితీరాజ్, మున్సిపల్ ఉద్యోగులై ఉండాలి.
3. వయస్సు 20 సం॥ నిండి 55 సం॥లోపు వుండాలి.
4. ఈ పథకంలో చేరుట తప్పనిసరి ఐచ్ఛికము కాదు.
5. జిఓ నం.199 ఆర్థిక; తేది.30.07.2013 ప్రకారం సర్వీస్‌లో చేరిన మొదటి నెలనుండే ప్రీమియం మినహాయించాలి.
6. ప్రీమియం చెల్లించిన వెంటనే బాండుకొరకు దరఖాస్తు పంపాలి. లేనిచో రిస్క్ కవరుకాదు.
7. దరఖాస్తు ఫారంలో ఔను లేదా కాదు అని స్పష్టంగా వ్రాయాలి. ఏ అంశమును ఖాళీగా ఉంచరాదు.

**ప్రీమియం :**

మూలవేతనమును బట్టి ప్రీమియం చెల్లించాలి. మూలవేతనం పెరిగితే ప్రీమియం కూడా పెంచవలసి వుంటుంది.

పిఆర్‌సి 2015 ప్రకారం జిఓ 36 ఆర్థిక; తేది.05.03.2016 ప్రకారం ప్రీమియం చెల్లించవలసి వుంటుంది.

| మూలవేతనం | ప్రీమియం |
|---|---|
| 13000-16400 | 500/- |
| 16401-21230 | 650/- |
| 21231-28940 | 850/- |
| 28941-35120 | 1150/- |
| 35121-49870 | 1600/- |
| 49871 ఆ పైన | 2000/- |

మూలవేతనంలో 20% వరకు గరిష్ఠంగా ప్రీమియం చెల్లించ వచ్చును. అయితే మొదటి పాలసీ మాత్రంపై టేబుల్ ప్రకారమే చెల్లించాలి. 55 సం॥ల వయస్సు వచ్చేవరకు మాత్రమే ప్రీమియం పెంచుకోవాలన్నారు. ఆపైన పెంచలేరు. సరియైన ప్రీమియం మినహాయింపు చేయవలసిన బాధ్యత డిడిఓ లదే.

మెజార్టీ విలువ 10 లక్షలు దాటిన సందర్భంలో మాత్రమే గుడ్ హెల్త్ సర్టిఫికెట్ జతచేయాలి. మెచ్యూరిటీ విలువ 10 లక్షలలోపు వుంటే నిర్ణీత ప్రీమియం కన్నా ఎక్కువ ప్రీమియం చెల్లించినప్పటికీ ఎటువంటి సర్టిఫికెట్‌లు అవసరంలేదు.

**దరఖాస్తు :**

ప్రీమియం మినహాయింపు చేసిన వెంటనే బాండు కొరకు దరఖాస్తు చేయాలి. దరఖాస్తు సమర్పించినంత కాలం రిస్క్ కవర్ కాదు. దరకాస్తులో సరియైన సమాచారం ఇవ్వవలసి వుంటుంది. దరఖాస్తు ఫారంలో అన్ని అంశాలు పూర్తి చేయవలసి వుంటుంది. వైద్య కారణములతో సెలవు పెట్టినట్లయితే ఆ విషయాన్ని తెలియ జేయవలసి వుంటుంది. 55 సం॥లలోపు ప్రీమియం పెంచినప్పటికీ దరఖాస్తు 55 సం॥లు దాటిన తర్వాత సమర్పిస్తే అంగీకరించ బడదు.

**నామినీ :**

దరఖాస్తు ఫారంలో నామినీని తప్పనిసరిగా పేర్కొనవలసి వుంటుంది. ఒకరికన్నా ఎక్కువమందినైనా నామినేషన్ ఇవ్వవచ్చును. అయితే ఎవరికి ఎంత వాటా అనేది పేర్కొనవలసి వుంటుంది. మొదట ఇచ్చిన నామినేని మార్చవలసి వచ్చినప్పుడు తగు ఆధారాలతో ఫారం నం.12ను పురించి ఒరిజినల్ పట్టాను వాటికి జతపరిచి డిడిఓ ద్వారా జిల్లా ఇన్సూరెన్స్ అధికారికి పంపినచో నామినేషన్ మార్పు చేస్తారు.

**ఋణము పొందుట :**

ఈ పథకం నుండి ఋణము పొందుటకు కూడా సులువుగానే వుంటుంది. సంబంధిత దరఖాస్తు పూర్తిచేసి డిడిఓ ద్వారా జిల్లా ఇన్సూరెన్స్ అధికారికి పంపించాలి. వ్యక్తిగత, వైద్య కారణములపై అప్పు ఇస్తారు. పెయిడప్ విలువలో 90% వరకు అప్పుగా ఇస్తారు. అప్పుపై 9% వడ్డీ వసూలుచేస్తారు. అప్పును 12 నుండి 48 వాయిదాలలో తిరిగి చెల్లించవలసి వుంటుంది.

(మిగిలిన భాగం వచ్చే సంచికలో)

# ప్రజల గురువు



భారత దేశంలో ఉన్న భిన్న సంస్కృతీ సంప్రదాయాలపైన దాడులు జరుగుతున్నాయి. భారతదేశ ఔన్నత్యాన్ని చాటే ఏకత్వంలో భిన్నత్వాన్ని మంటగలుపుతున్నారు.

"నీవు చెప్పేదానిలో ఒక్కమాటను కూడా నేను అంగీకరించను. కాని ఆ మాట చెప్పడానికి నీకు గల హక్కును నా ప్రాణమిచ్చి అయినా కాపాడతాను."

"నేను నమ్మినట్లు నమ్ము లేకపోతే దేవుడు నిన్ను శిక్షస్తాడు" అంటూ ఈ వేళ నిన్ను భయపెట్టినవాడు "నేను నమ్మినట్లు నమ్మక పోతే నిన్ను చంపేస్తాను" అని రేపు నిన్ను బెదిరించడానికి వెనుకాడడు"

మొదటి మాట ప్రజాస్వామ్యం వాక్ స్వాతంత్ర్యం ఎంత ముఖ్యమో తెలుపుతుంది. రెండో వాక్యం మత మౌఢ్యం వెనుక ఎంత క్రూరత్వం దాగి ఉందో తెలుపుతుంది.

ఈ మాటలు 270 సం॥ల క్రిందట క్రీ॥శ॥ 1750లో ప్రముఖ ఫ్రెంచి తత్వవేత్త రచయత వోల్టేర్ అన్నాడు.

దేశంలో నియంతృత్వం రాజ్యమేలుతూ గొంతెత్తి మాట మాట్లాడే ప్రతి ఒక్కరిని జైళ్లలో నిర్భందిస్తూ, ప్రజల నోళ్లు మూయించినప్పుడు, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు కావాలంటూ ఎలుగెత్తి చాటాడు వోల్టేరు!

ఆనాడు వోల్టేరు, రూసో అనే ఇద్దరు తత్వవేత్తలు, రచయితలు ఫ్రెంచి ప్రజల్లో భావ విప్లవం తెచ్చారు. చర్చి, రాజు కలిసి ప్రజలపై సాగించిన దారుణ అణచివేతలకు వ్యతిరేకంగా పోరాడారు.

రాజు 14వ లూయీ నేనే రాజ్యాన్ని అంటూ నియంతగా మారి ప్రజలను ఘోరమైన ఇక్కట్ల పాల్జేసాడు. రాజుకు, రాజు బంధువులకు, మతానికి, మతాధిపతులకు వ్యతిరేకంగా పల్లెత్తు మాట మాట్లాడినా "బాస్టిల్" అనే ఘోర కారాగారంలో నిర్బంధించే వారు. ఈ బాస్టిక్ జైలుకు మరో పేరు భూ లోక నరకం. అంతక్రూరంగా ఉండేవి ఆ జైల్లో పరిస్థితులు. వోల్టేరును కూడా కొన్నాళ్లు ఆ జైల్లో నిర్భందించారు.



సి.వి. కృష్ణయ్య
జనవిజ్ఞాన వేదిక

కొన్నాళ్లకు వోల్టేరును నిర్భందనుండి విడుదల చేశారు. కాని రాజు నిరంకుశత్వానికి చర్చి దుర్మార్గానికి వ్యతిరేకంగా పోరాడుతూనే ఉన్నాడు. వోల్టేరును రాజరికం వేటాడి వేదించి దేశ బహిష్కరణ చేసింది. ఇంగ్లాండులోను, స్విర్జల్లాండులోను ఉంటూ అనేక రచనలు చేశాడు. ప్రజలను మేలుకొలిపాడు.

ఫ్రెంచి ప్రజలు 1789లో తిరుగుబాటు చేసి రాజును రాణిని ఉరి తీసారు. బోస్టల్ జైలును పగలగొట్టి ఖైదీలందరిని విడుదల చేశారు. ఈ ఫ్రెంచి విప్లవం ఆధునిక ప్రపంచ చరిత్రను తిరగ రాసింది. అప్పటి వరకు రాజును దైవాంశసంభూతుడని భావించిన ప్రజల ఆలోచనల్లో మార్పు వచ్చింది. ఆ తర్వాత అనేక దేశాల్లో విప్లవాలు వచ్చి ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. రాజు అధికారాలు నామమాత్రం అయ్యాయి.

ఎప్పుడో 230 సం॥ల కిందట వాక్ స్వాతంత్ర్యం కోసం మత స్వేచ్ఛ కోసం ఫ్రాన్సులో విప్లవం వస్తే ఇంకా అనేక దేశాల్లో మతాధిపతులు నియంతలు, రాజులు, పరిపాలిస్తూనే ఉన్నారు.

భారత దేశంలో కూడా వాక్ స్వాతంత్ర్యానికి, మత స్వేచ్ఛకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి.

**నిజమైన గురువు**

వోల్టేరు నిజమైన గురువు. ప్రజల్లో భావ విప్లవానికి కృషి చేసాడు. ప్రజల మధ్య సౌహార్ధత సౌభ్రాతృత్వానికి పాటుబడ్డాడు. తన భావాలను అనేక రచనల ద్వారా ప్రజల్లో వ్యాప్తి చేశాడు. నిజమైన గురువు శిష్యులందర్ని సమదృష్టితో చూస్తాడు. కుల,మత భేదాలు చూపించడు. ప్రజల ఎడల, దేశం ఎడల బాధ్యతతో ఉంటాడు.

ఆనాటి వోల్టోరు మాదిరి నేటి ఉపాధ్యాయులు కూడా తమ విద్యార్థుల్లో మంచి భావాలు నాటాలి.

1. తన ఆలోచనలకు, భావ వ్యక్తీకరణకు కావలసిన భాషా నైపుణ్యాలను సంపాదించుకోడానికి సహకరించాలి.
2. తనకు స్వంత అభిప్రాయాలు ఇష్టాయిష్టాలు ఉన్నట్లే ఇతరులకూ ఉంటాయని, వాటిని గౌరవించడం తన బాధ్యత అని నేర్పాలి.
3. బయట పెద్దల ద్వారా అంటుకొన్న దురభిప్రాయాలను తప్పుడు ఆలోచనలను సున్నితంగా సరిచేయాలి.
4. వేషం, భాష, తిండి, దేవుడు, మతం, నియమాలు, ఆచారాలు అనేక రకాలుగా ఉంటాయని – ఏదీ ఎక్కువ తక్కువ కాదని, భిన్నత్వమే భారత దేశం గొప్పతనమనీ వివరించాలి.
5. పిల్లలు న్యాయంగా ఆలోచిస్తారు. మనస్పూర్తిగా మనం చెబితే వాళ్ళు హృదయపూర్వకంగా స్వీకరిస్తారు. ఈ పని ఉపాధ్యాయులు కాకపోతే ఎవరు చేయగలరు.

విద్వేష భారతాన్ని కాదు వివేకభారతాన్ని నిర్మించాలి.

## పాఠశాల విద్యను బలోపేతం చేయండి

## విద్యాశాఖామంత్రికి యుటియఫ్ ప్రాతినిధ్యం

నూతన విద్యాశాఖమంత్రి ఆదిమూలపు సురేష్ గారు బాధ్యతలు స్వీకరించిన రోజున శుభాకాంక్షలు తెలియ జేయడంతోపాటు మొదటగా కోరిన అంశం 'అమ్మఒడి' నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయుటకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రాతినిధ్యం చేయడమైనది.

1. ముఖ్యమంత్రిగారు ప్రకటించినట్లు అన్ని పాఠశాలల్లో మౌలిక వసతుల ఏర్పాటుకు తగినన్ని నిధులు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలి.
2. ప్రతి పంచాయితీ ఒక మంచి పాఠశాల, అయిదు తరగతులు, అయిదుమంది టీచర్లతో, అయిదు గదులతో ఏర్పాటు చేయాలి. ఈ పాఠశాలలను ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేయాలి.
3. ఉన్నత పాఠశాలల్లో ల్యాబ్, లైబ్రరరీ సౌకర్యాలు కల్పించాలి. కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్స్‌ను నియమించాలి.
4. (ఎ) ఉపాధ్యాయ ఖాళీలు ప్రమోషన్స్ మరియు డిఎస్‌సి ద్వారా భర్తీ చేయాలి.
   (బి) ప్రమోషన్స్ సర్వీస్‌రూల్స్‌పై ఉన్న కోర్టు ఆటంకాలు తొలగించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.
5. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు, ఆన్‌లైన్ యాప్‌లు అప్‌డేషన్ పనులు పూర్తిగా తొలగించి స్వేచ్ఛగా పాఠాలు బోధించేందుకు అవకాశం కల్పించాలి.
6. స్పష్టమైన పటిష్టమైన పరీక్షా విధానం నిర్ణయించి అమలు చేయాలి.
7. ఉన్నత పాఠశాలల్లో ఇంటర్మీడియేట్ తరగతులు ప్రారంభించాలి.
8. పాఠశాలల పర్యవేక్షణకొరకు అసెంబ్లీ నియోజకవర్గం స్థాయిలో ఒక డిప్యూటి డిఇఓ పోస్టులు కేటాయించాలి. ఖాళీగా వున్న అన్ని ఎంఇఓ, డెప్యూటీ డిఇఓ పోస్టులు భర్తీ చేయాలి.
9. ఎంఇఓ, డివైఇఓ కార్యాలయాలకు తగిన సిబ్బందిని కేటాయించాలి.
10. ఉన్నత పాఠశాలల్లో బోధనేతర సిబ్బందిని నియమించాలి.

### అన్ని కేడర్లకు ప్రమోషన్స్ ఇవ్వాలి

సబ్జెక్టు టీచర్స్ లేకనే పాఠశాలలు పున:ప్రారంభం అయినవి. గత రెండు సంవత్సరాలుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు నష్ట పోయారని నూతన మంత్రి మొదట ప్రమోషన్స్ ఇవ్వాలని కోరడమైనది. బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రమోషన్స్ ఇచ్చేందుకు ఫైలు సంతకం చేయడం హర్షణీయం. ఆ మేరకు ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్స్ (నాన్ లాంగ్వేజస్) పిఎస్‌హెచ్‌ఎం పోస్టులకు ప్రమోషన్స్ ఇచ్చారు.

అప్‌గ్రేడ్ పోస్టుల ప్రమోషన్స్‌లో ఏర్పడిన సమస్యను చర్చించి పరిష్కారం చేయాలని ఆ పోస్టులకు త్వరలో ప్రమోషన్స్ ఇవ్వాలని కోరడమైనది.

### డిఇఓ పూల్ టీచర్లకు పోస్టింగ్స్ ఇవ్వాలి



పి.బాబురెడ్డి

గత రెండు సంవత్సరాలుగా డిఇఓ పూల్‌లో ఉన్న ఉపాధ్యాయులను ప్రస్తుతం ఉన్న ఖాళీలల్లో కౌన్సిలింగ్ ద్వారా నియమించాలని పాఠశాల విద్యా కమీషనర్ మరియు ముఖ్య కార్యదర్శి గారికి ప్రాతినిధ్యం చేయడమైనది.

ప్రమోషన్స్ కౌన్సిలింగ్ పూర్తి అయిన వెంటనే డిఇఓ పూల్ టీచర్లకు కౌన్సిలింగ్ ఏర్పాటు చేయుటకు అంగీకారం తెలియ జేశారు.

కొన్ని కేడర్లకు ఖాళీలు లేని సందర్భంలో గత రేషనలైజేషన్‌లో సర్‌ప్లస్‌గా గుర్తించిన పోస్టులను ప్రస్తుతం విద్యార్థుల సంఖ్యను బట్టి నీడ్ పోస్టులు గుర్తించి ఆయా పాఠశాలలకు పోస్టులు కేటాయించి డిఇఓ పూల్‌లో ఉన్నవారిని నియమించాలని కోరడమైనది. విద్యాశాఖ అధికారులు దీనిపై త్వరలో చర్యలు చేపట్టేందుకు అంగీకరించారు. అవసరం అయితే ప్రభుత్వ అనుమతి తీసుకుని పోస్టులు సర్దుబాటు చేసి కౌన్సిలింగ్ పెడతామని హామీ ఇచ్చారు.

### 2018 డిఎస్‌సి నియామకాలు త్వరలో పూర్తి చేయాలి

పాఠశాలలు పున:ప్రారంభం అయినప్పటికి వేలాది ఖాళీలు అలాగే ఉన్నాయి. 2018 డిఎస్‌సి నియామకాలకు షెడ్యూలు సుదీర్ఘంగా సెప్టెంబర్ వరకు ప్రకటించారు. దీనివల్ల సెప్టెంబర్ వరకు ఉపాధ్యాయులు లేకుండానే పాఠశాలలు నిర్వహించాలి. షెడ్యూలు కుదించి జిల్లాలో వెరిఫికేషన్ చేసి నాలుగు వారాల్లో నియామకాలు పూర్తి చేయాలని విద్యాశాఖామంత్రి, ముఖ్యకార్యదర్శి గార్లకి ప్రాతినిధ్యం చేయడమైనది.

### ఉన్నత పాఠశాలలకు ప్రధానోపాధ్యాయుల పోస్టులు మంజూరు చేయాలి

రాష్ట్రంలో 387 ఉన్నత పాఠశాలల్లో గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయుల పోస్టులు లేవు. పాఠశాల నిర్వహణలో కీలకమైన బాధ్యత కల్గిన ప్రధానోపాధ్యాయులు పోస్టులు 387 పాఠశాలల్లో మంజూరు చేయాలని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి గారికి ప్రాతినిధ్యం చేయడమైనది.

### ఉర్దూ ఉన్నత పాఠశాలలకు పోస్టులు ఇవ్వాలి

2016-17 విద్యా సంవత్సరంలో ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేశారు. కాని ఆ పాఠశాలలకు ప్రధానోపాధ్యాయుల పోస్టు, సబ్జెక్టు టీచర్ పోస్టులు మంజూరు చేయలేదు. అప్‌గ్రేడ్ అయిన పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు నష్టపోతున్నారు. కావున ఉర్దూ ఉన్నత పాఠశాలలతో పాటు అప్‌గ్రేడ్ అయిన అన్ని ఉన్నత పాఠశాలలకు అన్ని సబ్జెక్టు టీచర్ పోస్టులు, ప్రధానోపాధ్యాయుల పోస్టులు మంజూరు చేసి టీచర్లను నియమించాలని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి గారికి ప్రాతినిధ్యం చేయడమైనది.

### ఎయిడెడ్ పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ఎయిడెడ్ పాఠశాలల సమస్యలు దీర్ఘకాలంగా పెండింగ్‌లో వుండటం వల్ల ఎయిడెడ్ వ్యవస్థ తీవ్రంగా నష్టపోతుంది. నూతన ప్రభుత్వం ఎయిడెడ్ పాఠశాలల్లోని సమస్యలను పరిష్కరించాలని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి, కమీషనర్ గార్లకి ప్రాతినిధ్యం చేయడమైనది.

**ప్రధాన సమస్యలు :**

1. విద్యాశాఖ నిబంధనల మేరకు పాఠశాలల్లో విద్యార్థి, ఉపా ధ్యాయుల నిష్పత్తి పరిశీలించి ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలి.
2. ఇంగ్లీషు మీడియం ప్రారంభించడానికి అనుమతి ఇవ్వాలి. వారికి ఉచిత పుస్తకాలు సరఫరా చేయాలి.
3. ఎయిడెడ్ పాఠశాలల్లోని విద్యార్థులు కూడా షూస్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి.
4. ఎయిడెడ్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సర్దుబాటు పూర్తి చేసిన తర్వాత ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి.
5. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు మంజూరు చేయాలి.
6. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కేల్సు, అర్ధజీతపు సెలవులు లాంటి ఇతర ఉత్తర్వులు మంజూరు చేయు అధికారం ప్రస్తుతం డిడిఓలుగా ఉన్న ఎంఇఓలకే కల్పించవలసిందిగా కోరుతున్నాము.
7. 24 సం॥ల ఇంక్రిమెంటల్ సర్వీస్ పూర్తి చేసిన ఎయిడెడ్ ఉపాధ్యాయులు SAPP-II స్కేలు ఇచ్చుట విషయమై తగిన వివరణ ఇవ్వవలసిందిగా కోరుతున్నాము. తూర్పుగోదావరి, నెల్లూరు జిల్లాల డిఇఓలు ఇప్పటికే వివరణ కోరియున్నారు.

### మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

రాష్ట్రంలోని మున్సిపల్, కార్పొరేషన్ పరిధిలోని ఉపాధ్యాయుల సమస్యలపై గత ప్రభుత్వ కాలంలో అనేక పోరాటాలు చేశాము. కొన్ని సమస్యలు పరిష్కారం కాకుండానే ఎన్నికలు వచ్చాయి. ఈ నేపథ్యంలో క్రొత్తగా ఏర్పడిన ప్రభుత్వం మున్సిపల్ పాఠశాలల్లోని సమస్యలు, ఉపాధ్యాయుల సమస్యలపై దృష్టిసారించి పరిష్కారం చేయాలని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి మరియు డిఎంఏ గార్లను కోరడమైనది.

**ముఖ్యమైన సమస్యలు :**

1. ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో అడ్మిషన్‌లు బాగా పెరిగాయి. ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులను నియమించాలి.
2. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు తొలగించాలి.
3. ఉన్నత పాఠశాలల్లో ఉన్న సెకండరీ గ్రేడ్ పోస్టులను స్కూల్ అసిస్టెంట్ పోస్టులుగా అప్‌గ్రేడ్ చేయాలి.
4. అప్‌గ్రేడ్ అయిన ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఆధారంగా టీచర్ పోస్టులు మంజూరు చేయాలి
5. అన్ని ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుల పోస్టులు మంజూరు చేయాలి.
6. రెగ్యులర్ పోస్టులు మంజూరు చేసేంతవరకు అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్స్‌ని తాత్కాలికంగా నియమించాలి.
7. మున్సిపల్ పాఠశాలల్లో బలవంతంగా ఇంగ్లీషు మీడియంలోకి విద్యార్థులను చేర్పించారు. ఈ పద్ధతి వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారు. కావున పాఠశాలల్లో చేరుతున్న విద్యార్థులకు ఏ మీడియంలలో చేరాలో విద్యార్థులకే ఆప్షన్ అవకాశం కల్పించాలి.

**ఉపాధ్యాయుల సమస్యలు :**

1. ఉపాధ్యాయుల పిఎఫ్ అక్కౌంట్స్ ప్రారంభించడానికి తగు చర్యలు చేపట్టాలి.
2. అన్ని జిల్లాలోని మున్సిపల్ ఉపాధ్యాయులు, కార్పొరేషన్ ఉపాధ్యాయుల సీనియార్టీ లిస్టు ప్రభుత్వ నిబంధనల మేరకు సమగ్రంగా తయారుచేసి ప్రకటించేలా చర్యలు తీసుకోవాలి.
3. గత ప్రమోషన్స్‌లో జరిగిన అక్రమాలపై వచ్చిన అప్పీల్సు పరిష్కారం చేయాలి.

### ఉపాధ్యాయులకు బదిలీలు అవకాశం ఇవ్వాలి

రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉద్యోగులకు బదిలీలపై బ్యాన్ తొలగించింది. ఉపాధ్యాయులకు కూడా బదిలీలకు అవకాశం కల్పించాలని పలుమార్లు విద్యాశాఖామంత్రి, ముఖ్య కార్యదర్శి గార్లకు ప్రాతినిధ్యం చేయడమైనది. యుటియఫ్ రాష్ట్ర సంఘం మరియు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు సంయుక్తంగా విద్యాశాఖా మంత్రిగారిని కలిసి చర్చించడమైనది.

విద్యా సంవత్సరం ప్రారంభం అయింది. రెండు నెలలు కాలం బదిలీలతో గడిచిపోతుంది అనే అభిప్రాయంతో ప్రభుత్వం బదిలీలకు అంగీకరించకపోవడం సమంజసంకాదని తెలియజేయడమైనది. జిల్లాల పరిధిలో బదిలీలు చేపడితే రెండు వారాల్లో చేయవచ్చు పరిశీలించాలని కోరడమైనది.

జూన్ 3వ తేదీన పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ముఖ్యమంత్రిగారిని కలిసి ఉపాధ్యాయుల బదిలీలకు కొద్ది రోజులైనా అవకాశం ఇవ్వాలని కోరగా ఈ సంవత్సరం చేయలేమని వచ్చే సంవత్సరం సెలవుల్లో బదిలీలు చేస్తామని తెలియజేశారు.

### ఎస్‌టి టీచర్లకు అన్‌ట్రైన్డ్ సర్వీసు లెక్కించాలి

ఎస్‌టి ఆన్‌ట్రైన్డ్ ఉపాధ్యాయుల సర్వీస్‌లో చేరిన తేదీ నుండి కాకుండా వారు అర్హతలను పొందిన తేదీ నుండి సర్వీస్ కాలం లెక్కించడం వల్ల పదోన్నతులు పొందే దానిలో నష్టపోవడం జరుగుతున్నది. స్పెషల్ టీచర్లు మాదిరిగా సర్వీస్‌లో చేరిన తేదీ నుండి సీనియార్టీని లెక్కించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్య డైరెక్టర్ గారికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

### గిరిజన సంక్షేమ శాఖలో అక్రమ రేషనలైజేషన్ రద్దు చేయాలి

గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని రంపచోడవరం ఐటిడిఏ పరిధిలో రేషనలైజేషన్ పేరుతో షెడ్యూలు ప్రాంతంలో పాఠశాలలు డౌన్‌గ్రేడ్ చేసి ఆ పాఠశాలల పోస్టులు నాన్ షెడ్యూలు ఏరియాకు కేటాయించడం ద్వారా గిరిజన ఉపాధ్యాయులకు అన్యాయం చేస్తున్నారు.

కావున ఐటిడిఏ పరిధిలో జరుగుతున్న రేషనలైజేషన్ నిలుపుదల చేసి విచారణ జరిపి షెడ్యూలు ఏరియా పాఠశాలలకు కేటాయించిన పోస్టులు షెడ్యూలు ఏరియా పాఠశాలల్లోనే కేటాయించి భర్తీ చేయాలని గిరిజన సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి గారికి ప్రాతినిధ్యం చేయడమైనది.

రంపచోడవరం ఐటిడిఏ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.

### అకడమిక్ క్యాలెండర్ అమలు చేయాలి

2019-20 విద్యా సంవత్సరానికి ఎస్‌సిఇఆర్‌టి ప్రకటించిన అకడమిక్ క్యాలెండర్‌ను పటిష్టంగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో అమలు చేయాలని విద్యాశాఖ కమీషనర్ మరియు ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్‌గార్లకు ప్రాతినిధ్యం చేయడమైనది.

అకడమిక్ క్యాలెండర్ ప్రకటించిన తరువాత తరచుగా సెలవులు మార్చడం, పరీక్షల తేదీలు మార్చడం, స్థానిక కార్యక్రమాల కోసం డిఇఓలు రాష్ట్ర అకడమిక్ క్యాలెండర్‌ని మార్పులు చేయడం అరికట్టాలని కోరడమైనది. సిలబస్ పూర్తి చేయుటకు అకడమిక్ క్యాలెండర్‌లో కేటాయించిన పీరియడ్‌లు, పనిదినాలు మార్పు చేయరాదని, జిల్లా కలెక్టర్లు, డిఇఓలు పదవ తరగతి విషయంలో డిసెంబర్ కొన్నిసార్లు నవంబర్‌కే సిలబస్ పూర్తి చేయాలనే ఒత్తిడి చేయడం పట్ల ప్రభుత్వం జోక్యం చేసుకుని అలాంటి ఆదేశాలు నిలుపుదల చేయాలని కోరడమైనది.

పాఠశాల టైంటేబుల్ నిర్ణయించుకునే స్వేచ్ఛ ఆయా పాఠశాలలకే వదిలేయాలని కోరడమైనది. బోధన సమయంలో బోధనేతర పనులు కేటాయించరాదని, డిసిఆర్, విసిఆర్ క్లాసుల నిర్వహణకు ఉపా ధ్యాయు లకు స్వేచ్ఛ ఇవ్వాలని ఎస్ఏ, ఎఫ్ఏ పరీక్షల ప్రశ్నాపత్రాలు గతంలో వలెనే స్థానికంగా లేదా జిల్లా డిసిఇబి ఆధ్వర్యంలో తయారు చేయాలని కోరడమైనది.

పాఠశాలల్లో కంప్యూటర్ ద్వారా ఆన్‌లైన్ విధులు నిర్వహించేందుకు ప్రత్యేకంగా కంప్యూటర్ టీచర్‌ని నియమించాలని, బయోమెట్రిక్ సులభతరం చేసి ఆఫ్‌లైన్‌లో హాజరు నమోదు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులకు ప్రాతినిధ్యం చేయడమైనది.

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

**"ఐక్యఉపాధ్యాయ"** మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్యమాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతో పాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏ ఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్తరాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్య ఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27-31-11 పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.

**ఇ-మెయిల్ : ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.

**- సంపాదకవర్గం**

## వాట్సాప్ ఫోటోలు పంపవద్దు

ఐక్యఉపాధ్యాయకు కార్యక్రమాల ఫోటోలను వాట్సాప్‌లో పంపిస్తున్నారు. ఆ ఫోటోలు తక్కువ రిజల్యూషన్ ఉండటం వలన ప్రచురించడం ఇబ్బందిగా ఉంది. కావున కెమేరా ఫోటోలను మెయిల్ ద్వారా పంపగలరు. **-సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

## సకాలంలో వార్తలు పంపడి

ఐక్యఉపాధ్యాయకు పంపే వార్తలు, ఫోటోలు ప్రతినెల 30/31 తేదీలలోపు పంపగలరు. ఆ తదుపరి వచ్చినవి ప్రచురణకు తీసుకొనుట సాధ్యపడదు.

**- సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

# సదస్సులు - సమావేశాలు

**శ్రీకాకుళం జిల్లా**

### జాతీయ విద్యా విధానం 2019పై సమగ్ర చర్చ జరగాలి



ఉపాధ్యాయ సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం యుటియఫ్ జిల్లా కార్యాలయంలో జూన్ 21న యుటియఫ్ జిల్లా అధ్యక్షులు పొందూరు అప్పారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకత్వం పాల్గొన్నారు. రౌండ్‌టేబుల్ సమావేశాన్ని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గౌంటి గిరిధర్ ప్రారంభించి మాట్లాడుతూ "అమ్మఒడి" పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లల తల్లులకే వర్తింపజేయాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలతో కాకుండా పాత పద్ధతిలో కొనసాగించాలి, జాతీ విద్యా విధానం 2019 ముసాయిదాలో ఉపాధ్యాయ నియామకాలు, విద్యాహక్కు చట్టం సవరణ తదితర అంశాలు, ఇంటర్ విద్యా విధానం రద్దు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించాలి.

పాఠశాల సముదాయాల ప్రిన్సిపాల్ అధికారాలు, కామన్ స్కూల్ అంశం ఇందులో లేదు, ఆర్థిక అంశం బడ్జెట్ కేటాయింపులు, ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణ తదితర అంశాలపై సమగ్రంగా చర్చించాలని ఈ సమావేశంలో వివిధ సంఘాల నేతలు పి.దాలి నాయుడు, పి.ప్రభాకరవర్మ, కె.అప్పలరాజు, ఎస్.పాపారావు, బి.తాతా రావు, జి.చిన్నికృష్ణ, ఆర్.సూరిబాబు, రెడ్డి మోహనరావు, కె.పద్మావతి, డి.కేశవరావు, బి.రవి, బి.రవికుమార్, కె.డేనియల్, బలివాడ ధనుజంయ రావు, వి.సత్యనారాయణ, బి.వెంకటరమణ, పూడి జనార్ధనరావు తదితరులు పాల్గొన్నారు.

నూతన ప్రభుత్వం విద్యారంగ పరిరక్షణ కోసం, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి కేరళ, ఢిల్లీ వంటి రాష్ట్రాలలో మాదిరిగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరచాలని, అన్ని సంఘాల నాయకులు ఈ రౌండ్ టేబుల్ సమావేశం ద్వారా కోరారు.

### కె.జి.బి.వి.టీచర్స్ సమస్యలను పరిష్కరించాలి

కెజిబివి జిల్లా కమిటీ విస్తృత సమావేశం జూన్ 2న యుటియఫ్ జిల్లా కార్యాలయంలో ఎం.వాగ్దేవి అధ్యక్షతన జరిగినది. ముఖ్య అతిథిగా విజయగౌరి మాట్లాడుతూ కెజిబివి టీచర్ల సర్వీస్ రెగ్యులరైజ్ చేయాలి, సుప్రీంకోర్టు తీర్పు ప్రాప్తికి సమాన పనికి సమాన వేతనం కల్పించాలి. ఎంటియస్ జిఓని వెంటనే అమలు చేయాలని కోరారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గౌంటి గిరిధర్ మాట్లాడుతూ సిఆర్‌టిలు ప్రశ్నించడానికి వెనుకాడకూడదని సమస్యల పరిష్కారానికి ఉద్య మాలు చేయాలని చెప్పారు.




ఈ కార్యక్రమంలో యుటియఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పొందూరు అప్పారావు, రెడ్డి మోహనరావు, జిల్లా సహాధ్యక్షులు బి.ధనలక్ష్మి, కెజిబివి మరియు సిఆర్‌టిలు శ్రీదేవి, సుప్రజ, హైమ, సుధ, సూర్యకళ, లలిత, శిరీష, కృష్ణవేణి, దేవి, శారద, రోహిణి, అనిత, గీత, హేమలత, వాణి, మాధురి, రూప, ఉష తదితరలు 60మందిపైగా పాల్గొన్నారు.

### జాతీయ విద్యా విధానం-2019 ముసాయిదాపై సమగ్ర చర్చ జరగాలి - గడువు పెంచాలి

**రాజాం :** కేంద్ర ప్రభుత్వం నియమించిన ఇస్రో మాజీ చైర్మన్ డా॥ కస్తూరి రంగన్ కమిటీ జాతీయ విద్యా విధానం 2019 ముసాయిదాపై చర్చను పక్కివాసు అధ్యక్షతన గరిమెళ్ళ అధ్యయన వేదిక స్టడీసర్కిల్ ప్రాథమిక పాఠశాల తెలగా వీధిలో ఏర్పాటు చేయడమైనది. ముఖ్య వక్తగా యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి రెడ్డి మోహనరావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యా విధానంపై 2019 జూన్‌లో డా॥ కస్తూరిరంగన్ నేతృత్వంలో కమిటీ వేసింది. ఈ కమిటీలకు ముసాయిదా ఇచ్చింది. ముసాయిదాపై సమగ్ర చర్చ జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి.చంద్రశేఖర నాయుడు, పి.మురళి, కె.బాలమురళీకృష్ణ, కె.శ్రీనివాస రావు, జె.నీలయ్య, శాసపు సత్యన్నారాయణ, ఎం.గణేష్, పి.సుధాకర రావు, టి.ఎల్.ప్రసాద్, జి.సింహాచలం, ఎ.భాస్కరరావు, ఎం.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాలల మౌలిక సౌకర్యాలను వెంటనే కల్పించాలి

యుటియఫ్ శ్రీకాకుళం జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం యుటియఫ్ జిల్లా కార్యాలయంలో శ్రీకాకుళంలో జూన్ 30న జరిగింది. జిల్లా అధ్యక్షులు పొందూరు అప్పారావు అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గౌంటి గిరిధర్ ప్రసంగిస్తూ ప్రభుత్వ పాఠశాలలకు వెంటనే మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. డిఎస్‌సి నియామకాలు చేపట్టాలని కోరారు. ఉపాధ్యాయుల బదిలీల కొరకు ఎదురు చూస్తున్నారని, ఉపాధ్యాయ బదిలీల షెడ్యూల్ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి రెడ్డి మోహనరావు కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర ఆడిట్

# ప్రశ్నోత్తరాలు



నిర్వహణ:**టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు**
ఐక్యఉపాధ్యాయ ప్రధానసంపాదకులు
Mail: **ikyopadhyaya1975@gmail.com**

**ప్రశ్న :** నేను 1996 డిఎస్‌సిలో స్కూల్ అసిస్టెంట్ (బిఎస్)గా నియమింపబడినాను. 22 సం॥ల సర్వీసు పూర్తి అయినది. ఒకసారి ప్రధానోపాధ్యాయిని పోస్టుకు వెళ్ళుటకు నిరాకరించినాను. మరలా నిరాకరిస్తే నాకు జరిగే నష్టం తెలియజేయగలరు. ఒక వేళ జెఎల్ ఇస్తే నా పేరు పరిగణనలోకి తీసుకుంటారా?

**-టి. నాగపద్మజారాణి**

**జవాబు :** రెండవసారి మీరు నిరాకరిస్తే భవిష్యత్‌లో ప్రధానోపాధ్యాయిని పోస్టుకు శాశ్వతంగా అర్హత కోల్పోతారు. 24 సం॥ల స్కేలు మంజూరు చేయబడదు. ప్రస్తుతమున్న స్కేలులోనే కొనసాగుతారు. సర్వీసురూల్స్ ద్వారా జెఎల్ పదోన్నతులు వస్తే మీ పేరు పరిగణనలోకి తీసు కుంటారు.

**ప్రశ్న :** నేను దూరవిద్య ద్వారా బి.ఎడ్. చేస్తున్నాను. దీనికి సంబంధించిన తరగతులు లేదా పరీక్షలకు హాజరయ్యే సందర్భంలో వైద్య కారణాలపై కమ్యుటెడ్ సెలవు పెట్టుకోవచ్చా? తప్పనిసరిగా అర్ధజీతపు సెలవులోనే వెళ్ళాలా?

**– తేజ విజయ్‌కుమార్, రాజమండ్రి**

**జవాబు :** తరగతులకు లేదా పరీక్షలకు వెళ్ళే సందర్భంలో వ్యక్తిగత కారణాలతో అర్ధజీతపు లేదా సంపాదిత లేదా జీత నష్టపు సెలవులపై మాత్రమే వెళ్ళవలసి వుంటుంది. కమ్యుటెడ్ లీవుకు అవకాశం లేదు.

**ప్రశ్న :** త్వరలో పదవీ విరమణ చేయబోతున్న ఉపాధ్యాయిని భార్య మరణించినది. ఆయనకు ఆధారిత వితంతు కుమార్తె వుంది. ఆయన అనంతరం కుటుంబ పెన్షన్ పొందుటకు జాయింట్‌గా ఫోటో పంపాలా? లేదా ఫ్యామిలీ మెంబర్స్ వివరాలతో పంపితే సరిపోతుందా?

**– పంపన వెంకటేశ్వరరావు, రామచంద్రాపురం**

**జవాబు :** డిస్క్రిప్టివ్ రోల్స్‌లో జాయింట్‌గా పంపరాదు. ఫ్యామిలీ మెంబర్స్ జాబితాలో పంపితే సరిపోతుంది.

**ప్రశ్న :** జులై నుండి ఇచ్చే ఐ.ఆర్.పెన్షనర్లకు బేసిక్ పెన్షన్‌పై చెల్లిస్తారా? లేక కమ్యూటేషన్ పోను మిగిలిన పెన్షన్‌పై చెల్లిస్తారా?

**– నాగయ్య, తిరువూరు**

**జవాబు :** బేసిక్ పెన్షన్‌పై చెల్లిస్తారు.

**ప్రశ్న :** ఒకటవ తరగతిలో చేరే విద్యార్థికి ఆగస్టు 31లోపు 5 సం॥లు నిండాలా? లేక ఏ నెలలో 5 సం॥లు నిండినా సరిపోతుందా?

**– వేణు వినోద్**

**జవాబు :** సాధారణంగా ఒకటవ తరగతిలో చేరే విద్యార్థిని ఆగస్టు 31లోపు 5 సం॥లు నిండి వుండాలి. వయస్సు తగ్గితే ప్రస్తుతం ఇబ్బంది లేకున్నా 10వ తరగతి ఆపై పరీక్షల సందర్భాలలో వయస్సు మినహాయింపు పొందవలసి వుంటుంది.

**ప్రశ్న :** 2019 వేసవి సెలవులలో ఎస్ఎస్‌సి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల విధులకు హాజరైన వారికి ఎన్ని రోజులు సంపాదిత సెలవు జమ చేయాలి.

**– విక్టర్, తిరుపతి**

**జవాబు :** పాఠశాల విద్యా కమీషనర్ ఉత్తర్వులు ఆర్‌సి నం.223/ఏ & ఐ/2016; తేదీ.17.06.2019 ప్రకారం మే 14 నుండి జూన్ 11 వరకు 29 రోజులు వేసవి సెలవులలో ఎస్ఎస్‌సి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షల విధులకు హాజరైనట్లు పరగణించినందున 16 రోజులు సంపాదిత సెలవు జమ చేయవలసి వుంటుంది.

**ప్రశ్న :** ఒక ఉపాధ్యాయిని 18 సం॥ల ఇంక్రిమెంట్ తీసుకొని పదోన్నతి పొందితే వేతన స్థిరీకరణ ఎలా జరుగుతుంది?

**– రోజారమణి, ఎన్నెపాడు**

**జవాబు :** పదోన్నతి పోస్టులో ఎఫ్ఆర్ 22(బి) ప్రకారం వేతన నిర్ణయం జరుగుతుంది.

**ప్రశ్న :** పదోన్నతి ఇచ్చిన సందర్భంలో ఎస్‌సి, ఎస్‌టి పోస్టులకు రిజర్వేషన్‌లో అడిక్వసీ ఎలా తీసుకుంటారు?

**– రమణ, ఒంగోలు**

**జవాబు :** మొత్తం పోస్టులలో 15% ఎస్‌సి, 6% ఎస్‌టి రిజర్వేషన్‌గా తీసుకొని ఆ సంఖ్యను అడిక్వసీగా పరిగణిస్తారు.

## SMS Alert

**చందాదారులకు విజ్ఞప్తి :**

**"ఐక్యఉపాధ్యాయ"** మాస పత్రిక చందాదారులుగా వున్న వారు మీ చందా నంబర్, పేరు, జిల్లా, ఫోన్ నెంబరు పోస్టు కార్డు / ఇ-మెయిల్ ద్వారా పంపగలరు. ప్రతినెల పత్రిక 11,12 తేదీలలో పోస్టు చేయడం జరుగుతుంది. వెంటనే మీ ఫోన్ నెంబర్‌కు మెసేజ్ వస్తుంది.

పైన తెలిపిన వివరాలతో పాటు ఒక సంవత్సరం / 5 సం॥లు / 10 సం॥లు / ఏజెన్సీ ఏదైనా వివరంగా కూడా తెలుపగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్య ఉపాధ్యాయ"** యుటిఎఫ్ ఆఫీస్, 27-31-11 పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.

**ఇ-మెయిల్ : ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.

**– సంపాదకవర్గం**

సభ్యులు ఎస్.కిశోర్‌కుమార్, జిల్లా సహాధ్యక్షులు లండ బాబురావు, బి.ధనలక్ష్మి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.ప్రకాశరావు, జిల్లా కార్యదర్శులు కె.వి.శ్రీరామమూర్తి, రమేష్ పట్నాయక్, జి.శ్రీరంగ నాయకులు, ఎం.పైడిరాజు, బి.రవికుమార్, టి.వైకుంతరావు తదితరులు పాల్గొన్నారు.

ఆడిట్ కమిటీ జిల్లా కన్వీనర్ జి.మాధవరావు ఆడిట్ నివేదిక ప్రవేశ పెట్టారు. ప్రమోషన్ కౌన్సిలింగ్‌లో సీనియార్టీ లిస్టులలో ఎటువంటి తప్పిదాలు లేకుండా అన్ని ఖాళీలను చూపించి ఉపాధ్యాయుల ప్రమోషన్ల కౌన్సిలింగ్ నిర్వహించాలని డిఇఓని కోరారు.

## విజయనగరం జిల్లా

### మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

రాష్ట్ర మున్సిపల్ మరియు పట్టణాభివృద్ధి శాఖామంత్రిగా బాధ్యతలు స్వీకరించిన బొత్సా సత్యనారాయణను జూన్ 29వ తేదీన మొదటిసారిగా విజయనగరం విచ్చేసిన సందర్భంగా యుటియఫ్ విజయనగరం జిల్లా శాఖ పక్షాన వారిని కలిసి శుభాభినందనలు తెలియజేయడమైనది.

ఈ సందర్భంగా విజయనగరం మున్సిపాలిటీ మరియు రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను అలాగే సాధారణ ఉపాధ్యాయుల బదిలీలు మరియు ప్రమోషన్ల సమస్యలను మంత్రిగారి దృష్టికి తీసుకురావడమైనది.

మంత్రిగారు మాట్లాడుతూ ఈ సమస్యల పరిష్కారానికి తనవంతు పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.

ఈ బేటీలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.రాము, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.శేషగిరి, జిల్లా అధ్యక్షులు రమేష్ చంద్రపట్నాయక్, జిల్లా కోశాధికారి జె.ఎ.వి.ఆర్.కె.ఈశ్వరరావు, జిల్లా కార్యదర్శి పతివాడ త్రినాథ్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు గొలగాన రాజారావు, జిల్లా పూర్వ అధ్యక్షులు కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం



స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ మీటింగ్ హాలులో (బొబ్బిలి) యుటియఫ్ బొబ్బిలి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో 2018 –19 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో నూరు శాతం 10 గ్రేడ్ పాయింట్లు సాధించిన పాఠశాలలకు, విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఈ అభినందన సభ జిల్లా సహాధ్యక్షులు పి.మధు సూదనరావు అధ్యక్షతన జరిగింది.

ముందుగా డా॥ సర్వేపల్లి రాధాకృష్ణ గారి చిత్రపటానికి ఎమ్మెల్యే చినప్పలనాయుడు, యుటియఫ్ నాయకులు కె.విజయగౌరి, మధు, ప్రసన్నకుమార్, మురళీమోహన్, ఎంఇఓ లక్ష్మణరావు, కృష్ణుడు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన ప్రభుత్వంలో పాఠశాలల అభివృద్ధి చేయడంతోపాటు, బలోపేతానికి కృషి చేస్తామని, అందరి సహకారం సాధించగలమని అన్నారు. నియోజక వర్గంలో అత్యుత్తమ ఫలితాలను సాధించినందుకు ఆనందంగా వుందని, అందరికీ అభినందనలు తెలిపారు. అమ్మఒడి ప్రభుత్వ పాఠశాలలకే అమలు చేసేదానికే సిద్ధంగా ఉన్నామని, ముఖ్యమంత్రి గారితో పూర్తిస్థాయిలో చర్చిస్తామని అన్నారు.

యుటియఫ్ రాష్ట్ర, జిల్లా నాయకులు కె.విజయగౌరి, ఎస్.మురళీ మోహన్ మాట్లాడుతూ పాఠశాలల బలోపేతానికి తీసుకునే విధానాలను ఎల్లప్పుడు సహకరిస్తామని, కార్పొరేట్ ప్రైవేట్ విధానాలను వ్యతిరేకిస్తామని అన్నారు. టీచర్లకు 25 యాప్‌లు బోధనకు ఆటంకంగా, భారంగా ఉన్నాయని రద్దుచేయాలని అన్నారు.

బొబ్బిలి, సీతానగరం ఎంఇఓలు లక్ష్మణరావు, సూరిదేముడులు మాట్లాడుతూ మంచి లక్ష్యంతో ఉపాధ్యాయుల కృషి వల్లనే మంచి ఫలితాలతోపాటు, విలువలను అందిస్తున్నాయన్నారు.

జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు పి.సత్యంనాయుడు, రిటైర్డ్ హెచ్ఎం చప్ప తిరుపతిరావు, వెంకటనాయుడు, కోమటిపల్లి, మరిపి వలస ప్రధానోపాధ్యాయులు శంకరరావు, వీర్రాజులు మాట్లాడుతూ ఒత్తిడిలేని చదువులు ప్రభుత్వ పాఠశాలల్లోనే లభిస్తాయని, ఆ విధంగా విద్యార్థులు చదవాలని అన్నారు.

అనంతరం 7 మండలాల్లో (బొబ్బిలి, తెర్లాం, బాడంగి, రామభద్ర పురం, బొబ్బిలి పట్టణం, మక్కువ, సీతానగరం) 28 పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, 67మంది 10 పాయింట్ల విద్యార్థులను ఘనంగా సత్కరించారు. 5 మండలాల నుండి 25 పాఠశాలలను దత్తత తీసుకుంటున్నామని ప్రకటించారు.

కెజిబివి టీచర్ల సమస్యలపై అన్ని మేనేజ్‌మెంట్ల సమస్యలపై, సిపిఎస్ రద్దుపై, అమ్మఒడి ప్రభుత్వ పాఠశాలలకే అమలు చేయాలని, రెసిడెన్షియల్ పాఠశాలల్లో అడిషనల్ గెస్టు టీచర్లకు రెన్యువల్ చేయాలని తదితర 12 అంశాలతో ఎమ్మెల్యేకి వినతి పత్రాన్ని యుటియఫ్ నాయకులు, కెజిబివి టీచర్స్ నాయకులు స్వప్న, విజయ కుమారి, సిఆర్‌టిలు అందజేశారు. కృష్ణదాసు, రామకృష్ణ, మురళి, చిట్టిబాబులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో 7 మండలాల నాయకులు, జెడ్‌పి మున్సిపల్, ఐటిడిఏ, మోడల్ స్కూల్స్, కెజిబివి పాఠశాలల నుండి పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా

### ఉపాధ్యాయులకు ఇ-ఫైలింగ్ అవగాహన

**కాకినాడలో :** జూన్ 11వ తేదీన కాకినాడ యుటియఫ్ హోం నందు ఇ–ఫైలింగ్‌పై అవగాహన తరగతులు నిర్వహించబడినాయి. రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు తరగతులను ప్రారంభించారు. జిల్లా సహాధ్యక్షులు టి.వి.జి.జి.ఆర్.ఆర్.చక్రవర్తి క్లాసునకు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.వి.నరసారెడ్డి ఇ–ఫైలింగ్ విధానాన్ని ప్రాక్టికల్ డిజిటల్ పద్ధతిలో అవగాహన పరిచారు. ఈ క్లాసులో జిల్లా కార్యదర్శి కె.వి.వి.నాగేశ్వర రావు, కుటుంబ సంక్షేమ పథకం సహకార్యదర్శి ఎన్.గోవింద రాజులు, రాష్ట్ర కౌన్సిలర్ యస్.శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

**అమలాపురంలో :** జూన్ 11వ తేదీన అమలాపురం ఎంప్లాయీస్ హోంనందు ఇ–ఫైలింగ్‌పై అవగాహన తరగతులు నిర్వహించబడినాయి. జిల్లా కోశాధికారి పెంకే వెంకటేశ్వరరావు క్లాసునకు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.వి.నరసారెడ్డి ఇ–ఫైలింగ్ విధానాన్ని ప్రాక్టికల్ డిజిటల్ పద్ధతిలో అవగాహన పరిచారు.

**రాజమండ్రిలో :** జూన్ 15వ తేదీన జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, హుకుంపేట నందు ఇ–ఫైలింగ్‌పై అవగాహన తరగతులు నిర్వహించబడినాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ తరగతులను ప్రారంభించారు. జిల్లా కార్యదర్శి ఇ.వి.యస్.యస్.ఆర్.ప్రసాదరావు క్లాసునకు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.వి.నరసారెడ్డి ఇ–ఫైలింగ్ విధానాన్ని ప్రాక్టికల్ డిజిటల్ పద్ధతిలో అవగాహన పరిచారు.

### డిపార్టుమెంటల్ పరీక్షలపై అవగాహన



**కాకినాడలో :** జూన్ 9వ తేదీన కాకినాడ యుటియఫ్ హోం నందు డిపార్ట్‌మెంట్ టెస్టులపై అవగాహన తరగతులు నిర్వహించబడినాయి. రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ తరగతులను ప్రారంభించారు. జిల్లా సహాధ్యక్షులు టి.వి.జి.జి.ఆర్.ఆర్.చక్రవర్తి క్లాసునకు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. పూర్వ జిల్లా కార్యదర్శి యస్.యస్.వి.చలపతి, పత్రిక కన్వీనర్ ఐ.ప్రసాదరావు, జిల్లా కార్యదర్శి యస్.వీరబాబు డిజిటల్ పద్ధతిలో పవర్ పాయింట్ ప్రజంటేషన్స్ ద్వారా ఇఓ, జిఓ టెస్టులపై అవగాహన పరిచారు. ఈ క్లాసులో జిల్లా కార్యదర్శులు కె.వి.వి.నాగేశ్వరరావు, పి.వి.ఎన్.గణేశ్వరరావు, కుటుంబ సంక్షేమ పథకం సహకార్యదర్శి ఎన్.గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

**అమలాపురంలో :**




జూన్ 09వ తేదీన అమలాపురం ఎంప్లాయీస్ హోంనందు డిపార్ట్‌మెంట్ టెస్టులపై అవగాహన తరగతులు నిర్వహించబడినాయి. పూర్వ జిల్లా గౌరవాధ్యక్షులు కె.సత్యనారాయణ, జిల్లా కార్యదర్శులు జి.వి.రమణ, కె.సురేష్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బేతినీడి శ్రీనివాసరావులు డిజిటల్ పద్ధతిలో పవర్‌పాయింట్ ప్రజంటేషన్స్ ద్వారా ఇఓ, జిఓ టెస్టులపై అవగాహన పరిచారు.

**రాజమండ్రిలో :**



జూన్ 09వ తేదీన జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల, హుకుంపేట నందు డిపార్ట్‌మెంట్ టెస్టులపై అవగాహన తరగతులు నిర్వహించబడినాయి. ఎస్‌టియుఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారి తరగతులను ప్రారంభించారు. జిల్లా కార్యదర్శి ఇ.వి.యస్.యస్.ఆర్.ప్రసాదరావు, రాష్ట్ర కౌన్సిలర్ ఎ.షరీఫ్, యస్.శ్రీనివాసరావు, యం.శ్రీనుబాబు డిజిటల్ పద్ధతిలో పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఇఓ, జిఓ టెస్టులపై అవగాహన పరిచారు. ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు క్లాసులను సందర్శించారు. ఈ క్లాసులలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె.రూపస్‌రావు, కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్ ఎ.ప్రసాద్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

### సమగ్రంగా లేని నూతన విద్యా విధానం-2019 నివేదిక



**కాకినాడ :** యుటియఫ్ హోంలో జూన్ 28న కాజులూరు, పెదపూడి మండల శాఖ ఆధ్వర్యంలో స్టడీ సర్కిల్ నిర్వహించారు.

నూతన విద్యా విధానం–2019 నివేదిక పలు అంశాలపై అస్పష్టత నివేదిక ఇచ్చిందని ముఖ్యవక్తగా హాజరై ప్రసంగించిన జిల్లా ఐక్య ఉపాధ్యాయ పత్రిక కన్వీనర్ ఐ.ప్రసాదరావు తెలిపారు.

నూతన విద్యా ప్యాట్రన్, 5వ తరగతి వరకు మాతృభాషలో బోధన, 3–18 సం॥ల మధ్య ఉన్నవారికి శిశుసంక్షరణ విద్య నుంచి సెకండరీ విద్య (ఇసిసిఇ నుంచి 12వ తరగతి) వరకు విద్య అందించే సూచనలు మినహా, మిగిలిన పలు అంశాలపై ఈ నివేదిక స్పష్టత ఇవ్వలేదన్నారు.

విద్య శాస్త్రీయంగా, విజ్ఞానవంతంగా ఉండాలని, ఉపాధికి వీలు కల్పించే విధంగా ఉండాలని, అందరూ ఆ విధంగా తమ అభిప్రాయాలు పోస్టు చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో శ్రీరాములు, సిహెచ్ఎన్ శ్రీనివాస్, సత్తిబాబు, నాగప్రసాద్ ఇరు మండలాల ఉపాధ్యాయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కృష్ణా జిల్లా**

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తాం



జిల్లా కలక్టర్ ఇంతియాజ్ అహ్మద్ ఆధ్యక్షతన జిల్లాలోని జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ లో సభ్యత్వం గల ఉపాధ్యాయ సంఘాలతో విజయవాడ కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు.

యుటిఎఫ్ కృష్ణాజిల్లాశాఖ ప్రాతినిధ్యం మేరకు జూన్ 7న జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సభ్యత్వం గల ఉపాధ్యాయ సంఘాల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో యుటిఎఫ్ పక్షాన అధ్యక్షప్రధానకార్యదర్శులు జె.లెనిన్‌బాబు, ఎస్.పి.మనోహర్ కుమార్, జిల్లా సహాధ్యక్షురాలు కె.భగీరధి హాజరైనారు.

ఈ సమావేశంలో ఒ.ఎ.నెం.317/2018 పై అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ తుది తీర్పునుసరించి కమీషనర్ విద్యాశాఖ వారి ఉత్తర్వుల ప్రకారం 2017లో ప్రమోషన్లు ఇచ్చి, విధులలో చేరకుండా నిలుపుదల చేసిన వారికి ( ఎస్ఎ తెలుగు, హిందీ వారికి) వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని కోరగా వారంలోగా అర్హులైన వారికి వారంలోగా పదోన్నతులు ఇవ్వాలని జిల్లా విద్యా శాఖాధికారివారిని ఆదేశించారు.

పలు ఆరోపణలు ఉన్న మండల విద్యాశాఖాధికారి రెడ్డిగూడెం వారిపై ఫిర్యాదు చేసి పదినెలల కాలం గడిచినప్పటికీ నేటికీ చర్యలు తీసుకొనకపోవుట గురించి ప్రాతినిధ్యం చేయగా సత్వరమే చర్యలు తీసుకోవాలని, డిఇవో ఫూల్‌లో ఉండి వివిధమండలాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయుల అటెండెన్స్ సర్టిఫికెట్స్‌ను ఆయా మండలాల ఎంఇవోల ద్వారా జీతములు చేయుచున్న ఎం.ఇ.వోలకు సమర్పించుట గురించి మరియు వారికి రెగ్యులర్ పోస్టింగ్ ఇప్పించుటకు తగు చర్యలు కోరగా అందుకు తగు ఉత్తర్వులు ఇవ్వాలని, ఆదాయపు పన్ను చెల్లింపులకు సంబంధించి టిడిఎస్ మరియు ఫారం–16 దాఖలు చేయునిమిత్తం అనధికారికంగా ఉపాధ్యాయులనుంచి నగదు వసూలుచేయుటను నిలువరించుట గురించి మరియు సదరు ఎంఇవోలపై చర్యలు గురించి ప్రాతినిధ్యం చేయగా తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని, 3సంవత్సరములు సర్వీస్ పూర్తిచేసి ప్రొబేషన్ డిక్లరేషన్ మరియు సర్వీస్ రెగ్యులరైజేషన్ కానీ ఉపాధ్యాయుల కు 'స్పెషల్ డ్రైవ్ '( ప్రొబేషన్ డిక్లరేషన్ మేళా') ఏర్పాటు చేయమని కోరగా వెంటనే ఒక రోజు ప్రొబేషన్ డిక్లరేషన్ మేళా ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖాధికారివారిని ఆదేశించినారు.

జిల్లాలోని అన్ని పాఠశాలలకు గత రెండు సంవత్సరములనుంచి వెలుగు మరియు ఎస్ఎస్ఎ నుంచి విడుదల కావలసిన స్కావెంజర్ ఛార్జెస్ ఇప్పించుటకు తగు చర్యల గురించి ప్రాతినిధ్యం చేయగా అందుకు తగు చర్యలు తీసుకోవలసినదిగా, జిల్లాలోని ఏకోపాధ్యాయ పాఠశాలలకు కూడా గ్రాంటులను విడుదల చేయాలని కోరగా అందుకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రాజెక్ట్ ఆఫీసర్, ఎస్ఎస్ఎ వారిని ఆదేశించారు.

సీనియారిటీ లిస్టులు, ప్రమోషన్ ప్యానల్ లిస్టులు, మెడికల్ రీయింబర్‌మెంట్ బిల్లుల చెల్లింపులో సమస్యలు తదితర అంశాలపై చర్చించగా జిల్లా కలక్టర్ సానుకూలంగా స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశానికి జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వి.రాజ్యలక్ష్మీ, డిఇవో కార్యాలయం అసిస్టెంట్ డైరక్టర్ బి.సత్యనారాయణ మూర్తి మరియు డిఇవో కార్యాలయ సిబ్బంది, జిల్లా పరిషత్ సి.ఇ.వో షేక్ సాలార్, ఎస్ఎస్ఎ ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రసాద్, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు హాజరైనారు.

## ఎ.పి.జి.ఎల్.ఐ మార్గదర్శిని పుస్తకావిష్కరణ



ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ కృష్ణాజిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రచురించబడిన 'ఆంధ్రప్రదేశ్ జీవితబీమా మార్గదర్శిని' పుస్తకాన్ని ఎపిజిఎల్ఐ జాయింట్ డైరక్టర్ కె.జాన్‌రత్నంచే జూన్ 14న విజయవాడ ఎపిజిఎల్ఐ కార్యాలయంలో ఆవిష్కరించారు.

ఈ సందర్భముగా జాయింట్ డైరక్టర్ మాట్లాడుచూ దేశంలోనే అత్యధిక బోనస్ ఇచ్చే జీవిత బీమా పథకం ఆంధ్రప్రదేశ్ జీవిత బీమా పథకమేనని, దీనిని పూర్తి స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు

వినియోగించుకోవాలని, యుటిఎఫ్ వారు ప్రచురించిన ఎపిజిఎల్ఐ మార్గదర్శిని చక్కగా అన్ని అంశాలతో కూడి ఉద్యోగులకు పూర్తి స్థాయి అవగాహనకు ఉపయోగపడుతుందని, నమూనా ఫారాలు, జీవోలతో సహా అన్నింటిని క్రోడీకరించి ఈ పుస్తకాన్ని ప్రచురించినందుకు యుటిఎఫ్ కృష్ణాజిల్లా శాఖవారిని అభినందించారు.

యుటిఎఫ్ కృష్ణాజిల్లా శాఖ ప్రధానకార్యదర్శి ఎస్.పి.మనోహర్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఎపిజిఎల్ఐకి సంబంధించిన అన్ని వివరాలు, ఫారాలు, బోనస్ పట్టికలు అన్నింటిని సేకరించి చక్కటి వివరాలతో తీసుకువచ్చిన ఎపిజిఎల్ఐ మార్గదర్శిని ఉద్యోగ,ఉపాధ్యాయ వర్గాలకు ఉపయోగపడుతుందని, నేటికీ జిల్లాలో 5,500మంది ఉద్యోగుల ఎపిజిఎల్ఐ ప్రీమియం ను పెంపుదల చేసి ఎపిజిఎల్ఐ కార్యాలయానికి దరఖాస్తులను సమర్పించలేదని, అటువంటి వారు వెంటనే ఎపిజిఎల్ఐ ప్రపోజల్ ఫారంలను పంపిచాలని అన్నారు.

యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గసభ్యులు కె.సంజీవరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఎపిజిఎల్ఐ మిస్సింగ్ క్రెడిట్స్‌ను సరిచేయడానికి ప్రత్యేకంగా ఒక సెక్షన్ ఉద్యోగిని కేటాయించాలని, డెత్ క్లెయింలు వెంటనే ఫైనల్ చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లాశాఖ సహాధ్యక్షులు శ్రీమతి కన్నా భగీరధి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం.శ్రీనివాస్, జిల్లా ఆడిట్ కమిటి సభ్యులు ముచ్చింతాల శ్రీనివాస్, విజయవాడ సిటి ప్రధానకార్యదర్శి కె.శ్రీనివాసరావు, అనంత్, ఇబ్రహీంపట్నం బాధ్యులు ఎ.గోపాలకృష్ణ, బాలకృష్ణ, శ్రీరాములు, విజయవాడ రూరల్ మండలశాఖ బాధ్యులు టి.శ్రీరామచంద్రమూర్తి తదితరులు హాజరయ్యారు.

**ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలి**

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ , కృష్ణాజిల్లా శాఖ కార్యవర్గ సమావేశం ఎం.బి. విజ్ఞాన కేంద్రం, విజయవాడ లో జిల్లా శాఖ అధ్యక్షులు జె.లెనిన్‌బాబు అధ్యక్షతన జూన్ 10న జరిగింది.

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కృష్ణా – గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ నూతన విద్యాసంవత్సరం ప్రారంభమవుతున్నదనీ ప్రతి పాఠశాల లోనూ ఎన్‌రోల్‌మెంట్ పెరిగేటట్లు కృషిచేయాలని, బడిబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, గత విద్యాసంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు రెండు లక్షల మంది క్రొత్తగా ఎన్‌రోల్ అయ్యారని అదే ఒరవడిని ఈ విద్యాసంవత్సరం కొనసాగించాలన్నారు.

కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 'నూతన విద్యా విధానం ముసాయిదా –2019' పై ఉపాధ్యాయులు అధ్యయనం చేయాలని, సూచనలు కేంద్ర మానవవనరుల శాఖకు పంపించాలన్నారు. ఈ ముసాయిదాలో విద్యారంగాన్ని సెంట్రలైజేషన్, కమర్షియలైజేషన్, కమ్యూనలైజేషన్ చేసేదానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని, దీనిని విద్యారంగంలో ఉన్న అందరూ ఎదుర్కోవాలన్నారు.

మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యారంగంలో ఖాళీ గా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీచేయాలని,మధ్యాహ్న భోజన పథకాన్ని 'అక్షయపాత్ర'కు అప్పచెప్పకుండా ప్రస్తుతం ఉన్న పద్ధతిలోనే మరింత పౌష్టికాహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.విద్యారంగానికి బడ్జెట్‌లో 30% కేటాయించాలని డిమాండ్ చేసారు.

జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.పి.మనోహర్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇచ్చి రెండు సంవత్సరాలు అయ్యిందని, హైస్కూల్‌లో సబ్జెక్ టీచర్ల కొరత ఉన్నదని, డియస్సీ నియామకాలకు ముందే బదిలీలు, ప్రమోషన్లు ఇవ్వాలని ప్రభుతాన్ని డిమాండ్ చేసారు. జిల్లాలో చాలా మండలాలు ఇన్‌ఛార్జి విద్యాశాఖాధికారులచే నిర్వహించబడుతున్నదనీ, ఉన్నతపాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు లేకుండానే నిర్వహించబడుతున్నవని, వెంటనే అన్ని ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేసారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుచూ నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉద్యోగులకు 27% ఐ ఆర్ ఇవ్వడాన్ని స్వాగతిస్తూ, పి ఆర్ సి ని కాలయాపన చేయకుండా 2018 జులై నుంచి అమలు చేయాలని, డిఇవోపూల్ ఉపాధ్యాయులుకు వెంటనే రెగ్యులర్ పోస్టింగ్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమానికి జిల్లాలోని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల శాఖల అధ్యక్ష ప్రధానకార్యదర్శులు హాజరైనారు.

**సమస్యలన్ని పరిష్కరిస్తామని హామీ**



నగరపాలక సంస్థనందు పనిచేస్తున్న ఉపాధ్యాయుల వివిధ రకాల సమస్యల పరిష్కారానికై ది.18.06.2019న యుటియఫ్ నగరశాఖ మున్సిపల్ కమీషనర్ గారికి ధర్నా నోటీసు ఇవ్వడం విధితమే. ధర్నా నోటీసుకి స్పందిస్తూ అదనపు కమీషనర్ జనరల్ డి.చంద్రశేఖర్ మాజీ డివైఇఓ కె.దుర్గాప్రసాద్, ప్రస్తుత డివైఇఓ ఎం.నాగలింగేశ్వర రావు మరియు సెక్షన్ సుపరిండెంట్ హర్ష మణికంఠేశ్వర రావు సమక్షంలో జూన్ 26న నగర శాఖ యుటియఫ్ నాయకులను చర్చలకు పిలిచి సమస్యల ప్రాతినిధ్యం మేరకు వచ్చేనెల 25వ తేదీలోపు మా పరిధిలోని సమస్యలన్నింటిని పరిష్కరించగలమని వ్రాతపూర్వకంగా హామీ ఇచ్చినారు. హామీ ఇచ్చిన సమస్యలందు పిఆర్‌సి మరియు ఇతర అరియర్స్‌ను చెల్లించుటకు మొదటి ప్రాధాన్యతగా భావిస్తామని, అప్‌గ్రేడేషన్‌లాంటి అంశాలను ప్రభుత్వ పాలసీ అయి వుండటంతో కమీషనర్‌గారితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఇప్పటికే మొత్తం మెడికల్ రీయింబర్స్‌మెంట్ క్లైయిమ్స్‌ను, రిటైరైన ఉపాధ్యాయుల లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ బిల్లులను ట్రెజరీకి పంపించామని, 010 పద్దు కంటే ముందున్న నోషనల్ అరియర్స్‌ను చెల్లించుటకు అవసరమైన ప్రక్రియను రేపటినుండి

ప్రారంభించుటకు, ప్రాన్ అక్కౌంట్‌కంటే ముందున్న సిపిఎస్‌కి వెళ్ళవలసిన బకాయిలను పంపేందుకు అవసరమైన తక్షణ చర్యలు తీసుకుంటామని, రాబోయే రోజుల్లో బిల్లులు విషయంలో జాప్యంను సహించబోమని హామీ ఇచ్చారు.

జూన్ 28వ తేదీన జరగబోయే ధర్నాను వాయిదా వేయమని యుటియఫ్ విజయవాడ నగరశాఖను కోరియున్నారు. అందుకు సానుకూలంగా స్పందించి రాబోయే రోజుల్లో ఇలాంటివి పునరావృతమైతే నిరసన తథ్యమని ప్రస్తుతానికి తాత్కాలికంగా ధర్నాను వాయిదా వేస్తున్నట్లు యుటియఫ్ నగరశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు షేక్ సైదా సాహెబ్, కె.శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిలర్ ఎం.శ్రీనివాసరావు, నగరశాఖ బాధ్యులు కొండలరావు ఒక ప్రకటనలో తెలిపారు.

### ప్రకాశం జిల్లా

### డిపార్ట్‌మెంట్ పరీక్షలపై అవగాహన



**ఒంగోలు :** యుటియఫ్ ప్రకాశం జిల్లా ఆధ్వర్యంలో ఒంగోలులోని యుటియఫ్ కార్యాలయంనందు ఇఓ, జిఓ డిపార్టుమెంటు టెస్టులు వ్రాసే ఉద్యోగ, ఉపాధ్యాయుల కొరకు అవగాహన తరగతులు నిర్వహించబడినవి. ఉదయం ఇఓ టెస్ట్ తరగతులను యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు జె.కేశవరాజు, మధ్యాహ్నం జిఓ టెస్ట్ తరగతులను అకడమిక్ సెల్ కన్వీనర్ సిహెచ్.హనుమంతరావు బోధించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి దాదాపు 100మంది ఈ తరగతులకు హాజరైనారు.

ఉపాధ్యాయుల పదోన్నతి, పదోన్నతి స్కేలు కొరకు ఈ అవగాహన తరగతులను ఉపయోగించుకొని ఇఓ, జిఓ టెస్టులు ఉత్తీర్ణులు కావాలని యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.రవి తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు డి.వీరాంజనేయులు, కోశాధికారి కె.లక్ష్మినారాయణ, జిల్లా కార్యదర్శి ఎన్.చిన్నస్వామి పాల్గొన్నారు.

### నెల్లూరు జిల్లా

### అమ్మఒడి పథకం ప్రభుత్వ పాఠశాలలకే అమలు చేయాలి



జూన్ 9న జరిగిన యుటియఫ్ నెల్లూరు జిల్లా కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రభుత్వ స్కూళ్ళను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. యుటియఫ్ పిల్లల వైపు నుంచి ఆలోచించి కార్యక్రమాలు రూపొందించుకోవాలని సూచించారు.

ముఖ్యఅతిథిగా పాల్గొన్న యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రిగా నూతనంగా బాధ్యతలు తీసుకొన్న ఆదిమూలపు సురేష్‌కి అభినందనలు తెలిపారు. నూతన ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేయడం హర్షనీయమని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న దశలో పాఠశాలల్లో అన్ని ఖాళీలను మరియు ప్రమోషన్స్, డిఎస్‌సి అభ్యర్థుల ద్వారా భర్తీ చేయాలని కోరారు. పాఠశాలల్లో ఆన్‌లైన్ యాప్‌లు బోధనకు ఆటంకంగా మారాయని వాటిని రద్దు చేయుటకు చర్యలు తీసుకోవాలని, గత ప్రభుత్వంలాగా విద్యార్థులను, ఉపాధ్యాయులను విద్యకు సంబంధం లేని కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయవద్దని కోరారు.

పాఠశాలల అభివృద్ధికి ఉన్నత పాఠశాలల్లో ఇంటర్మీడియేట్ ప్రారంభించాలని జిల్లా స్థాయిలో అకడమిక్ విషయాలు పర్యవేక్షణలో ప్రత్యేకంగా డిఇఓ ఉండాలని ప్రతి నియోజకవర్గం స్థాయిలో ఒక డెప్యూటీ డిఇఓను ఏర్పాటు చేయాలని, గురుకులాలు, ఏపి మోడల్ స్కూల్స్, కెజిబివి పాఠశాలల్లో కాంట్రాక్టు ఉపాధ్యాయుల్ని రెగ్యులర్ పోస్టుల్లో తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

అమ్మఒడి పథకం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రమే అమలు చేయడం ద్వారా పేద ప్రజలకు న్యాయం చేయగలం. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో వసూలు చేస్తున్న అధిక ఫీజులను నియంత్రించడం ద్వారా ప్రజలపై ఉన్న భారం తొలగించాలని బాబురెడ్డి అన్నారు.

ఈ సమావేశంలో రాష్ట్ర సహాధ్యక్షులు బి.శ్రీదేవి, రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.శ్రీహరి పాల్గొని సందేశమిచ్చారు. జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టి జిల్లా ఉద్యమ కార్యకలాపాలను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు విజయకుమారి ఎం.సి.అచ్చయ్య, వి.వి.శేషులు, జిల్లా కార్యదర్శులు కుమారస్వామి, వేణుగోపాల్, నాగిరెడ్డి, శేఖర్, మాధవ, సుభాష్, రామమూర్తి, బాబు, హరిబాబు, మధు, రాష్ట్ర కౌన్సిలర్లు వాసుదేవరావు, పరంధామయ్య, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లక్ష్మి, జామావతి, మండల, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

### నూతన విద్యా విధానం ముసాయిదాపై చర్చా వేదిక



**నాయుడుపేట:** ప్రాంతీయ కార్యాలయంనందు జూన్ 22న నాయుడుపేట, ఒజిలి, డి.వి.సత్రం, పెళ్ళకూరు మండలాల ఆధ్వర్యంలో చర్చావేదిక జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి కె.శేఖర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. జిల్లా కార్యదర్శి ఎం.రామ మూర్తి రాష్ట్ర సీనియర్ నాయకులు సి.చంద్రశేఖర్, నాయుడుపేట, ఓజిలి, పెళ్ళకూరు అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సాయిమోహన్ రెడ్డి, సుబ్బారావు, ప్రభుదాసు, కె.వి.కృష్ణంరాజు, రమేష్, వాసు మరియు 80మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చర్చావేదికలో నూతన విద్యా విధానంలోని 19 అంశాలను సవరించిన మార్పులు చర్చిడము జరిగినది. ఉపాధ్యాయుల అభిప్రాయాలు క్రోడీకరించి మానవ వనరుల అభివృద్ధిశాఖ వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. ఈ సమావేశంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యం అభిప్రాయాలను వెళ్ళిబుచ్చారు.

**కడప జిల్లా**

## సిపిఎస్‌పై కాలయాపన కమిటీలు వద్దు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ మొదటి మంత్రివర్గ సమావేశంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ రద్దుచేస్తూ నిర్ణయం తీసుకోకుండా కాలయాపన కమిటీ వేయాలని నిర్ణయిం చడం లక్షా ఎనభైవేలమంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు నిరాశ కల్గించిందని, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ తెలిపారు. గత ప్రభుత్వం కూడ కమిటీవేసి చేతులు దులుపుకుందని కనుకనే సిపిఎస్ ఉద్యోగులు కొత్త ప్రభుత్వాన్ని ఎన్నుకొన్నారని, వారి విశ్వాసాన్ని వమ్ము చేయకుండా వెంటనే సిపిఎస్ రద్దు చేస్తూ ఉత్త ర్వులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

జూన్ 11న కడపలోని యుటియఫ్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ అమ్మఒడి పథకాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రమే వర్తించేవిధంగా పునరాలోచన చెయ్యాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వెయ్యాలని, అలాగే పాఠశాల గ్రాంట్లను సకాలంలో అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యస్.వి.సుబ్బ రాజు, యస్.జాబీర్, జిల్లా కార్యదర్శులు జె.మస్తానయ్య, రామాంజ నేయులు, రాష్ట్ర కౌన్సిలర్ గంగన్న, సిపిఎస్ జిల్లా కన్వీనర్ తుపాకుల మురళి, మండల నాయకులు యం.బాబు, అమర్‌జాన్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మఒడిని ప్రభుత్వ పాఠశాలలకే వర్తింపజేయాలి



**రాజంపేట టౌన్ :** అమ్మఒడి పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలకే వర్తింపజేయాలని యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.జాబీర్ ప్రభుత్వాన్ని కోరారు. రాజంపేటలో యుటియఫ్ జూన్ 22న కార్యాలయంలో నిర్వహించిన ప్రాంతీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. అమ్మఒడి పథకం ప్రభుత్వ పాఠశాలలకు వర్తింపజేస్తే పాఠశాలలు బలోపేతం కాగలవన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు అమ్మఒడి పథకాన్ని వర్తింపజేస్తే ప్రభుత్వ బడులు నిర్వీర్యం అవు తాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యేడాది చాలా పాఠశాలలకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు, యూనిఫాం రాలేదని వెంటనే మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. యుటియఫ్ నాయకులు ఎం.నాగేశ్వర్‌గౌడ్, డి.చెంగల్‌రాజు, వెంకటసుబ్బయ్య, బిల్లా హరిప్రసాద్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత తీర్చాలి

విద్యా సంవత్సరం ప్రారంభంలోనే సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరతను తీర్చాలనీ యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ డిమాండ్ చేశారు. కడపలోని యస్.వి.డిగ్రీ కాలేజీ ప్రాంగణంలో జరిగిన యుటియఫ్ జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశంలో మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించుటకు అర్హులైన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్ల ద్వారా సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత తీర్చాలనీ సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా 220 ప్రాథమిక ఉర్దూ పాఠశాలలను ప్రాథమికోన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేస్తూ స్కూల్ అసిస్టెంట్ పోస్టులు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసినప్పటికీ భర్తీకి నోచుకోలేదని ఆవేదనను వెలిబుచ్చారు.

పాఠశాల విద్యార్థులకు తగిన సంఖ్యలో పాఠ్య పుస్తకాలను, సమ దుస్తులను, పాఠశాల గ్రాంట్లను విద్యా సంవత్సరం ప్రారంభంలోనే అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. 10వ తరగతి ఫలితాలలో గణితంలో తక్కువ ఫలితాలు వచ్చాయని, గణిత ఉపా ధ్యాయులను బాధ్యులను చేస్తూ జారీచేసిన షోకాజ్ నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలనీ డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని "అక్షయపాత్ర ఫౌండేషన్"కు అప్పగించకుండా పాతవారిని కొనసాగించాలనీ కోరారు. ఉన్నతీకరించిన ఉన్నత పాఠశాలలకు ప్రధానోపాధ్యాయుల పోస్టు, స్కూల్ అసిస్టెంట్ పోస్టులు వెంటనే మంజూరు చేయాలని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నూతన విద్యా విధానం 2019 ముసాయిదా లోపభూయిష్టంగా ఉందని తెలిపారు. ఈ ముసాయిదా బడుగుల చదువుపై స్పష్టమైన నిర్మాణాత్మక సూచనలు లేవని, కామన్ స్కూల్ ప్రస్తావని లేదని, ప్రైవేట్ పాఠశాలల నియంత్రణపై స్పష్టత

లేదని, బడ్జెట్, పాలసీ, రాజకీయ విధానంపై స్పష్టత లేదని తెలిపారు.

ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.వి.సుబ్బరాజు, జాబీర్, సహాధ్యక్షులు బి.హరిప్రసాద్, ట్రెజరర్ డి.కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శులు పి.మహేష్ బాబు, వై.మస్తానయ్య, జె.రవికుమార్, శ్రీనివాసులు, శశిధర్‌కుమార్, రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిలర్ యం.విజయకుమార్, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

**'అమ్మఒడి' పేదలకా? పెద్దలకా?**

పేద పిల్లలు బడికి దూరం కాకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం 'అమ్మఒడి' పథకం తీసుకొచ్చిందని, కానీ ఈ పథకాన్ని ఆర్థిక స్థోమత ఉండి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలకు వర్తింప జేయడం సరైంది కాదని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ పేర్కొన్నారు. జూన్ 30న యుటియఫ్ జిల్లా కార్యాలయంలో ఆఫీస్ బేరర్ల సమావేశంలో మాట్లాడుతూ ఈ పథకానికి తెల్లరేషన్ కార్డు దారులు అర్హులుగా పేర్కొంటున్నదని, అయితే 50%కంటే అధికంగా భోగస్ తెల్లరేషన్‌కార్డు దారులున్నారని, శాస్త్రీయంగా సర్వే జరిపి భోగస్ కార్డులను తొలగించి, అర్హులైన వారిని గుర్తించిన తర్వాతే ఈ పథకాన్ని వర్తింపజేయాలనీ తెలియజేశారు. అమ్మఒడిని ప్రైవేట్‌కు వర్తింపజేయడం, ఇంటర్మీడియేట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం రద్దు చేయడం వంటి చర్యలు ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే విధంగా ఉన్నాయని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలు రూపురేఖలు మార్చుతామని ప్రభుత్వం నిర్ణయించడం మంచి పరిణామమని, అయితే ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలనీ, తరగతి గదులను నిర్మించాలనీ, ఖాళీగా వున్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలనీ, బడ్జెట్లో అధికంగా విద్యకు కేటాయింపులు చేయాలనీ కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యస్.వి.సుబ్బరాజు, యస్.జాబీర్, జిల్లా కార్యదర్శులు వై.రవికుమార్, చెంగల్ రాజు, రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిలర్ గంగన్న, సిపిఎస్ కన్వీనర్ తుపాకుల మురళి, ఆడిట్ కమిటీ కన్వీనర్ సి.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా

**అమ్మ ఒడి పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలకే వర్తింప చేయాలి**




**డోన్ :** యుటియఫ్ ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో డోనులోని కొత్తపేట ప్రాథమిక పాఠశాలలో మండల ఆఫీసు బేరర్ల సమావేశం మండల శాఖ అధ్యక్షులు రఘు నాయక్ అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కార్యదర్శి లతీఫ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న అమ్మఒడి పథకాన్ని కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినీ విద్యార్థులకు వర్తింప చేయాలని కోరారు. ఈ పథకాన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలో చదివే విద్యార్థులకు ఇద్దరికీ వర్తింపచేయడం వల్ల ప్రభుత్వ పాఠశాలలు మూత పడే ప్రమాదం ఉందన్నారు. కావున ఈ పథకం అమలు పైన ప్రభుత్వం మరొక్క సారి పరిశీలన చేసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేలా కృషి చేయాలన్నారు.

సమావేశంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి నరసింహా రెడ్డి గత ఎనిమిది నెలలుగా ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలు,సభలు సమావేశాలకు సంబంధించిన నివేదికను ప్రవేశ పెట్టారు.

సభ్యత్వ క్యాంపెయిన్ గురించి తెలియ చేశారు. సభ్యత్వ అనంతరం హైస్కూల్ మరియు కాంప్లెక్సు శాఖల నిర్మాణాలు చేయాలని తెలిపారు.

యుటియఫ్ జిల్లా సీనియర్ నాయకులు మాణిక్యం శెట్టి మాట్లాడుతూ సమావేశాలు నిర్వహించడం అత్యవసరం అని తెలిపారు. రాష్ట్ర మరియు జిల్లా శాఖల పిలుపు మేరకు ప్యాపిలి మండలం నుండి ఎక్కువ సంఖ్యలో హాజరవుతూ జిల్లాలోనే ప్యాపిలి మండల శాఖ అగ్ర భాగాన ఉంటుందని కొనియాడారు.

కార్యక్రమంలో మండల శాఖ గౌరవాధ్యక్షులు భజ్జన్న, సహాధ్యక్షులు లక్ష్మీ, జిల్లా కౌన్సిలర్లు అంజనప్ప, చంద్ర మోహన్, సురేంద్ర, హుస్సేన్ బాష, మూర్తి, జయరాముడు తదితరులు పాల్గొన్నారు.

**అమ్మఒడి ప్రభుత్వ పాఠశాలలకే వర్తింపజేయాలి**



**ఎమ్మిగనూర్ :** అమ్మఒడి పథకం ప్రభుత్వ పాఠశాలలకే వర్తింప జేస్తే ఆయా పాఠశాలలు మరింత బలోపేతమయ్యే అవకాశం వుందని యుటియఫ్ జిల్లా అధ్యక్షులు జె.యల్లప్ప అన్నారు. ఎమ్మిగనూర్ యుటియఫ్ కార్యాలయంలో అమ్మఒడి కరపత్రాలను విడుదల చేశారు. అమ్మఒడి పథకం ప్రైవేట్‌కు వర్తింపజేయవద్దని కోరారు. పథకానికి సంబంధించిన విధివిధానాలు సత్వరం విడుదలచేసి తల్లి దండ్రులను చైతన్యపరిచి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు మల్లారి నాగరాజు, రాఘవేంద్ర, లక్ష్మన్న, నల్లారెడ్డి, రామాంజనేయులు, రవికుమార్, ఖయ్యూం, చిన్న యల్లప్ప, యం.నాగరాజు, నాగేశ్వరరావు, దానమయ్య, సుధాకర్, నాగర్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకడబూరు :



ప్రభుత్వం అమ్మఒడి పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే వర్తింపజేయాలని యుటియఫ్ జిల్లా నాయకుడు కౌలన్న, మండల ప్రధానకార్యదర్శి రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో, కల్లుకుంటలోని ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మఒడి పథకం ప్రైవేట్ పాఠశాలలకు వర్తింపజేయడం వల్ల ప్రభుత్వ పాఠశాలలు మూతపడే అవకాశం ఉందన్నారు. అమ్మఒడి పథకంపై ప్రభుత్వం మరోసారి ఆలోచించి మంచి నిర్ణయం తీసుకో లన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకరయ్య, మల్లికార్జున, చంద్రకళ, సునీత, సువర్ణ, పరమేష్, సురేష్, రఫీక్, ఆంజనేయులు, వీరేష్, పేక్షావలి, నటరాజు, భూలక్ష్మి, జయలక్ష్మి, విజయ, లలిత, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### స్టడీ సర్కిల్ సమావేశం

**ప్యాపిలి :** యుటియఫ్ ప్యాపిలి మండలశాఖ ఆధ్వర్యంలో డోన్ లోని కొత్తపేట ప్రాథమిక పాఠశాలయందు మండలశాఖ అధ్యక్షులు రఘునాయక్ అధ్యక్షతన నూతన విద్యావిధానం-2019 అనే అంశం పైన స్టడీ సర్కిల్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి లతీఫ్ హాజరయ్యారు.

కార్యక్రమంలో ప్రధాన వక్తగా సర్వజ్ఞ మూర్తి వ్యహరించి మాట్లాడుతూ ప్రస్తుత విద్యా విధానం గురించి మరియు కొఠారి కమీషన్, జాతీయ విద్యా విధానం గురించి కూలంకషంగా వివరించారు. ప్రస్తుత విద్యా విధానంలోని లోటు పాట్ల గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి నరసింహారెడ్డి, జిల్లా కౌన్సిలర్లు అంజనప్ప, చంద్రమోమన్, నరసింహారావు, జయ రాముడు, సహాధ్యక్షురాలు లక్ష్మి, లక్ష్మినారాయణమ్మ, హుస్సేన్ బాష తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకే పరిమితం చేయాలి

**కర్నూలు కార్పొరేషన్ :** నూతన రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నవరత్నాల్లోని అమ్మఒడి పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలకు చదివే పేద పిల్లలకు మాత్రమే వర్తిస్తూ చర్యలు తీసుకోవాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. కర్నూలు కార్మిక కర్షక భవనంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు జె.యల్లప్ప అధ్యక్షతన జరిగిన యుటియఫ్ జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. కె.సురశ్‌కుమార్ మాట్లాడుతూ అత్యంత పేదలు మాత్రమే తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపుతున్నారని పేర్కొన్నారు. వారికి మాత్రమే పథకం వర్తించడం వల్ల దాని ఉద్దేశ్యం నెరవేరుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతమైనప్పుడే సమాజానికి, పేద వర్గాలకు న్యాయం జరుగుతుందని చెప్పారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నాగమణి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని ఇప్పటికే విఫలమైన అక్షయ పాత్రకు అప్పజెప్పడం సరైందికాదని అన్నారు. దీనివల్ల విద్యార్థులు నష్టపోవడమే కాక పేదలు ఉపాధి కోల్పోతారని చెప్పారు. సీనియర్ రాష్ట్ర నాయకులు ఎన్.నరసింహులు మాట్లాడుతూ విధులు సక్రమంగా నిర్వహిస్తూ సంఘం అభివృద్ధికి పాటుపడాలని అన్నారు.

జిల్లా ప్రధానకార్యదర్శి జె.సుధాకర్ మాట్లాడుతూ వెంటనే ప్రభుత్వం పిఆర్‌సి అమలు, సిపిఎస్ రద్దుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా నాయకులు ఎఎండి రఫీక్, ఎస్.ఎం.జయరాజు, జి.హేమంత్, ఎ.టి.తిమ్మన్న, ఎన్ఎస్ బాబు, ఎస్.అబ్దుల్ లతీఫ్, ఎస్.జాకీర్ హుస్సేన్, ముర్తుజా వలి, కె.ఎం. యెహూషువా, కె.సత్యప్రకాశం, టి.ఖాసిం, ఎన్.శాంతిప్రియ, ఎం. వెంకటేశ్వర్లు, పి.ప్రసాద్, శేఖర్ నాయక్, నవీన్ పాఠీ యాదవ్, ఎం.నాగరాజు, కృష్ణవేణి పాల్గొన్నారు.

### కార్మికులకు వేతనాలు చెల్లించండి

జిల్లాలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు 2017 డిసెంబర్ నుంచి నేటివరకు జీతాలు ఇవ్వలేదని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్ అన్నారు. యుటియఫ్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు జె.యల్లప్ప ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ కార్మికులకు 18 నెలల నుంచి వేతనాలు ఇవ్వలేదని, ఇప్పటికైనా ప్రభుత్వం వేతనాలు మంజూరు చేయాలని కోరారు.

జిల్లా ప్రధానకార్యదర్శి జె.సుధాకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల మెడికల్ బిల్లులు డిఇఓ కార్యాలయంలో ఏళ్లతరబడి పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎం.జయరాజు, రవి కుమార్, హేమంత్, కృష్ణమూర్తి, నవీన్ పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా

### నూతన ప్రభుత్వానికి శుభాకాంక్షలు

యుటియఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం ఉపాధ్యాయ భవన్‌నందు జూన్ 8న జిల్లా అధ్యక్షులు యం.సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శులు జిలాన్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ముఖ్యమంత్రి జగన్‌కి యుటియఫ్ జిల్లా శాఖ పక్షాన అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ప్రభుత్వం ప్రారంభిస్తున్న బడిబాట కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పిల్లలను బడిలో చేర్పించి, పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. పాఠశాలలు తెరిచేలోగా అన్ని టైటిల్స్ ఉచిత పాఠ్యపుస్తకాలు మండల కేంద్రానికి కాకుండా పాఠశాలల వద్దకు చేర్చాలని, అన్ని రకాల గ్రాంట్స్ విద్యా సంవత్సర చివరలో కాకుండా విద్యా సంవత్సరం ప్రారంభం లోనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిఫైడ్ టీచర్లు, అన్ని వసతులు వుండగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు దండగ అన్నారు.

అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.సుధాకర్, ఎస్.వి.వి. రమణయ్యలు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని స్థానికులకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ను రద్దు చేయాలన్నారు. అలాగే యుటియఫ్ సభ్యత్వ, జనరల్ ఫండ్ క్యాంపెయిన్‌లు పూర్తిచేసి జిల్లాలో అన్ని మండలాల్లో శాఖలు ప్రారంభిం చాలన్నారు.

సీనియర్ నాయకులు సి.కె.నాగేంద్రబాబు, సహాధ్యక్షులు గోవింద రాజులు మాట్లాడుతూ అన్ని మండల శాఖలు కోటా మేరకు సభ్యత్వాలను పూర్తి చేయాలని, సంఘ పటిష్ఠతకై తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. నూతన ప్రభుత్వం విద్యా సంక్షేమ నిర్ణయాలు తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో సరళ, సాయినాథ్‌బాబు, నాగేంద్ర, ప్రమీళ, అనిల్‌కుమార్, దేవేంద్రమ్మ, ఈశ్వరయ్య, కోటేశ్వరప్ప, కొండప్ప, హెన్రీ, రాజేంద్ర, సుబ్బరాయుడు, అర్జున్, సిద్ధన్న, ఆంజనేయులు, గోపాల్, మాలింగప్ప, నరసింహప్ప, భూతన్న తదితరుల ఆధ్వర్యంలో 100మంది నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**అమ్మఒడిని ప్రైవేట్, కార్పోరేట్లకు అమలు చేయడంపై పునరాలోచించాలి**



యుటియఫ్ జోనల్ సమావేశం జిల్లా కార్యాలయంనందు జూన్ 24న సరళ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఎలాంటి ప్రణాళిక ప్రకటించకుండా ప్రైవేట్ పాఠశాలల్లో 'అమ్మఒడి' పథకం అమలు చేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వ పునరాలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంట్ ఈ సంవత్సరం బాగా పెరిగింది. నమోదు పెరిగినదానికి తగినట్లు పాఠశాలలను ఆధునీకరించడం, మౌలిక వసతులు కల్పించడం, అదనపు తరగతులు నిర్మించడం, ఉపాధ్యాయులను నియమించడం లాంటి చర్యలు చేపడితే ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజలకు మరింత నమ్మకం కలుగుతుంది. దీనిపై ప్రణాళిక ప్రకటించాలన్నారు.

జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి.వి. రమణయ్య మాట్లాడుతూ మరో వైపు అమ్మఒడి పథకంతోపాటు 25% విద్యార్థులను ప్రైవేట్ స్కూలుకు చేర్చడం చేస్తే అది కార్పోరేట్‌లకు లాభమే చేకూరుతుంది. విద్యార్థుల తల్లిదండ్రులకు లాభం లేకపోగా మరింత భారంగా మారుతుంది. అమ్మఒడి నిర్ణయాన్ని పున:పరిశీలించి ప్రభుత్వ పాఠశాలలకే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

కోశాధికారి సాయినాధ్ బాబు, ఆడిట్ కన్వీనర్ అనిల్‌కుమార్, కార్యదర్శులు ప్రమీళ, దేవేంద్రమ్మ, నాయకులు నాయుడు, చంద్రా రెడ్డి, హెన్రీ, ఖాన్, రాజు, చంద్రమోహన్, జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.

**ప్రాంతీయ సమావేశాలు**

అనంతపురం జిల్లా 5 కేంద్రాల్లో ప్రాంతీయ సమావేశాలు ఏర్పాటు చేసి సంఘము చేసిన పోరాటాలు, సమస్యల సాధనకు, జిల్లా కేంద్రంలో సంఘం చేపట్టిన కార్యక్రమాలను భవిష్యత్తు కర్తవ్యాలలో ముఖ్యంగా సభ్యత్వం, జనరల్ ఫండ్ జులై 15లోగా పూర్తి చేయాలని, ఐక్యఉపాధ్యాయ, స్టడీసర్కిల్, శిక్షణా తరగతులు తదితర అంశాలు గూర్చి తెలియజేయడమైనది.

**మడకశిర, కళ్యాణదుర్గం :** మడకశిర, కళ్యాణదుర్గం ప్రాంతీయ సమావేశాలకు రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్, జిల్లా అధ్యక్షులు యం.సుధాకర్, కార్యదర్శి నాగేంద్ర, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య, అర్జున్, మాలింగప్ప, నరసింహుల ఆధ్వర్యంలో ఆయా ప్రాంత ప్రిన్సిపాల్ ఆఫీస్ బేరర్ల హాజరవ్వడం జరిగింది.

**పెనుకొండ, హిందూపురం :** పెనుకొండ, హిందూపురం ప్రాంతీయ సమావేశాలకు జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి.వి. రమణయ్య, ఆడిట్ కన్వీనర్ అనిల్‌కుమార్, రమేష్, సుధాకర్, జిల్లా కార్యదర్శులు అశ్వతప్ప, ఓబులేసు, నాయకులు మోహన్, సుల్తాన్, గంగిరెడ్డిలు హాజరైనారు. ఈ సమావేశంలో ఆయా ప్రాంత నాయకులు పాల్గొన్నారు.

**రాయదుర్గం :** రాయదుర్గం ప్రాంతీయ సమావేశంనకు జిల్లా కోశాధికారి సాయినాథ్‌బాబు, జిల్లా సహాధ్యక్షులు గోవిందరాజులు, జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ కోటేశ్వరప్ప తదితరులు హాజరై సమావేశం నిర్వహించడమైనది.

**రాష్ట్ర బడ్జెట్‌లో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలి**



జిల్లా కార్యదర్శివర్గ సమావేశం జూన్ 30న యుటియఫ్ జిల్లా కార్యాలయంలో అధ్యక్షులు యం.సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ పాఠశాల విద్యారంగంలో పాఠశాలలన్నింటికి మౌలిక వసతులు కల్పించి అన్ని హంగులతో అభివృద్ధిపరచి ఉపాధ్యాయ పోస్టులన్నింటిని భర్తీచేసి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపట్ల విశ్వాసం కలిగించేలా చూడాలని, అప్‌గ్రేడెడ్ ఉన్నత పాఠశాలలకు గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయుల పోస్టులు, అప్‌గ్రేడ్ అయిన ఉర్దూ పాఠశాలలకు ఉర్దూ పోస్టులు మంజూరు చేయాలని, ఉపాధ్యాయ బదిలీలు చేపట్టి డిఎస్‌సి ద్వారా ఎంపికయిన ఉపాధ్యాయులను పాఠశాలల్లో నియమించాలని, ముఖ్యమంత్రిగారు ప్రకటించినట్లు అన్ని పాఠశాలల్లో మౌలిక వసతుల ఏర్పాటుకు బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.సుధాకర్, ఎస్.వి.వి. రమణయ్యలు మాట్లాడుతూ ఉన్నత పాఠశాలలకు స్వీపర్లు, వాచ్‌మెన్‌లను నియమించాలని, ఉన్నత పాఠశాలల్లో ల్యాబ్, లైబ్రరీ సౌకర్యాలు కల్పించాలని, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్స్‌ని నియమించాలని, ఉపాధ్యాయులకు బోధనేతర పనులు, ఆన్‌లైన్ యాప్‌లు అప్‌డేషన్ పనులు పూర్తిగా తొలగించి స్వేచ్ఛగా పాఠాలు బోధించేందుకు అవకాశం కల్పించాలని, స్పష్టమైన పటిష్ఠమైన పరీక్షా విధానం నిర్ణయించి అమలు చేయాలన్నారు,..

సీనియర్ నాయకులు సి.కె.నాగేంద్రబాబు మాట్లాడుతూ ఉన్నత పాఠశాలల్లో ఇంటర్మీడియేట్ తరగతులు ప్రారంభించాలని, పాఠశాలల పర్యవేక్షణ కొరకు అసెంబ్లీ నియోజకవర్గం స్థాయిలో ఒక డిప్యూటీ డిఇఓ పోస్టును కేటాయించాలని, అన్ని ఎంఇఓ, డిప్యూటీ డిఇఓ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో కార్యదర్శుల నాగేంద్ర, ప్రమీళ, ఆడిట్ కన్వీనర్ అనిల్‌కుమార్, వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ కోటీశ్వరప్ప, దేవేంద్రమ్మలు పాల్గొన్నారు.

# సమస్యలపై ప్రాతినిధ్యాలు

### పశ్చిమగోదావరి జిల్లా

**స్కూల్ అసిస్టెంట్ తెలుగు, హిందీలకు పదోన్నతులు చేపట్టాలి**



ప్రభుత్వం ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని జిఓ విడుదల చేసింది. దానిలో భాగంగా స్కూల్ అసిస్టెంట్ అన్ని కేడర్లకు ప్రమోషన్లు ఇస్తున్నప్పటికీ తెలుగు, హిందీ సబ్జెక్టులకు ప్రమోషన్స్ ఇవ్వడం లేదని, అప్‌గ్రేడ్ అయినటువంటి అన్ని తెలుగు, హిందీ స్కూల్ అసిస్టెంట్‌కు అర్హత కలిగినటువంటి వారికి ప్రమోషన్లు ఇవ్వాలని, సీనియార్టీ లిస్టులో ఉన్నటువంటి తప్పిదాలు సవరించాలని, ప్రమోషన్లు పారదర్శకంగా జరపాలని యుటియఫ్ జిల్లా శాఖ పక్షాన డిఇఓ సి.వి.రేణుకకి ప్రాతినిధ్యం చేశారు. ప్రాతినిధ్యం చేసిన వారిలో యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.జయకర్, బి.గోపిమూర్తి ఉన్నారు.

### కృష్ణా జిల్లా

**సీనియారిటీ జాబితా వెంటనే విడుదల చేయాలి**



ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్, కృష్ణాజిల్లా శాఖ జూన్ 11న కృష్ణా- గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు గారితో, జిల్లా విద్యాశాఖాధికారిని కలిసి వివిధ సమస్యలను ప్రాతినిధ్యం చేసారు.

సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల సీనియారిటీ లిస్టులను వెంటనే ఫైనల్ చేసి విడుదల చేయాలనీ,

తెలుగు హిందీ స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్స్ కొరకు కోర్టు ఉత్తర్వులు ఓఎ నెం. 317/2018 ననుసరించి ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలనీ,

2018 నవంబరు నుంచి 2019 ఫిబ్రవరి వరకూ జిల్లా విద్యాశాఖాధికారి వారిఉత్తర్వుల మేరకు పదవ తరగతి విద్యార్థులకు ప్రభుత్వ సెలవుల్లో అదనపు తరగతులు నిర్వహించిన ఉపాధ్యాయులకు కాంపెన్సేటరీ క్యాజువల్ సెలవు ( సిసిఎల్) లను మంజూరు చేయాలని, జి.కొండూరు, పామర్రు మండల విద్యాశాఖాధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. గత జూన్ నెలలో 'నవనిర్మాణ దీక్ష' సందర్భముగా వేసవి సెలవుల్లో అదనపు విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సంపాదిత సెలవు మంజూరు చేయాలని కోరారు.

జిల్లా విద్యాశాఖాధికారి సమస్యలపై సానుకూలంగా స్పందించారు. జిల్లాలోని ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాను విడుదలచేస్తానని, ప్రమోషన్స్, షెడ్యూల్స్‌ను త్వరలో ప్రకటిస్తానని యుటిఎఫ్ నాయకులకు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు జె.లెనిన్ బాబు, ఎస్.పి.మనోహర్ కుమార్, రాష్ట్రకార్యదర్శి ఎ.కృష్ణసుందర రావు, జిల్లా కార్యదర్శులు డి.వెంకటేశ్వరరావు, ఎ.సుందరయ్య, ఆర్.వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెఎ ఉమా మహేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు టి.వి.రఘుకాంత్, ఆగిరిపల్లి మండలశాఖ అధ్యక్షులు జ్ఞాన సుందరం,జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎం. ఆగస్టీన్ , జె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### గుంటూరు జిల్లా

**గదుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి**



యడ్లపాడు మండలం, యడ్లపాడు గ్రామంలోని ఎర్రచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గదులను నిర్మించాలని యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.డి.గౌస్, కె.నాగమల్లేశ్వర రావు, ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావుతో కలిసి జిల్లా విద్యాశాఖాధికారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది.

యడ్లపాడులోని ఎర్రచెరువు ప్రాథమికోన్నత పాఠశాల 2017లో ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ అయిందని, తాత్కాలికంగా గ్రామ కమిటీ గత సంవత్సరం కొన్ని గదులను అద్దెకు తీసుకొని పాఠశాల నడిపారని అన్నారు. పాఠశాలకు స్థలం కూడాలేని పరిస్థితి ఉంద న్నారు. విద్యాశాఖ వెంటనే స్పందించి భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారికి యుటియఫ్ నాయకులు మెమోరాండం ఇచ్చారు.

**మోడల్ స్కూల్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి**

ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని ఏపిఎంఎస్‌టిఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.హేమలత, ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు, ఇతర మోడల్ స్కూల్ టీచర్స్ నాయకులు జూన్ 18న జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.ఎస్.గంగా భవానికి వినతిపత్రం అందజేశారు.

డిఇఓను కలిసినవారిలో మోడల్ స్కూల్ టీచర్స్ నాయకులు కరిముల్లా, నాగూర్‌వలి, సుధాకర్, యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి గౌస్, కె.నాగమల్లేశ్వరరావు ఉన్నారు.

### భవిష్యనిధి ఖాతాలు వెంటనే అప్‌డేట్ చేయాలి



జిల్లా ప్రజాపరిషత్ భవిష్యనిధి ఖాతాలు వెంటనే అప్‌డేట్ చేయాలని ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు, యుటియఫ్ జిల్లా నాయకులు జెడ్‌పి సిఇఓ కె.యస్.సూర్యప్రకాష్‌ను కలిసి మెమోరాండం అందించారు.

ఉపాధ్యాయుల భవిష్యనిధికోసం మినహాయించిన మొత్తం 2018 ఏప్రిల్ నెలనుండి వారి ఖాతాల్లో నమోదు కావడం లేదని, దానితో లోన్ల కోసం దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులు, పదవీ విరమణ చేసిన వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సిఎఫ్ఎంఎస్ విధానం కారణంగా ఈ సమస్య ఎదురవుతుందని అధికారులు చెబుతున్నట్లుగా, తక్షణం ఈ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని యుటియఫ్ నాయకులు సిఇఓకు విజ్ఞాపన పత్రం అందజేశారు.

డిప్యూటీ సిఇఓ మేరీ కమలమ్మ కూడా పాల్గొన్నారు. సిఇఓను కలిసిన వారిలో యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎండి గౌస్, కె.నాగమల్లేశ్వరరావు, కోశాధికారి ఎన్.వి.జగదీష్ కుమార్, జిల్లా కార్యదర్శులు ఎండి షకీలాబేగం, జి.వెంకటేశ్వర్లు, ఆడిట్ కమిటీ సభ్యులు కె.ప్రభూజీ, సీనియర్ నాయకులు కె.విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు పూర్తిస్థాయిలో అందించాలి

జిల్లాలో పాఠశాలలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలమీద యుటియఫ్ గుంటూరు జిల్లా కమిటీ తరపున జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.డి.గౌస్, కె.నాగమల్లేశ్వరరావు జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.ఎస్.గంగభవానీని కలిసి ప్రాతినిధ్యం చేశారు.

- పాఠశాలలు పున:ప్రారంభమైన 15 రోజులు దాటినా పుస్తకాలు ఇంకా 20 నుంచి 30 శాతం వరకు రాలేదని, హైస్కూల్స్‌లో ఈ కొరత బాగా ఇబ్బందికరంగా వుందని తక్షణం పుస్తకాలు సరఫరా చేయాలని కోరారు.
- ఉర్దూ మీడియం పాఠశాలలకు కనీసం తెలుగు వాచకం ఒకటైనా అందించాలని
- ఎన్నికలకు ముందు పంపిణీకి సిద్ధంగా ఉన్న సైకిళ్ళను ఆడ పిల్లలకు తక్షణం పంపిణీ చేయాలని
- జిల్లా వ్యాప్తంగా అనేక పాఠశాలల్లో పిల్లల సంఖ్య గణనీయంగా పెరిగినందున ఆయా పాఠశాలలకు అదనపు ఉపాధ్యాయులను కేటాయించాలని లేదా కనీసం విద్యా వాలంటీర్లనైనా నియమించాలని
- ఎస్‌సి, ఎస్‌టి అన్‌ట్రైన్డ్ టీచర్స్‌కు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇస్తూ ప్రభుత్వం ఇచ్చిన ప్రోసీడింగ్స్ వెంటనే అమలు చేయాలని కోరారు.

**కడప జిల్లా**

### సమస్యల పరిష్కారానికి స్పందించిన డిఇఓ



ఉపాధ్యాయుల పలు సమస్యలపై జూన్ 14న జిల్లా విద్యాశాఖాధికారినికి ప్రాతినిధ్యం చేసి పోరాటానికి పిలుపునివ్వగా డిఇఓ చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యస్.వి.సుబ్బరాజు, జాబీర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు బి.హరిప్రసాద్, సిపిఎస్ కన్వీనర్ తుపాకుల మురళి, జిల్లా కార్యదర్శులు పి.మహేష్‌బాబు, వై.రవికుమార్, ఎస్.రామాంజనేయులు, దావుద్దీన్, ఆడిట్ కమిటీ కన్వీనర్ సి.వి.రమణ వున్నారు.

**కర్నూలు జిల్లా**

### పదోన్నతులు పారదర్శకంగా నిర్వహించాలి



ప్రస్తుతం ప్రభుత్వం తలపెట్టిన ఉపాధ్యాయుల పదోన్నతులను పారదర్శకంగా నిర్వహించాలని యుటియఫ్ నాయకులు ఏడి ని కోరారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్ మాట్లాడుతూ విద్యాశాఖ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం పదోన్నతుల జాబితాను ప్రకటించాలని ఎప్పటికప్పుడు ఉపాధ్యాయుల అభ్యంతరాలు, మార్పులు చేర్పులకు సంబంధించి విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. అన్ని రకాల సబ్జెక్టుల ఖాళీల వివరాలు ప్రకటించేటప్పుడు బ్యాక్‌లాగ్ ఖాళీల జాబితాను ప్రత్యేకంగా చూపించాలని, ఐఈడిఎస్ఎస్, సహిత విద్యకు చెందిన ప్రత్యేక స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు అర్హత కలిగిన ఉపాధ్యాయులకు షెడ్యూల్‌లో పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జె.యల్లప్ప, జె.సుధాకర్, సహాధ్యక్షులు ఎస్ఎం జయరాజ్, జి.హనుమంతు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా

### జిల్లా పరిషత్‌లోని సమస్యలను వెంటనే పరిష్కరించాలి



జిల్లా పరిషత్‌లోని వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యుటియఫ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ చైర్మన్ నాగరాజు, సిఇఓకు జూన్ 11న వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ సిఎఫ్ఎంఎస్ ద్వారా జీతాలు అందుతున్న ఏప్రిల్ 18న నుంచి వివిధ మండలాల ఉన్నత పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయుల జీతాల నుండి మినహాయించిన పిఎఫ్ చందా మొత్తాలు వారి పిఎఫ్ వ్యక్తిగత ఖాతాలోకి జమకావడం లేదని దీనివల్ల పిఎఫ్ లోన్స్ తీసుకునే సందర్భంలో సమస్యలు వస్తున్నాయని, అలాగే పిఎఫ్ పార్ట్‌ఫైనల్, టెంపరరీ లోన్స్ తీసుకొనే సందర్భంలో శాంక్షన్‌లో చాలా జాప్యం చేస్తున్నారని, ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాల లకు స్వీపర్ మరియు వాచ్‌మెన్‌లను నియమించాలన్నారు.

జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి.వి.రమణయ్య మాట్లాడుతూ 2018-19 విద్యా సంవత్సరంలో 10వ తరగతి ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను సన్మా నించాలని, అలాగే 10/10 జిపిఏ సాధించిన విద్యార్థులకు అభినందన సభను జిల్లా పరిషత్ అధికారులే ఏర్పాటు చేయాలని కోరారు.

జిల్లా కార్యదర్శి సి.కె.నాగేంద్రబాబు, ఆడిట్ కన్వీనర్ అనిల్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ కోటేశ్వరప్పలు మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షాన యుటియఫ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

జెడ్పీ చైర్మన్ నాగరాజు మాట్లాడుతూ పై సమస్యలన్నీ పరిష్కరించ డానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చంద్రమోహన్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించాలి, గ్రాంట్లు విడుదల చేయాలి



సర్వశిక్షా అభియాన్‌లోని సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎస్ఏ, ఏఎంఓ జయచంద్రనాయుడుకి యుటియఫ్ జిల్లా శాఖ పక్షాన జూన్ 14న వినతిపత్రం ఇవ్వడమైనది.

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ 2017-18 విద్యా సం॥లో జిల్లాలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సొంత డబ్బులతో కొనుగోలు చేసిన గ్యాస్ సిలండర్ల డబ్బులను వెంటనే మంజూరు చేయాలని, పిల్లల సంఖ్య ఎక్కువుగా వున్న చాలా పాఠశాలలకు అదనపు తరగతి గదులు, త్రాగడానికి నీరు, మరుగు దొడ్లు శాంక్షన్ చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.సుధాకర్, ఎస్.వి.వి. రమణయ్య, కోశాధికారి సాయినాథ్‌బాబు, కార్యదర్శులు నాగేంద్ర, అనిల్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఏఎంఓ జయచంద్ర నాయుడు మాట్లాడుతూ పి.ఓ దృష్టికి సమస్యలు తీసుకెళ్లి పరిష్కరింప చేస్తామన్నారు.

### ఏపిజిఎల్ఐ ఋణాలను వెంటనే మంజూరు చేయాలి



యుటియఫ్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భీమా సంస్థ (ఏపిజిఎల్ఐసి) ఉపసంచాలకులు శ్రీనివాస్‌కి ఏపిజిఎల్ఐ లోని అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని జూన్ 15న వినతి పత్రము ఇవ్వడమైనది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్, జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి.వి.రమణయ్య, జిల్లా కార్యదర్శులు నాగేంద్ర, ప్రమీళ, ఆడిట్ కన్వీనర్ అనిల్‌కుమార్, కోటేశ్వరప్ప పాల్గొన్నారు.

### "అమ్మఒడి"ని ప్రభుత్వ బడిలో చదివే పిల్లలకే వర్తింపజేయాలి



అనంతపురం జిల్లా పెనుకొండలో యుటియఫ్ జిల్లా నాయకులు మరియు పెనుకొండ స్థానిక నాయకులతో కలిసి బిసి సంక్షేమ శాఖా మంత్రి శంకరనారాయణకి "ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకే అమ్మఒడి పథకాన్ని వర్తింపచేయాలని"వినతి పత్రము ఇవ్వడమైనది. మంత్రి మాట్లాడుతూ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్తామన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యం.సుధాకర్, ఎస్.వి.వి. రమణయ్య, జిల్లా కార్యదర్శులు నాగేంద్ర, అనిల్‌కుమార్, పెనుకొండ నాయకులు రమేష్, సుధాకర్, నరేష్, నారాయణ, ఓబులేసు, ఉపేంద్ర పాల్గొన్నారు.

# మధ్యంతర కౌన్సిల్ సమావేశాలు

## శ్రీకాకుళం జిల్లా

### "అమ్మఒడి" పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలకు వర్తింపజేయాలి



యుటియఫ్ శ్రీకాకుళం జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం యుటియఫ్ జిల్లా కార్యాలయం శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పొందూరు అప్పారావు అధ్యక్షతన జూన్ 11న జరిగింది.

జిల్లా ప్రధానకార్యదర్శి రెడ్డి మోహనరావు గత 6 నెలల కాలంలో చేసిన యుటియఫ్ కార్యక్రమాలను సమీక్షించి, కర్తవ్యాలను ప్రతి పాదించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ ప్రసంగిస్తూ 'అమ్మఒడి' పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలకే వర్తింపజేయాలని, లేకపోతే ప్రభుత్వ విద్యారంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం వుందన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయ, నయాప్రయాస్ లాంటి ధార్మిక, స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పిన నాసిరకమైన, పాడైన ఆహార పదార్థాలు పాఠశాలలకు పంపిణీ జరిగి విద్యార్థులు ఆకలితో అల్లాడుతున్న పరిస్థితి చాలా జిల్లాల్లో వుందని, కావున మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రస్తుతం నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులతో కొనసాగిం చాలని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను కమిటీలతో కాలయాపన చేయకుండా సత్వరం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం బదిలీలు, ప్రమోషన్లు, డిఎస్‌సి నియామకాలు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ప్రసంగిస్తూ ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, విద్యా ర్థులందరికీ అన్ని సబ్జెక్టుల, మీడియంల పాఠ్యపుస్తకాలు వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్, గిరిజన సంక్షేమ, ఎయిడెడ్, కెజిబివి, మోడల్ స్కూల్స్ పాఠశాలల, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, కెజిబివి సిబ్బంది సర్వీస్ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో యుటియఫ్ సీనియర్ నాయకులు కె.కామేశ్వర రావు సంతాప తీర్మానం ప్రవేశపెడుతూ జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత, గిరీష్‌కర్నాడ్ సాహితీవేత్త రామతీర్థ మరణానికి సంతాప తీర్మానం ప్రవేశ పెట్టారు. జిల్లా కోశాధికారి బమ్మిడి శ్రీరామమూర్తి ఆర్థిక నివేదికను, జిల్లా సహాధ్యక్షులు బి.ధనలక్ష్మి మహిళా నివేదికను ప్రవేశపెట్టారు.

సమావేశంలో యుటియఫ్ ఆడిట్ కమిటీ రాష్ట్ర సభ్యులు ఎస్. కిశోర్‌కుమార్, యుటియఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు చౌదరి రవీంద్ర, పి.ధర్మారావు, దండు ప్రకాశరావు, జిల్లా గౌరవాధ్యక్షులు ఆరిక భాస్కర రావు, జిల్లా సహాధ్యక్షులు లండ బాబూరావు, యుటియఫ్ జిల్లా కార్యదర్శులు కె.వి.శ్రీరామమూర్తి, వై.ఉమాశంకర్, పి.వాసు, పి. సూర్యప్రకాశరావు, ఎం.పైడిరాజు, బి.రవికుమార్, టి.వైకుంఠరావు, జి.శ్రీరంగనాయకులు, కె.కృష్ణారావు, జి.శారద, రాష్ట్ర కౌన్సిలర్స్ ఎస్.చంద్రశేఖర్, బి.చిట్టిబాబు, ఎల్.శ్రీనివాసరావు, ఆర్.దమయంతి తదితరులు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా

### పాఠశాలలను దత్తత తీసుకుని అభివృద్ధి చేయాలి



మండలానికి ఒక పాఠశాలను దత్తత తీసుకుని అభివృద్ధి చేసి సమాజానికి ఆదర్శంగా నిలవాలని యుటియఫ్ శ్రేణులకు ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఇళ్ళ వెంకటేశ్వరరావు (ఐ.వి.) పిలుపునిచ్చారు. జూన్ 10వ తేదీన కాకినాడ సూర్యకళామందిర్ నందు జరిగిన యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ మధ్యంతర కౌన్సిల్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందివ్వడానికి ఉపాధ్యా యులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. త్వరలో జరగబోయే శాసన మండలి సమావేశాలలో ప్రజా సమస్యలపై గళమెత్తుతానని అన్నారు.

ఈ సమావేశంలో స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్‌ఐ) జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారి మాట్లాడుతూ నూతన విద్యా విధానం-2019 ముసాయిదాను పూర్తి స్థాయిలో చర్చించి, ఉన్న లోపాలను సవరించిన తరువాతే అమలు చేయాలని కోరారు.

యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.యస్.యస్.ప్రసాద్ మాట్లాడుతూ సంఘ నిర్మాణానికి అత్యంత కీలకమైన క్యాంపెయిన్స్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర కమిటీ నూతన ప్రభుత్వంతో ప్రాతినిధ్యం చేస్తుందన్నారు. యుటియఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు, సీనియర్ నాయకులు సిహెచ్.సత్యనారాయణరాజు తదితరులు మాట్లాడారు. కౌన్సిల్ సమావేశం ప్రారంభంలో సీనియర్ నాయకులు పూర్వ జిల్లా ఉపాధ్యక్షులు ఐ.భాగయ్యశాస్త్రి గారి సంస్మరణ సభ జరిగింది.

కౌన్సిల్ సమావేశానికి యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ అధ్యక్షులు డి.వి.రాఘవులు అధ్యక్షత వహించారు. కార్యదర్శి నివేదికను జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు, ఆర్థిక నివేదికను ఎన్.గోవిందరాజులు, కోశాధికారి డి.యస్.నాగేశ్వరరావు, ఐక్య ఉపాధ్యాయ పత్రిక నివేదికను పత్రిక జిల్లా కన్వీనర్ ఐ.ప్రసాదరావు, మహిళా సబ్ కమిటీ నివేదికను కన్వీనర్ యం.విజయగౌరి తదితరులు ప్రవేశ పెట్టారు. పాఠశాల దత్తత అనే అజెండా అంశాన్ని రాష్ట్ర కౌన్సిలర్ ఇ.చైతన్యకిరణ్ ప్రజంట్ చేశారు. సమావేశంలో పాల్గొన్న జిల్లాలోని మండల / పట్టణ / నగర శాఖ ప్రధాన బాధ్యులు చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు. కౌన్సిల్ నందు జిల్లా బాధ్యులు చక్రవర్తి, ఆర్.వి.రమణమూర్తి, కె.వి.వి.నాగేశ్వరరావు, జి.వి.రమణ, యం.వి.సాయిరామ్, కె.సురేష్‌కుమార్, వై.మురళీమోహన్, పి.సురేంద్ర కుమార్, ఇ.శ్రీమణి, యస్.సరోజినిదేవి, కె.ఆదిరెడ్డి, ఇ.వి.యస్.యస్.ఆర్.ప్రసాదరావు, పి.వి.ఎన్.గణేశ్వరరావు, యస్.వీరబాబు, టి.జి.వాషింగ్టన్, జె.రూపస్ రావు, జోగా అప్పారావు, వి.వి.నరసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లా

### ప్రభుత్వ విద్యారంగంలో నూతన ప్రభుత్వం విప్లవాత్మక చర్యలు, మార్పులు తీసుకురావాలి




**పుంగనూరు :** నానాటికి బలహీనపడుతున్న ప్రభుత్వ విద్యా రంగాన్ని నూతన ప్రభుత్వం ఆదుకొని విప్లవాత్మక మార్పులు తీసుకు రావాలని జరిగిన యుటియఫ్ జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్సీలు విఠపు బాలసుబ్రహ్మణ్యం, యండపల్లి శ్రీనివాసులు రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. విద్య వైద్య రంగాలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని, ఎమ్మెల్సీలుగా మా సహకారం వుంటుందని తెలియజేశారు. "అమ్మఒడి" పథకం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే పిల్లలకు మాత్రమే ఇస్తే ఆ పాఠశాలలు బలోపేతం అవుతాయని, ప్రస్తుతం పాఠశాలల్లో వున్న ఖాళీలతోపాటు భవిష్యత్తులో ఏర్పడే ఖాళీలు మొత్తం 1500పై చిలుకు పోస్టులను మరో డిఎస్సి ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఒక కుప్పం డివిజన్‌లోనే 800 ఖాళీలు వుండడం వల్ల విద్యాబోధన కుంటుపడిందని అన్నారు.

రాష్ట్ర కార్యదర్శి ఎన్.గుణశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ బయోమెట్రిక్ విధానాన్ని ఆఫ్‌లైన్ ద్వారా నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలలో పనిచేసే స్కావెంజర్లు చాలాకాలంగా పారితోషికం ఇవ్వలేదని వెంటనే నిధులు మంజూరుచేసి వారిని ఆదుకోవాలని అన్నారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.ముత్యాలరెడ్డి, జి.వి.రమణ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకంలో అక్షయపాత్ర, ఇస్కాన్ వారికి అప్పజెప్పకుండా మధ్యాహ్న భోజన కార్మికులకు మాత్రమే ఆ బాధ్యతలు ఇవ్వాలన్నారు. రూ.398/–లతో పనిచేసిన స్పెషల్ టీచర్లకు సంబంధించిన నోషనల్ ఇంక్రిమెంట్స్‌లోని అసంబద్ధ జిఓని సవరించాలని అన్నారు. స్థానిక సంస్థ, ఎన్నికలముందే ప్రమోషన్లు, బదిలీలు, డిఎస్సిలో సెలెక్ట్ అయినవారికి పోస్టింగ్ ఇవ్వాలని అన్నారు. బడిబాట కార్యక్రమంలో బడిలో ఎన్‌రోల్‌మెంట్ పెంచడానికి యుటియఫ్‌గా మావంతు కృషిచేసి విద్యారంగాన్ని కాపాడుకోవటానికి కట్టుబడి వుంటామని ఉద్ఘాటించారు.

ఈ సమావేశంలో యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు రాధాకృష్ణ, కోశాధికారి రమేష్, సహాధ్యక్షురాలు నిర్మల, రవిప్రకాష్, కార్యదర్శులు జగన్‌మోహన్‌రెడ్డి, ఇతర కార్యవర్గ సభ్యులు ఆర్.వేణుగోపాల్, ఏ.చంద్రశేఖర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, సరిత, జి.లోకనాథ్‌రెడ్డి, శేఖర్, పి.సుధాకర్‌రెడ్డి, ఎస్.ఎస్.నాయుడు, సదాశివారెడ్డి, చంద్రారెడ్డి, మధు, యుటియఫ్ సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యదర్శి ఎన్.సోమచంద్రారెడ్డి, విజయలక్ష్మి, పి.కె.ఆర్. బాషా, జనార్ధన్‌రెడ్డి, రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా

### ప్రభుత్వ పాఠశాలలకే వర్తింపజేయాలి




**నందికొట్కూరు :** అమ్మఒడి పథకాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రమే వర్తింప జేయాలని యుటియఫ్ జిల్లా కార్యదర్శి ముర్తుజావలి డిమాండ్ చేశారు. నందికొట్కూరి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద జూన్ 26న అమ్మఒడి కరపత్రాలతో యుటియఫ్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముర్తుజావలి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మారుస్తామని చెప్పి మరోవైపు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు మేలుచేసే విధంగా అమ్మఒడి పథకం విధివిధానాలు ప్రవేశపెట్టారని విమర్శించారు. ఇప్పటిదాకా అధిక ఫీజులతో ప్రజల సొమ్మును దోచుకున్న ప్రైవేట్, కార్పొరేట్ రంగం ప్రభుత్వ ఖజానాను కూడా దోచుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి అమ్మఒడి పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సోమిరెడ్డి, సలీం, నాగేశ్వరరావు, అన్వర్‌బాషా, శ్రీనివాసులు, సుబ్బన్న, ప్రదీప్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

1. ఎన్‌టిఆర్ వైద్య సేవ పేరు వైయస్ఆర్ ఆరోగ్యశ్రీగా మార్పు
   **జిఓ నం.59 హెల్త్ & మెడికల్; తేది.13.06.2019**
2. ఆనందలహరి సమర్ధవంతంగా నిర్వహించుటకు మార్గదర్శకాలు
   **ఆర్‌సి నం.11/సి/ఎస్‌సిఇఆర్‌టి/2016 సిఎస్ఇ; తేది.19.06. 2019.**
3. పదోన్నతులకు అనుమతిస్తూ ఉత్తర్వులు
   **మెమో నం.ఇఎస్ఇ01-13023/01/2019-ఎస్ఇఆర్-1 విద్య; తేది.21.06.2019**
4. పదోన్నతులలో మూడవ మెథడాలజికి అనుమతి, సింగిల్ సబ్జెక్టుకు అనుమతి నిరాకరణ
   **ఆర్‌సి నం.2237/ఇఎస్‌టిటి/2017 సిఎస్ఇ; తేది.21.06.2019**
5. విద్యార్థులకు ఆన్‌లైన్ టి.సి.లు ఇచ్చుట గురించి
   **ఆర్‌సి నం.235/ఏ&1/2019 సిఎస్ఇ; తేది.22.06.2019.**
6. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగుల బదిలీలు
   **జిఓ నం.45 ఆర్థిక; తేది.24.06.2019**
7. ఎస్ఎస్‌సి సంప్లిమెంటరీ పరీక్షలు విధులు నిర్వర్తించిన వారికి ఇ.ఎల్.
   **ఆర్‌సి నం.223/ఎ&ఇ/2016 సిఎస్ఇ; తేది.17.06.2019**
8. 2008 డిఎస్‌సి హామీ పత్రాల టీచర్ల నోషనల్ సీనియార్టీ మరియు ఆర్థిక లాభం గురించి
   **మెమో నం.754017/సర్వీస్-2/ఎ1/2017 విద్య; తేది. 27.06.2019**
9. ఎస్ఎస్‌సిలో ఇంటర్నల్ మార్కులు రద్దు
   **జిఓ ఎంఎస్ నం.41 విద్య; తేది.28.06.2019**
10. ఎమ్ఐఎస్, సిఆర్‌పిలకు బయోమెట్రిక్ అమలు
    **ఆర్‌సి నం.స్పెషల్/ఏపిఎస్ఎస్ఏ/ఏ1/2019 ఎస్ఎస్ఏ; తేది. 01.07.2019**
11. ప్రత్యేక విద్య స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు పదోన్నతులపై ఉత్తర్వులు
    **ఆర్‌సి నం.545/ఐఇడిఎస్ఎస్/2018 సిఎస్ఇ; తేది.01.07.2019**
12. మున్సిపల్ టీచర్ల పని సర్దుబాటుపై ఉత్తర్వులు
    **ఆర్‌సి నం.11021/29/2016/జె3 మున్సిపల్; తేది.-06.2019**
13. విద్యార్థినులకు సైకిళ్ళ పంపిణీపై మార్గదర్శకాలు
    **ఫైల్ నం.ఇఎస్ఇ02-17030/3/2018-పిఎస్1-సిఎస్ఇ; తేది.05.07.2019**
14. ఉద్యోగులకు 27% మధ్యంతరభృతి ఉత్తర్వులు
    **జిఓ ఎంఎస్ నం.60 ఫైనాన్స్; తేది.06.07.2019**

## ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

## మధ్యంతర భృతి పట్టిక

**జిఓ ఎంఎస్ నం.60 ఫైనాన్స్; తేది.06.07.2019**

| PAY | IR 27% | PAY | IR 27% |
|---|---|---|---|
| 13000 | 3510 | 41380 | 11173 |
| 13390 | 3615 | 42490 | 11472 |
| 13780 | 3721 | 43680 | 11794 |
| 14170 | 3826 | 44870 | 12115 |
| 14600 | 3942 | 46060 | 12436 |
| 15030 | 4058 | 47330 | 12779 |
| 15460 | 4174 | 48600 | 13122 |
| 15930 | 4301 | 49870 | 13465 |
| 16400 | 4428 | 51230 | 13832 |
| 16870 | 4555 | 52590 | 14199 |
| 17380 | 4693 | 53950 | 14567 |
| 17890 | 4830 | 55410 | 14961 |
| 18400 | 4968 | 56870 | 15355 |
| 18950 | 5117 | 58330 | 15749 |
| 19500 | 5265 | 59890 | 16170 |
| 20050 | 5414 | 61450 | 16592 |
| 20640 | 5573 | 63010 | 17013 |
| 21230 | 5732 | 64670 | 17461 |
| 21820 | 5891 | 66330 | 17909 |
| 22460 | 6064 | 67990 | 18357 |
| 23100 | 6237 | 69750 | 18833 |
| 23740 | 6410 | 71510 | 19308 |
| 24440 | 6599 | 73270 | 19783 |
| 25140 | 6788 | 75150 | 20291 |
| 25840 | 6977 | 77030 | 20798 |
| 26600 | 7182 | 78910 | 21306 |
| 27360 | 7387 | 80930 | 21851 |
| 28120 | 7592 | 82950 | 22397 |
| 28940 | 7814 | 84970 | 22942 |
| 29760 | 8035 | 87130 | 23525 |
| 30580 | 8257 | 89290 | 24108 |
| 31460 | 8494 | 91450 | 24692 |
| 32340 | 8732 | 93780 | 25321 |
| 33220 | 8969 | 96110 | 25950 |
| 34170 | 9226 | 98440 | 26579 |
| 35120 | 9482 | 100770 | 27208 |
| 36070 | 9739 | 103290 | 27888 |
| 37100 | 10017 | 105810 | 28569 |
| 38130 | 10295 | 108330 | 29249 |
| 39160 | 10573 | 110850 | 29930 |
| 40270 | 10873 | | |

## మధ్యంతర కౌన్సిల్ సమావేశాలు




చిత్తూరు జిల్లా పలమనేరు కౌన్సిల్‌లో ఎమ్మెల్సీ వి.బాలసుబ్రమ్మణ్యం




శ్రీకాకుళం జిల్లాలో కౌన్సిల్ సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ




కర్నూలు జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శులు కె.సురేష్ కుమార్, ఎన్.నాగమణి




తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో మధ్యంతర కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు

## కార్యవర్గ సమావేశాలు




అనంతపురంలో




నెల్లూరులో




కృష్ణాలో




కడపలో




కర్నూలులో




శ్రీ ఐ. డేవిడ్‌రాజు, ఎస్ఏ సోషల్, ఎం.యు.పి.ఎస్, పోతుమర్రు
గుంటూరు జిల్లా ఉద్యోగ విరమణ సందర్భంగా
యుటియఫ్ రాష్ట్ర కార్యాలయానికి రూ.2000/- విరాళం

RNI No.25433/75 IKYA UPADHYAYA Dt. of Pub: 08/07/2019 Dt. of Posting 11,12/07/2019 No.of Pages : 36 Licence No. D/VJ/159/2018-20

## జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశాలు



శ్రీకాకుళంలో



నెల్లూరులో



గుంటూరులో



కర్నూలులో




పశ్చిమగోదావరిలో



కడపలో

## సమస్యలపై ప్రాతినిధ్యాలు


విజయనగరంలో


కృష్ణాలో



తెనాలిలో ఎస్ఎస్సిలో 10 జిపిఏ సాధించిన విద్యార్థుల అభినందన సభ

To

____________________

____________________

____________________

____________________

Published by P.BABU REDDY on behalf of A.P.United Teachers' Federation from Chennupati Bhavan, D.No.27-31-11, Palaparthivari Veedhi, Near Raghavaiah Park, Vijayawada - 520002
Printed at Prajasakti Daily Printing Press, Vijayawada. Chief Editor : T.S.L.N.Malleswara Rao